RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973

SRAVANTHI Enterprises

OFFSET PRINTERS



We undertake Printing of Daily News Papers

హైదరాబాద్ 22 ఏప్రిల్ 2026 బుధవారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:272

# తమిళనాడులో డిఎంకే కూటమిదే విజయం

ఆత్మగౌరవానికి తమిళ ప్రజల మద్దతు

తెలంగాణలో హామీలను అమలు చేసాం

## ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క


మిగతా 3 లో





సీఎం రేవంత్ రెడ్డి ని జూబ్లీ హిల్స్ నివాసం లో మర్యాదపూర్వకం గా కలిసిన తెలంగాణ&ఆంధ్రప్రదేశ్ ఇన్ కమ్ ట్యాక్స్ ప్రిన్సిపల్ చీఫ్ కమిషనర్ సురేష్ బట్టిని,ఇతర ఉన్నతాధికారులు.

# మెడికల్ డివైసెస్ ఉత్పాదనకు అత్యాధునిక మౌలిక సదుపాయాలు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు




వార్తా 3 లో

# భూ వివాదాల పరిష్కారంలో సువర్ణాధ్యాయం

### కుసుమంచిలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్

### సర్వే(ఎల్.పి.ఎం), భూధార్ నెంబర్ల కేటాయింపు

### భూమి హక్కులకు శాశ్వత భరోసా- మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్ :- రైతు జీవితం భూమితో ముడిపడి ఉందని ఆ భూమిపై హక్కు స్పష్టంగా ఉన్నప్పుడే అతని జీవితం భద్రంగా ఉంటుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఆ హక్కును సర్వే మ్యాప్‌తో, భూధార్ నెంబర్‌తో శాశ్వతంగా నిర్ధారించినపుడే రైతుకు ధైర్యం, కుటుంబానికి భరోసా, భవిష్యత్తుపై నమ్మకం కలుగుతుందని అన్నారు.

ఈ దిశగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో రాష్ట్రంలో రెవెన్యూ వ్యవస్థను సమూలంగా బలోపేతం చేస్తూ, భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం అందించే దిశగా ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తోందని మంత్రి తెలిపారు. ఇందులో భాగంగా ల్యాండ్, సర్వే, రిజిస్ట్రేషన్ విభాగాలను ఒకే గొడుగు కిందికి తీసుకువచ్చి రూపొందించిన ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్‌ను ఈనెల 2వ తేదీ నుంచి నారాయణపేట జిల్లా కొస్గి, ఖమ్మం జిల్లా కుసుమంచి, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా అమన్‌గల్, సంగారెడ్డి జిల్లా వట్‌పల్లిలో ప్రయోగాత్మకంగా అమలు చేస్తున్నామని తెలిపారు.

రిజిస్ట్రేషన్ సమయంలో సర్వే మ్యాప్ తప్పనిసరి అనే నిబంధనను భూభారతి చట్టంలో పొందుపరిచామని అదే విధంగా ఎవరైనా స్వచ్ఛందంగా వారి ఆస్తులకు సంబంధించిన సర్వే సర్టిఫికేట్ కు కూడా దరఖాస్తు చేసుకొని ధృవీకరించుకోవచ్చన్నారు. ఇందులో భాగంగా భూభారతి చట్టంలో పేర్కొన్న విధంగా రిజిస్ట్రేషన్‌కు సర్వే మ్యాప్ ఉండాలన్న నిబంధనను ఈ ఐదు మండలాల్లో అమలు చేస్తున్నామన్నారు.

మంగళవారం నాడు ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని కుసుమంచి మండలంలో సర్వే మ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ చేసి చారిత్రాత్మకమైన అడుగు వేశామని అన్నారు. సర్వేమ్యాప్‌తో తొలి రిజిస్ట్రేషన్ అయిన సందర్భంగా మంత్రిగారు స్పందిస్తూ ఇంటిగ్రేటెడ్ భూభారతి పోర్టల్ దేశానికి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు.

కుసుమంచి మండలంలోని గట్టు సింగారం రెవెన్యూ గ్రామంలోని సర్వే నెంబర్ 156/ఇ/1 లోగల ఒక ఎకరా నాలుగు గుంటల భూమిని నేలకొండపల్లి మండలం ముత్తాపురం గ్రామానికి చెందిన చెందిన భాగం కిషన్‌రావు అనే రైతు అదే గ్రామానికి చెందిన కట్టా వెంకటేశ్వరరావుకు విక్రయిస్తున్న సందర్భంగా తన భూమి హద్దులతో కూడిన మ్యాప్ ను జతచేసి కూసుమంచి తహశీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ చేశారు. దీనికి సంబంధించి ( భూ కమత పటము-1, భూధార్ నెంబర్ 795+జుఱజఖూజీ7ు0) ను తహశీల్దార్ కేటాయించడం జరిగింది. ఇదే విధానాన్ని దశలవారీగా రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేసి భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభించేవిధంగా తమ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు.

భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ వ్యవహారాల్లో పూర్తిస్థాయి పారదర్శకతను తీసుకొచ్చిందని తెలిపారు. ప్రతి భూమికి ఖచ్చితమైన సర్వే మ్యాప్, ప్రత్యేక భూధార్ నెంబర్ కేటాయించడం ద్వారా యాజమాన్యంపై ఎలాంటి సందేహాలకు తావు లేకుండా చేస్తోందని భూభారతి పోర్టల్ ద్వారా ఈ సేవలను ప్రజలకు సులభంగా అందుబాటులోకి తీసుకువచ్చిందన్నారు. సర్వే విషయంలో పాత విధానాలకు స్వస్తి చెప్పి అధునాతన రోవర్లను వినియోగిస్తూ కచ్చితత్వంతో సర్వే పూర్తిచేయిస్తున్నామని తెలిపారు.

# తెలంగాణలో పెట్టుబడులకు నార్వే కంపెనీలను ప్రోత్సహించండి

### లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో అవకాశాలు పుష్కలం

### 'తెలంగాణ -- నార్వే వర్కింగ్' గ్రూప్ ఏర్పాటుకు ప్రతిపాదన

### నార్వే ఉన్నత స్థాయి ప్రతినిధుల భేటీలో మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్ డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో గురువారం నార్వే దేశ రాయబారి మే ఎలిన్ స్టెనర్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం టీపీసీసీ అధ్యక్షులు ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ , మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యింది. లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ రంగాల్లో పెట్టుబడులకు తెలంగాణ స్వర్గధామమని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు పేర్కొన్నారు. ఆయా రంగాల్లో రాష్ట్రంలో కొత్త పరిశ్రమలను ఏర్పాటు చేసేలా నార్వే పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించాలని ఆ దేశ ఉన్నత స్థాయి ప్రతినిధి బృందాన్ని కోరారు. డా.బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో గురువారం ఆ దేశ రాయబారి మే ఎలిన్ స్టెనర్ నేతృత్వంలోని ప్రతినిధుల బృందం మంత్రి శ్రీధర్ బాబుతో ప్రత్యేకంగా భేటీ అయ్యింది. 'తెలంగాణ -- నార్వే' దేశాల మధ్య ద్వైపాక్షిక సహకారాన్ని పెంపొందించేందుకు అనుసరించాల్సిన వ్యూహాలపై సమగ్రంగా చర్చించింది. రాష్ట్రంలో పారిశ్రామికాభివృద్ధిని ప్రోత్సహించేందుకు తీసుకుంటున్న చర్యలను, ఈజ్ ఆఫ్ డూయింగ్ పాలసీలను, పరిశ్రమల ఏర్పాటుకున్న అనుకూలతలు, అవకాశాలను ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. క్లీన్ ఎనర్జీ, సుస్థిర మౌలిక సదుపాయాల కల్పన, ఎలక్ట్రిక్



మొబిలిటీ, ఆఫ్‌షోర్ విండ్, క్లైమేట్ ఇన్నోవేషన్, గ్రీన్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, ఆవిష్కరణల ఆధారిత ఆర్థిక వ్యవస్థలలో 'నార్వే' గ్లోబల్ లీడర్ గా కొనసాగుతోందని కొనియాడారు. ఏఐ, క్లైమేట్ టెక్, హెల్త్ టెక్, డీప్ టెక్, సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ పబ్లిక్ సర్వీసెస్, గ్రీన్ హైడ్రోజన్, బ్యాటరీ టెక్నాలజీ, ఎలక్ట్రిక్ మొబిలిటీ, క్లీన్ ఎనర్జీ, ఇండస్ట్రియల్ డీ కార్బనైజేషన్, గ్రీన్ మ్యాన్యుఫ్యాక్చరింగ్, డిజిటల్ హెల్త్, బయోటెక్, మెడికల్ డివైజెస్ తదితర అంశాల్లో కలిసే పని

'తెలంగాణ లాంటి ప్రగతిశీల రాష్ట్రాలతో కలిసి పనిచేసేందుకు మేం సిద్ధంగా ఉన్నాం. రాబోయే రోజుల్లో ద్వైపాక్షిక సంబంధాలు మరింత మెరుగుపడేలా అడుగు ముందుకేస్తాం. వర్కింగ్ గ్రూప్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటాం' అని నార్వే రాయబారి మే ఎలిన్ స్టెనర్ పేర్కొన్నారు. కార్యక్రమంలో నార్వే ఇన్నోవేషన్ హెడ్ బ్యోర్న్ ఐవర్సన్, ఫస్ట్ సెక్రటరీ సిల్జే క్రిస్టీన్ ఆండర్సన్, విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ డైరెక్టర్ సిరి వెసెత్ మెలింగ్ తదితరులు పాల్గొన్నారు.

చేసేందుకు గల అవకాశాలపై 'కాంప్రహెన్సివ్ రోడ్డు మ్యాప్'ను సిద్ధం చేసుకుని ముందుకెళ్తామన్నారు. ఇందుకోసం ప్రత్యేకంగా 'తెలంగాణ -- నార్వే వర్కింగ్ గ్రూప్'ను ఏర్పాటు చేద్దామని మంత్రి శ్రీధర్ బాబు ప్రతిపాదించారు.

# రైతు భరోసాపై కేసీఆర్ వ్యాఖ్యలకు మంత్రి సీతక్క కౌంటర్



ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 21 మంగపేట మంగపేట మండలం మంగళవారం ఏర్పాటు చేసిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో భాగంగా. రైతు భరోసా మరియు సంక్షేమ పథకాలపై మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలను రాష్ట్ర మంత్రి సీతక్క తీవ్రంగా ఖండించారు.

బి ఆర్ ఎస్ హయాంలో రైతుబంధు పంపిణీ తీరును ఎండగడుతూ ఆమె కీలక వివరాలను వెల్లడించారు.బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో రైతుబంధు నిధులు ఏనాడూ ఒకే రోజు ఇవ్వలేదని, నెలల తరబడి సాగదీశారని విమర్శించారు. 2018 యాసంగిలో 161 రోజులు (దాదాపు 6 నెలలు), 2022-23 యాసంగిలో 148 రోజులు నిధుల పంపిణీకి సమయం పట్టిందని గణాంకాలతో వివరించారు. గత వానాకాలం సీజన్‌లో కేవలం 9 రోజుల్లోనే 9 వేల కోట్ల రూపాయల రైతు భరోసా నిధులను రైతుల ఖాతాల్లో వేశామని సీతక్క గుర్తు చేశారు. ఏకకాలంలో రుణమాఫీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ఉచిత విద్యుత్ అందించిన ఘనత కూడా తమదేనని ధీమా వ్యక్తం చేశారు. కేసీఆర్ చేసిన అప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, సంక్షేమ పథకాలను ఎక్కడా ఆపకుండా కొనసాగిస్తున్నామని తెలిపారు.

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ఎగతాళి చేయడం కేసీఆర్ అహంకారానికి నిదర్శనమని, ఈ పథకాన్ని ఎత్తివేయాలనే కుట్రలో భాగంగానే ఆయన మాట్లాడుతున్నారని, దీనిని మహిళాలోకం గమనిస్తోందని హెచ్చరించారు.

గతాన్ని ఒకసారి సరిచూసుకోవాలని, అనవసరపు విమర్శలు మానుకోవాలని కేసీఆర్‌కు మంత్రి సీతక్క హితవు పలికారు.

# ప్రజాబలం

## 22 ఏప్రిల్ 2026 బుధవారం


# ఐటీ ఉద్యోగుల మెడపై ఏఐ కత్తి..

## మరో 3 లక్షల మంది ఔట్?

2026 తొలి త్రైమాసికంలో టెక్ రంగం తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ కారణంగా ఈ 2026 మొదటి మూడు నెలల్లోనే 73 వేల మందికి పైగా టెకీలు ఉద్యోగాలు కోల్పోయారు. మెటా, ఒరాకిల్, స్నాప్ చాట్ వంటి దిగ్గజ కంపెనీలు భారీగా లేఆఫ్స్ చేశాయి. మెటా కంపెనీ ఇటీవలే 8 వేల మందిని తొలగిస్తున్నట్లు తెలిపింది. ఏఐతో భర్తీ చేస్తూ ఖర్చులను తగ్గించుకునేందుకు కంపెనీలు ప్రయత్నాలు మొదలు పెట్టాయి. ఈ ఏడాది చివరి నాటికి 3 లక్షల మందికి ఉపాధి పోవచ్చనే అంచనాలు ఆందోళన కలిగిస్తున్నాయి.సాఫ్ట్‌వేర్ ఉద్యోగం అంటే ఒకప్పుడు యువత కలల జాబ్. కానీ ఇప్పుడు అంతా తారుమారు అయింది. ఐటీ ఉద్యోగం అంటే ఎప్పుడు ఊడిపోతుందో చెప్పలేని పరిస్థితి వచ్చింది. టెక్ రంగానికి 2026 సంవత్సరం ఒక పీడకలలా మారిపోతోంది. ఎందుకంటే గత మూడు నెలల్లోనే 95 కంపెనీలు 73,200 మందికి పైగా ఐటీ, టెక్ ఉద్యోగులను తొలగించాయి. ఇది ఇక్కడితోనే ఆగిపోయేలా కనిపించడం లేదు. ఏప్రిల్‌లో స్నాప్, ఒరాకిల్, డిస్నీ, మెటా వంటి ప్రపంచ స్థాయి టెక్ దిగ్గజాలు ఉద్యోగులను తొలగిస్తున్నాయి. ఈ ఏడాది 2026 చివరి నాటికి ఉద్యోగుల తొలగింపుల సంఖ్య 3 లక్షలకు చేరవచ్చనే అంచాలను ఆందోళన కలిగిస్తున్నాయి. ఒకప్పుడు కంపెనీలు వృద్ధి గురించి మాట్లాడితే కేవలం ఏఐ ఎఫిషియన్సీ జపం చేస్తున్నాయి.తమ ఉద్యోగులకు స్నాప్ సీఈఓ ఇవాన్ స్పీగెల్ పంపిన మెమోలో ఓ పచ్చి నిజాన్ని నివేదించారు. ఉద్యోగాల కోత కంపెనీకి ఒక అగ్ని పరీక్షగా అభివర్ణించారు. ఏఐ టూల్స్ తో తక్కువ మందితోనే ఎక్కువ పని చేయించవచ్చని, దీంతో ఏడాదికి 500 మిలియన్ డాలర్లు ఆదా అవుతాయని తెలిపారు. అంటే, మనుషుల కంటే మెషీన్ల ద్వారానే చౌకగా పనులు పూర్తి చేయవచ్చని టెక్ కంపెనీలు భావిస్తున్నాయని ఆయన మాటల్లో అర్థమవుతోంది.మరోవైపు.. టెక్ దిగ్గజం ఒరాకిల్ వ్యవహరించిన తీరు ప్రస్తుతం ఐటీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మార్చి 31న దాదాపు 30 వేల మంది ఉద్యోగులకు ఉదయం 6 గంటలకే టెర్మినేషన్ మెయిల్స్ పంపించి షాక్ ఇచ్చింది. ఎటువంటి ముందస్తు సమాచారం లేకుండా ఈ భారీ కోతలు విధించడం గమనార్హం. కంపెనీ తన పెట్టుబడులను ఏఐ డేటా సెంటర్ల వైపు మళ్లించడమే ఇందుకు ప్రధాన కారణం. ఇక డిస్నీ కొత్త సీఈఓ జోష్ డి అమారో సైతం తన బాధ్యతలు చేపట్టిన ఒక్క నెలలోనే స్టూడియోలు, ఈఎస్‌పీఎన్ విభాగాల్లో ఉద్యోగుల తొలగింపులూ మొదలుపెట్టారు.నిజానికి చాలా కంపెనీలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వల్ల ఉద్యోగాలు పోతున్నాయని అంటున్నా ఇది కొంత వరకు ఖర్చుల కోత కోసం ఆడుతున్న నాటకం అని విశ్లేషకులు భావిస్తున్నారు. భవిష్యత్తులో ఉద్యోగాలు ఉండాలంటే ఏఐ టూల్స్‌పై పట్టు సాధించడం ఏకైక మార్గంగా చెబుతున్నారు.ఒకవైపు కంపెనీలు లేఆఫ్స్ ప్రకటిస్తూనే మరోవైపు వేల సంఖ్యలో ఉద్యోగ ప్రకటనలు చేస్తుండడం గమనార్హం. వీటిని ఘోస్ట్ జాబ్స్ గా చెబుతున్నారు. అంటే నిజానికి ఆ ఉద్యోగాలు భర్తీ చేయరని, కంపెనీ ఇంకా వృద్ధి చెందుతోందని ఇన్వెస్టర్లను నమ్మించేందుకు ఇలా చేస్తున్నారని ఐటీ విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారి. ఇది నిరుద్యోగులను తీవ్ర గందరగోళానికి గురిచేస్తోంది. సజీవ భాషలు నిరంతరం అభివృద్ధి చెందుతూనే ఉంటాయి. యాస, మర్యాదపూర్వక సంభాషణా స్వరాలు మెల్లగా అనుభవంతో అలవడతాయి. యంత్రం వీటిని నమోదు చేయగలదు. కానీ అది మనిషి కాదు కదా! కనుక అది మన మాటల లయలో పాల్గొనలేదు. వినడం, అర్థం చేసుకోవడం, తగిన విధంగా ప్రతిస్పందించడం నిరంతర తర్ఫీదు, ఇదే నిజమైన భాషా ప్రావీణ్యత సాధనా మార్గం. కొన్ని దశాబ్దాలుగా పట్టణీకరణ జోరందుకున్నది. ఆంగ్ల మాధ్యమ కాన్వెంట్ చదువులు విస్తృతంగా పెరిగాయి. ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలంటే ఇప్పుడు ఇంగ్లిష్ తప్పని సరైంది. నేడు ఏ భాషనైనా ఏఐ పరికరాల సాయంతో అనువదించడం చాలా సులువైంది. కష్టం లేకుండా చేస్తున్నది టెక్నాలజీ. ఇదే పెనుముప్పు కలిగించే అవకాశం ఉన్నది. భాష నేర్చుకోవలసిన అవసరం లేదనే భావన మనలో ఏర్పరుస్తున్నది. అందుకే టెక్నాలజీని నేర్పుగా వాడాలని భాషా శాస్త్రవేత్తలు సూచిస్తున్నారు. భాష నేర్వడం అంటే పదవినియోగం, శ్రద్ధగా వినడం, జవాబు చెప్పడం, చదవడం, రాయడం మాత్రమే కాదు, సాంస్కృతిక సందర్భం గుర్తెరగాలి. ఇది సామాజిక సంబంధాలను నిలిపే సాధనం. కానీ వ్యక్తిత్వ ఎదుగుదలకు సోపానం. నూతన ఆలోచనా ప్రపంచాలను చేరువచేసే మార్గం. భాష నెమ్మదిగా వంటబడుతుంది. ఇలా నేర్చుకోవడంలో భావోద్వేగం, మానవతలు మిళితమై ఉంటాయి. ఇదే నిజమైన భాషా పండిత్య సాధనకు సోపానం. దీర్ఘకాల ప్రయత్నంతోనే భాషా పటిమ పట్టుబడుతుంది. ఈ సాధనే భాష సజీవంగా నిలిచి వెలిగేలా చేస్తుంది.సైన్స్ ఫార్ములా తెలుసుకోవడం ఓ వియుక్త నైపుణ్యం. మాట్లాడటమే భాష. మాటలో, నవ్వులో, స్వరంలో అనేక భావాలుదాగి ఉంటాయి. ఆలోచన చెప్పడంలో పొరపడి, జాగ్రత్తగా దిద్దుకుంటాం. ఇవి అన్నీ చిన్న చిన్న విషయాలు అనిపిస్తాయి. ఇవి తీపి, చేదు అనుభూతులు కలిగిస్తాయి.అమెరికాలో జరుగుతున్న భారీ లేఆఫ్స్ ప్రభావం భారత్‌లోని ఆఫ్‌షోర్ సెంటర్లపైనా పడుతోంది. అమెరికాలో ఒక ఉద్యోగం పోతే భారత్‌లో 3-4 ఉద్యోగాలపై ఆ ప్రభావం ఉంటుంది. ముఖ్యంగా బెంగళూరు, హైదరాబాద్‌లోని సర్వీస్ బేస్డ్ కంపెనీలపై ఉంటుంది.

## మంగపేటలో రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 21 మంగపేట** మంగళవారం మంగపేట మండలం బోర్ నర్సాపూర్ గ్రామం వద్ద గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో, ఆర్ ఙ బి రోడ్డు నుండి గోదావరి ఫెర్రీ పాయింట్ వరకు రోడ్డు ఇన్ఫ్రా ఐటీడీఏ నుండి రెండు కోట్ల రూపాయల నిధులతో చేపట్టనున్న రోడ్డు నిర్మాణానికి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్. మహేందర్ జి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, జిల్లా అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంగపేట మండలంలో ప్రజా దర్బార్ కార్యక్రమంలో దరఖాస్తులు స్వీకరించిన మంత్రి సీతక్క



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 21 మంగపేట**99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా మంగళవారం మంగపేట మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ప్రజా దర్బార్ కార్యక్రమంలో మంగపేట,కమలాపూర్,బోర్ నర్సాపూర్, కోమటిపల్లి, కొత్తూరు మొట్లగూడెం, తొండల లక్ష్మీపురం గ్రామాల ప్రజల నుంచి రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.

## శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకున్న సీతక్క





**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 21 మంగపేట** మంగళవారం మంగపేట మండలం మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నరసింహ స్వామి వారిని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తో కలిసి దర్శించుకున్నారు.

మంగపేట లో నిర్వహిస్తున్న 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ఈరోజు మల్లూరు హేమాచల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఈనెల 27 నుంచి మే 6 వరకు జరుగు ళ్యాణంకు స్వామిని దర్శించుకుని కళ్యాణం కు అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులు కోరారు

## ఉద్యోగస్తులందరూ బాధ్యతగా తమ విధులు నిర్వహించాలి

**మహనీయుల ఆలోచన మేరకు ముందుకెళ్లాలి.**

**ప్రభుత్వ పథకాలు ప్రజలకు చేరవేయడంలో మీదే కీలక పాత్ర**

**సచివాలయ ప్రాంగణంలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటు కు కృషి చేస్తా**

**సచివాలయంలో మహనీయుల జయంతి వేడుకల్లో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్**



**హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి**హైదరాబాద్ ;మహనీయుల జయంతి ఉత్సవాల సందర్భంగా మంగళవారం సచివాలయంలో ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ పాల్గొని ప్రసంగించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్ని రోజులు శక్తి ఉంటే అన్ని రోజులు అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం ఉద్యోగుల సంక్షేమ కోసం నిరంతరం పాటుపడతానని స్పష్టం చేశారు.

అంబేద్కర్ సూచించిన విధంగా కేవలం చదువు ద్వారానే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్న లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారని చెప్పారు.

అందులో భాగంగానే లోయర్ ట్యాంక్ బండ్ సమీపంలో అంబేద్కర్ నాలెడ్జి సెంటర్ అలాగే నింబోలి అడ్డ లో ఒక లైబ్రరీ , హాస్టల్ ను ఏర్పాటుకు బడ్జెట్ లో ముఖ్యమంత్రి గారు నిధులు కేటాయించారని గుర్తు చేశారు.

మహనీయులు చూపిన మార్గంలో ఉద్యోగస్తులందరూ నడవాలని తద్వారా ఆయా వర్గాలకు మేలు కలిగే విధంగా ప్రభుత్వం నిర్దేశించిన పథకాలను క్షేత్రస్థాయిలో అందేలా ఉద్యోగస్తులదే ఈ యొక్క పాత్ర కాబట్టి అందుకు అనుగుణంగా పనిచేయాలని మంత్రి పిలుపునిచ్చారు.

మనందరం ఒక గొప్ప సందర్భంలో కలుసుకోవడం ఎంతో గౌరవంగా భావిస్తున్నన్నారు.

ఈ ఏప్రిల్ మాసం భారత దేశ చరిత్రలో ఒక విశిష్టమైన నెల అని పేర్కొన్నారు .

ఎందుకంటే ఈ నెలలోనే మహనీయులు అయిన బాబు జగ్జీవన్ రామ్, డా.బి ఆర్ అంబేద్కర్, జ్యోతిబా పూలే లాంటి గొప్ప మహానుభావులు గారు జన్మించారనీ తెలిపారు.

వీరు కేవలం వ్యక్తులు మాత్రమే కాదు -- ఒక ఆలోచన, ఒక ఉద్యమం, ఒక సమానత్వ దార్శనికత అని తెలిపారు.

ఈ దేశానికి వారు చేసిన సేవలు అపారమైనవి. సామాజిక న్యాయం, సమాన హక్కులు, విద్యా ప్రాధాన్యత వంటి విలువలను మనకు అందించారనీ తెలిపారు.

ఈ సచివాలయంలో పని చేస్తున్న మన 320 మంది ఎస్సీ, ఎస్టీ ఉద్యోగస్తులు కూడా వారి ఆలోచనలను ఆచరణలో పెట్టే బాధ్యతను మోస్తున్నారు.

మనం కేవలం ఉద్యోగస్తులు మాత్రమే కాదు ప్రజలకు సేవ చేసే ప్రతినిధులు అని వ్యాఖ్యానించారు.

మహనీయులు సూచించిన మార్గంలో మనం ముందుకు సాగాలన్నారు.

ముఖ్యంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ఉద్యోగస్తుల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతుందన్నారు.

ప్రభుత్వం అందిస్తున్న భీమా పథకాలు, ఆరోగ్య సదుపాయాలు, ఉద్యోగ భద్రత, పెన్షన్ విధానాలు -- ఇవన్నీ ఉద్యోగుల జీవన ప్రమాణాలను మెరుగుపరుస్తున్నాయన్నారు.

ఇవి కేవలం ప్రయోజనాలు మాత్రమే కాదు, ఉద్యోగులపై ప్రభుత్వ నమ్మకానికి సంకేతాలనీ అభివర్ణించారు.

ఇప్పుడు మన బాధ్యత...

ప్రజలకు సేవలను పారదర్శకంగా, సమర్థవంతంగా అందించడ మే మన ముందు ఉన్న గొప్ప లక్ష్యం అని అన్నారు.

ప్రతి పౌరుడు ప్రభుత్వంపై నమ్మకం పెంచుకునేలా పనిచేయడం.

మన పనితీరు ద్వారా ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావడం కృషి చేయాలని అన్నారు.

ప్రజల మన్ననలు పొందాలంటే మన సేవలో నిష్పక్షపాతం, నిబద్ధత, బాధ్యతాయుత దృక్పథం ఉండాలన్నారు.

మనం చేసే ప్రతి పని ఒక కుటుంబానికి ఒక భరోసా కలిగించాలన్నారు.

మన మహనీయుల ఆశయాలను గుర్తుచేసుకుంటూ -- సమానత్వం, న్యాయం, సేవ అనే మూడు సూత్రాలను మన జీవితంలో అమలు పరుచుకుందాం

అని మంత్రి స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా సచివాలయంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు కృషి చేయాలని ఉద్యోగ సంఘాల నాయకులు మంత్రినీ కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన మంత్రి అడ్లూరి... ముఖ్యమంత్రి గారితో సంప్రదించి అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ప్రశాంత్ సలహాదారులు సైదా , ఉద్యోగుల సంఘల సహకార సంఘం అధ్యక్షుడు రెడ్ల రాజేశ్వర్, సునీత అడిషనల్ సెక్రటరీ, సచివాలయ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి ప్రధాన కార్యదర్శి ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి నుంచి ఆర్టీసీ సమ్మె

హైదరాబాద్, ఏప్రిల్ 21 2026 ఏప్రిల్ 21 అర్ధరాత్రి నుంచి తెలంగాణలో ఆర్టీసీ బస్సులు నిలిచిపోనున్నాయి. పలు డిమాండ్ల సాధన కోసం ఆర్టీసీ జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చింది. ఈ మేరకు ఆర్టీసీ జేఏసీ ఛైర్మన్ వెంకన్న మాట్లాడుతూ, తాము తలపెట్టిన సమ్మెకు అన్ని ఆర్టీసీ సంఘాలు, ప్రజాసంఘాలు మద్దతు ప్రకటించాయని అన్నారు. సమ్మె నోటీసు ఇచ్చి 41 రోజులవుతున్నప్పటికీ ఇప్పటికీ ప్రభుత్వం, యాజమాన్యం చర్చలు జరపకపోవడం సరికాదని అన్నారు.ప్రభుత్వం ఇప్పటికైనా సమ్మెపై జోక్యం చేసుకోవాలని ఆయన కోరారు. ప్రభుత్వంలో ఆర్టీసీని విలీనం చేస్తామని హామీ ఇచ్చి, దానిని ఇప్పటి వరకు నెరవేర్చలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కాలయాపన కోసమే విలీన కమిషన్ వేశారని అన్నారు. నష్టాల్లో ఉన్న మెట్రో రైలును ప్రభుత్వపరం చేయాలని చూస్తున్నారని విమర్శించారు. ఆర్టీసీని మాత్రం పట్టించుకోవడం లేదని అన్నారు.రాష్ట్రం ఆర్థిక పరిస్థితి బాగాలేకపోతే వేల కోట్ల రూపాయలతో మూసీ అభివృద్ధిని ఎలా చేపడుతున్నారని ప్రశ్నించారు. ఎలక్ట్రిక్ బస్సులను తీసుకువచ్చి ఆర్టీసీని ప్రైవేటు పరం చేయాలనే కుట్ర సాగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఆర్టీసీని హైదరాబాద్‌లో లేకుండా చేయాలని చూస్తున్నారని పేర్కొన్నారు.అలాగే ఆర్టీసీకి చెందిన భూములను ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు. ఆర్టీసీ ఔట్ సోర్సింగ్ సిబ్బంది కూడా సమ్మెలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ సమ్మె మరో సకల జనుల సమ్మెగా మారబోతుందని హెచ్చరించారు.

ఆర్టీసీ జేఏసీ సమ్మెకు కవిత మద్దతు

ఆర్టీసీ జేఏసీ తలపెట్టిన సమ్మెకు తాము మద్దతిస్తున్నామని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రకటించారు. కార్మికుల డిమాండ్లను ప్రభుత్వం వెంటనే నెరవేర్చాలని ఆమె కోరారు

# తమిళనాడులో డిఎంకే కూటమిదే విజయం

మొదటి పేజీమొదటి పేజీ తరువాయి

తమిళనాడులో డిఎంకే ? కాంగ్రెస్ కూటమి అధికారం లోకి రావడం ఖాయమని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ధీమా వ్యక్తం చేశారు.

తమిళనాడు శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఖఅఎఎ పరిశీలకుడు, మాజీ ఎంపీ మధు యాష్కీ, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కలిసి రాణిపేట జిల్లా షోలింగర్ నియోజకవర్గంలో నీ కారిక్కల్ , వీరనట్టూర్, అరియూర్, అయిపేడు ప్రాంతాల్లో మంగళవారం విస్తృతంగా పర్యటించి, కూటమి అభ్యర్థుల తరపున ప్రచారం నిర్వహించారు.

తమిళ ప్రజలు అభివృద్ధి, లోకికవాదానికే ప్రజల పట్టం కడతారని చెప్పారు. ఆత్మగౌరవానికి తమిళ ప్రజల మద్దతు చెబుతారని ఆకాంక్షించారు. ఎం.కె. స్టాలిన్ నాయకత్వంలోని ప్రభుత్వం భారీ మెజారిటీతో తిరిగి అధికారాన్ని కైవసం చేసుకోబోతోందని భట్టి విక్రమార్క చెప్పారు.

మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం. ?గృహ జ్యోతిలో భాగంగా 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇస్తున్నట్లు చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ నాయకత్వంలోనీ ప్రజా ప్రభుత్వం ఎన్నికలవేళ ఇచ్చిన హామీలే కాకుండా, ఇవ్వని హామీలు కూడా అమలు చేస్తున్నామని తెలిపారు. అనుమానం ఉంటే ఎవరైనా వచ్చి పరిశీలించవచ్చని తెలిపారు.

?రైతు భరోసా కింద రూ. 2 లక్షల వరకు రుణమాఫీ చేసినట్లు వివరించారు. రూ. 500 కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, రూ. 10 లక్షల వరకు రాజీవ్ ఆరోగ్యశ్రీ ఉచిత వైద్యం అందిస్తున్నట్లు చెప్పారు.

?తమిళనాడు అంటే ఒక సిద్ధాంతం

తమిళనాడు శాసనసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ, తమిళనాడు రాజకీయాలు దేశానికే దిక్సూచిగా నిలుస్తాయని కొనియాడారు. తమిళనాడు అంటే కేవలం ఒక రాష్ట్రం కాదు, అదొక గొప్ప సిద్ధాంతం. పెరియార్, అన్నాదురై, కరుణానిధి వంటి మహనీయులు ఇక్కడ సామాజిక న్యాయానికి బలమైన పునాదులు వేశారని ఆయన పేర్కొన్నారు. లౌకికవాదాన్ని కాపాడటంలో తమిళ ప్రజలు ఎప్పుడూ ముందుంటారని ఆయన ప్రశంసించారు.

?ఢిల్లీ పీఠంపై ఉన్న పాలకులు తమిళ సంస్కృతిని, భాషను, హక్కులను అణచివేయాలని చూస్తున్నారని భట్టి విమర్శించారు. ఇలాంటి శక్తులను ఎదుర్కోవాలంటే సెక్యులర్ శక్తుల ఐక్యత అనివార్యమని, అందుకే స్టాలిన్ నాయకత్వాన్ని బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు.

?విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా ఓటు

?రాహుల్ గాంధీ అందిస్తున్న ప్రేమ సందేశం, స్టాలిన్ చేపట్టిన అభివృద్ధి నినాదం ఒక్కటయ్యాయని భట్టి పేర్కొన్నారు. తమిళ ప్రజలు వేసే ఓటు కేవలం ఒక గుర్తుపై వేసే ముద్ర కాదని, అది విభజన రాజకీయాలకు వ్యతిరేకంగా వినిపించే ప్రజాస్వామ్య గొంతుక అని వ్యాఖ్యానించారు. నియంతృత్వాన్ని ఓడించి, విద్వేషం లేని సమాజాన్ని నిర్మించుకోవాలని, ఇక్కడ కేవలం ప్రేమకు, సమధర్మానికి మాత్రమే చోటు ఉందని నిరూపించాలని ఆయన కోరారు.

?తాము మాట ఇచ్చిన ప్రకారం సంక్షేమ ఫలాలను ప్రజలకు అందిస్తున్నామని, అదే స్ఫూర్తితో తమిళనాడులో కూడా అభివృద్ధి, సంక్షేమం కొనసాగాలంటే డీఎంకే-కాంగ్రెస్ కూటమిని గెలిపించాలని భట్టి విక్రమార్క కోరారు.

## మెడికల్ డివైసెస్ ఉత్పాదనకు అత్యాధునిక మౌలిక సదుపాయాలు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



అత్యాధునిక వైద్య పరికరాల తయారీకి తెలంగాణాలో ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని ఐటి, పరిశ్రమల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు. మెడికల్ డివైసెస్ పార్క్, జీనోమ్ వ్యాలీలో తక్షణం ఉత్పత్తి ప్రారంభించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు ఉన్నాయని వెల్లడించారు. మంగళవారం నాడు సచివాలయంలో తనను కలిసిన నెదర్లాండ్స్ మెడిటెక్ పారిశ్రామికవేత్తలు, యూనివర్సిటీల పరిశోధకులతో ఆయన మాట్లాడారు. వెద్య సంబంధ పరిశోధనలు, కృత్రిమ మేథ అభివృద్ధి, పరికరాల ఉత్పత్తికి తెలంగాణా అత్యంత అనుకూలమని ఆయన వివరించారు. ఔషధాల ఉత్పత్తి, నూతన ఆవిష్కరణలు, వ్యాక్సిన్ల తయారీలో తమ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో ఉందని పేర్కొన్నారు. కోవిడ్ మహమ్మారి వ్యాపించిన సమయంలో ఇక్కడి బయోటెక్ కంపెనీలు 120 దేశాలకు వ్యాక్సిన్లు సరఫరా చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేసారు. ఆధునిక వైద్య పరికరాల ఉత్పత్తిలో తెలంగాణాను కేంద్ర స్థానం (హబ్)గా తీర్చిదిద్దేందుకు సిఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తమ ప్రభుత్వం అన్ని రకాల సహాయ సహకారాలను అందిస్తోందని తెలిపారు. విద్యుత్తు, నీరు, భూమి సమృద్ధిగా అందుబాటులో ఉన్నాయని వివరించారు. వైద్య రంగంలో కృత్రిమ మేథ వినియోగించే విషయంలో చక్కని అవకాశాలున్నాయని చెప్పారు. ఇమేజింగ్ టెక్నాలజీ, క్లినికల్ వ్యాలిడేషన్, డిజిటల్ ప్రొఫైల్స్ లాంటి రంగాల్లో పెట్టుబడులకు అనుకూలమని శ్రీధర్ బాబు వివరించారు. నైపుణ్యం ఉన్న మానవ వనరులకు కొరత లేదని, ప్రపంచంలోని అతి పెద్ద ఔషద, బయోటెక్ కంపెనీలు రాష్ట్రాన్ని తమ ఉత్పాదన కేంద్రంగా మార్చుకోవడానికి ఇదే ప్రధాన కారణమని తెలిపారు. ఇక్కడి యూనివర్సిటీలతో కలిసి భాగస్వామ్యం నెలకొల్పుకునే అవకాశాలను పరిశీలించాలని సూచించారు. నెదర్లాండ్స్ ఇన్నోవేషన్స్ కౌన్సిలర్ జాన్ రెయింట్ స్మిట్ (Jan Reint Smit) ఆధ్వర్యంలో వివిధ రంగాల నిపుణుల బృందం సమావేశంలో పాల్గొంది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ఐటి సలహాదారు ఐ.సాయికృష్ణ టిజిఐఐసి ఎండి శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, పరిశ్రమల శాఖ స్పెషల్ సెక్రటరీ రఘురామ శర్మ, తెలంగాణా లైఫ్ సైన్సెస్ సిఇఓ సర్వేశ్ సింగ్, వైస్ ప్రెసిడెంట్ వేణు తదితరులు పాల్గొన్నారు

## అంగన్వాడీ ప్రీస్కూల్ చిన్నారులకు ఏకరూప దుస్తుల పంపిణీ

## పౌష్టికాహారం, పాఠ్యపుస్తకాలను అందజేసిన :: మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 21 మంగపేట**మంగళవారం మంగపేట గ్రామ పరిధిలోని శాంతినగర్ గుత్తి కోయ గుంపులోని అంగన్వాడీ చిన్నారులకు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తో కలిసి అదనపు జత ఏకరూప దుస్తులను,మూడేళ్లలోపు పిల్లలకు పౌష్టికాహారం 'బాలామృతం', ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోట్‌బుక్‌లు, పెన్నులను అందజేశారు.

ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ వేసవికాలం దృష్ట్యా చిన్నారుల ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, పిల్లలను పనిచేసే ప్రదేశాలకు తీసుకెళ్లవద్దని సూచించారు. గుత్తి కోయ ఆవాసంలోని పిల్లలు సక్రమంగా అంగన్వాడీ కేంద్రానికి హాజరవుతూ ఆటపాటలతో కూడిన ప్రీ-ప్రైమరీ విద్యను అభ్యసించాలని కోరారు.

అంగన్వాడీ కేంద్రాల్లో నాణ్యమైన పౌష్టికాహారం, ప్రీ-స్కూల్ విద్య ప్రభుత్వం అందిస్తుందని, ప్రతి చిన్నారి శారీరక, మానసిక వికాసానికి అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పిస్తామని మంత్రి తెలిపారు.

అనంతరం మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. చిన్నారులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కేక, గ్రంథలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్పర్సన్ రేగ కళ్యాణి, డి డబ్ల్యు ఓ ప్రేమలత, అంగన్వాడి సూపర్వైజర్, జిల్లా అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

## మాజీ మావోయిస్టు అగ్రనేత బడే చొక్కా రావు అలియాస్ ( దామోదర్) ను కలిసిన కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 21 తాడ్వాయి** దశాబ్దాల పాటు మావోయిస్టు ఉద్యమంలో కీలక పాత్ర పోషించి, ఒక సాధారణ దళ కమాండర్ నుండి రాష్ట్ర కార్యదర్శి స్థాయికి ఎదిగిన మాజీ మావోయిస్టు అగ్రనేత బడే చొక్కా రావు అలియాస్ (దామోదర్)ను ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు గ నేడు వారి స్వగ్రామమైన తాడ్వాయి మండలం కాలువపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు.అజ్ఞాత జీవితం వీడి జనజీవన స్రవంతిలోకి వచ్చిన దామోదర్ గారిని లక్ష్మణ్ బాబు ఆత్మీయంగా పలకరించి, వారి యోగక్షేమాలు మరియు మావోయిస్టు పార్టీలో రాష్ట్ర కార్యదర్శిగా అత్యున్నత బాధ్యతలు నిర్వహించిన దామోదర్ గారి ఆనాటి పోరాట పటిమను మరియు ఉద్యమ అనుభవాలను లక్ష్మణ్ బాబు స్వయంగా అడిగి తెలుసుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో కాకులమర్రి ప్రదీప్ రావు ,తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షులు దండగల మల్లయ్య, ఏటూరునాగారం బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గడదాసు సునీల్ కుమార్,తుమ్మ మల్లారెడ్డి, తాడూరి రఘు, కోనేరు నాగేష్, ఏటురూనాగారం పట్టణ అధ్యక్షులు ఎండి ఖాజా పాషా, కుమ్మరి చంద్రబాబు,జాడి బోజారావు,కాళ్ల రామకృష్ణ,గోవర్ధన్ రెడ్డి,తదితరులు పాల్గొనడం జరిగింది

## మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ

### రాయినిగూడెం, దో మేడ గ్రామాలకు చెందిన 25 మంది మహిళలకు లబ్ధి

### మంత్రి దనసరి అనసూయ సీతక్క.



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 21 ములుగు** మంగళవారం ములుగు కలెక్టరేట్ సమావేశ మందిరం ఆవరణలో రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ ఆధ్వర్యంలో రాయినిగూడెం గ్రామానికి చెందిన పది మంది మహిళలకు ఉచిత కుట్టు మిషన్లను మంత్రి సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., దాత చంద్రమౌళితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఈ నెల 18వ తేదీ శనివారం ములుగు మండలం రాయినిగూడెం గ్రామంలో నిర్వహించిన ప్రజా దర్బార్‌లో స్థానిక మహిళలు తమ సమస్యను విన్నవించారని తెలిపారు. కుట్టు మిషన్ నేర్చుకున్నప్పటికీ మిషన్లు లేకపోవడంతో ఉపాధి పొందలేక ఇబ్బంది పడుతున్నామని, కుట్టు మిషన్లు అందిస్తే ఉపాధి దొరుకుతుందని వారు కోరారని చెప్పారు.



వెంటనే స్పందించిన మంత్రి సీతక్క రోటరీ క్లబ్ ఆఫ్ వరంగల్ సెంట్రల్ సహాయ సహకారంతో రాయినిగూడెం గ్రామానికి చెందిన పది మంది మహిళలకు, మంగపేట మండలం దోమేడ గ్రామానికి చెందిన 15 మంది మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.

ప్రభుత్వ నిధులను అభివృద్ధి పనులకు కేటాయించడంతో పాటు మహిళల స్వయం ఉపాధికి ప్రాధాన్యం ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. పేద మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు విస్తరాకుల తయారీ యంత్రాలు, గ్లాసుల తయారీ యంత్రాలు, కుట్టు మిషన్లు వంటివి దాతల సహకారంతో అందిస్తున్నామని వివరించారు.

సామాజిక బాధ్యతతో ముందుకొచ్చి కుట్టు మిషన్లను విరాళంగా అందించిన రోటరీ క్లబ్ ప్రతినిధి చంద్రమౌళి, ఇతర దాతలకు మంత్రి సీతక్క కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవిచందర్, డీడబ్ల్యూఓ ప్రేమలత, రోటరీ క్లబ్ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ నుంచి 8 కొత్త రైళ్లు ప్రకటించిన రైల్వేశాఖ

## హర్షం వ్యక్తం చేసిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రధాని, రైల్వే మంత్రికి ధన్యవాదములు




న్యూఢిల్లీ ఏప్రిల్ 21 రైల్వే ప్రయాణికుల సౌకర్యార్థం కేంద్ర ప్రభుత్వం భాగ్యనగరంలోని వివిధ స్టేషన్ల నుంచి 8 కొత్తరైళ్లను ప్రకటించింది. కేంద్రమంత్రి జి.కిషన్ రెడ్డి చొరవతో వచ్చిన ఈ కొత్తరైళ్లు వీక్లీ ట్రైన్స్‌గా ప్రయాణికులకు సేవలందిచనున్నాయి. హైదరాబాద్ నుంచి తిరుపతి, తిరుచానూరు (ఆంధ్రప్రదేశ్), శ్రీ గంగానగర్, జైపూర్ (రాజస్థాన్), భువనేశ్వర్ (ఒడిశా)లకు రెగ్యులర్ ట్రైన్స్ నడపాలని డిమాండ్లు వచ్చిన నేపథ్యంలో.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి గారు ఈ విషయంపై రైల్వేమంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ తో చర్చించారు.

ఈ నేపథ్యంలో.. హైదరాబాద్ నగరంలోని కాచిగూడ, చర్లపల్లి, హైదరాబాద్ (నాంపల్లి) స్టేషన్ల నుంచి పైనపేర్కొన్న ప్రాంతాలకు కొత్త రైళ్లను నడపాలని రైల్వే శాఖ కీలక నిర్ణయం తీసుకుంది. తిరుపతి, తిరుచానూరు వంటి పుణ్యక్షేత్రాలకు వెళ్లే భక్తులకోసం 5 రైళ్లు కొత్తగా అందుబాటులోకి రానున్నాయి. దీంతోపాటుగా భువనేశ్వర్, జైపూర్, శ్రీగంగానగర్ వంటి సుదూరప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులకు లబ్ధి చేకూరనుంది. ఈ నిర్ణయం పట్ల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, రైల్వేమంత్రి శ్రీ అశ్విని వైష్ణవ్ కి కేంద్రమంత్రి శ్రీ జి.కిషన్ రెడ్డి ధన్యవాదములు తెలియజేశారు.

కొత్త సర్వీసులు బయలుదేరే సమయం, వారం, గమ్యస్థానం:

17607/17608 నెంబరుతో కాచిగూడ నుంచి ప్రతి గురువారం రాత్రి 9.30కు తిరుచానూరు (ఆంధ్రప్రదేశ్) వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్ 15 మే, 2026 నుంచి ప్రారంభం కానుంది.

17601/17602 నెంబరుతో కాచిగూడ నుంచి ప్రతి శనివారం రాత్రి 10 గంటలకు శ్రీ గంగానగర్ (రాజస్థాన్) వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్ 14 జూలై, 2026 నుంచి ప్రారంభం కానుంది.

17047/17048 నెంబరుతో చర్లపల్లి నుంచి ప్రతి బుధవారం సాయంత్రం 6.55 గంటలకు తిరుచానూరు వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్ 7 మే, 2026 నుంచి ప్రారంభం కానుంది.

17441/17442 నెంబరుతో చర్లపల్లి నుంచి ప్రతి బుధవారం రాత్రి 9.20 గంటలకు తిరుపతి వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్ 14 మే, 2026 నుంచి ప్రారంభం కానుంది.

17443/17444 నెంబరుతో చర్లపల్లి నుంచి ప్రతి శుక్రవారం సాయంత్రం 4.20 గంటలకు తిరుపతి వెళ్లే.. వీక్లీ స్పెషల్ ట్రైన్ 15మే, 2026 నుంచి ప్రారంభం కానుంది.

17059/17060 నెంబరుతో ప్రతి ఆదివారం రాత్రి 9.15 గంటలకు చర్లపల్లి నుంచి తిరుచానూరు వెళ్లే.. వీక్లీ స్పెషల్ ట్రైన్ 11 మే, 2026 నుంచి ప్రారంభం కానుంది.

17067/17068 నెంబరుతో ప్రతి సోమవారం సాయంత్రం 6.10 నిమిషాలకు చర్లపల్లి నుంచి భువనేశ్వర్ (ఒడిశా) వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్.. 5 మే, 2026 నుంచి ప్రారంభం కానుంది.

17079/17080 నెంబరుతో ప్రతి శుక్రవారం రాత్రి 7.50 గంటలకు నాంపల్లి నుంచి జైపూర్ (రాజస్థాన్) వెళ్లే వీక్లీ స్పెషల్ ట్రైన్ కూడా త్వరలోనే ప్రారంభం కానుంది. ఈ రైలు ప్రారంభ తేదీని దక్షిణ మధ్య రైల్వే త్వరలోనే ప్రకటించనుంది.

# శ్రీకాకుళం లో మహానాడు...

శ్రీకాకుళం, ఏప్రిల్ 21, టీడీపీకి అత్యంత కీలకమైన మహానాడును ఈ ఏడాది ఉత్తరాంధ్రలోని శ్రీకాకుళంలో నిర్వహించాలని నిర్ణయించారు. అయితే.. దీనిపై అధికారికంగా ప్రకటన రావలసి ఉంది. ఇక, శ్రీకాకుళంలో ఇప్పటికే దీనిపై ఏర్పాట్లు కూడా ముమ్మరం చేస్తున్నారు. ఈ దఫా 3-5 లక్షల మంది వరకు కార్యకర్తలు వస్తారన్న అంచనాలువున్నాయి. దీంతో ఆ రేంజ్‌లోనే ఏర్పాట్లను కూడా ముమ్మరం చేస్తున్నారు. రీజనేంటి..? శ్రీకాకుళంలో మహానాడును నిర్వహించేందుకు మూడు కారణాలు కనిపిస్తున్నాయి.

1) ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరగడం: ఇతర జిల్లాలలతో పోల్చుకుంటే.. ఉత్తరాంధ్రలో ఓటర్ల సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ముఖ్యంగా మహిళా ఓటర్ల సంక్య ఎక్కువగా ఉంది. దీంతో ఇక్కడ మరింత బలపడేందుకు అవకాశం ఉంటుందని పార్టీ అంచనా వేసింది. 2) యువతకు ప్రాధాన్యం: ఉత్తరాంధ్రలో జనాభా లెక్కల ప్రకారం.. యువ త ఎక్కువ సంఖ్యలో ఉన్నారు. వీరిని ఆకర్షించేందుకు టీడీపీ ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలోనే ఇక్కడ మహానాడుకు సిద్ధమైంది. అదేస మయంలో ఏటా ప్రాంతాలను కూడా మారుస్తున్న క్రమంలో గతంలో రాయల సీమలో నిర్వహించారు. ఈ దఫా ఉత్తరాంధ్రకు ప్రాధాన్యం ఇచ్చారు. 2027లో మళ్లీ గుంటూరులోను, 2028లో సీమలోనూ నిర్వహించేలా ప్లాన్ చేసినట్టు సమాచారం.

3) అభివృద్ధి: అభివృద్ధి పరంగా ఉత్తరాంధ్రకు ఇటీవల కాలంలో ఎక్కువగా ప్రాధాన్యం దక్కింది. భోగాపురం విమానాశ్రయంతోపాటు.. శ్రీకాకుళంలోని ఉద్దానంలో కిడ్నీ వైద్య శాలల ఏర్పాటు.. విశాఖలో ఐటీ సహా.. డేటా కేంద్రాలు.. వంటివి విరివిగా వస్తున్నాయి. ఈ అభివృద్ధిని చాటి చెప్పేందుకు కూడా మహానాడును వేదికగా చేసుకునేందుకు టీడీపీ ప్రయత్నిస్తోంది. ఈ మూడు కారణాలతోనే శ్రీకాకుళంలో మహానాడుకు ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది.

మహానాడు కేంద్రంగా బాధ్యతలు

తెలుగుదేశం పార్టీకి భవిష్యత్తు ఆశా కిరణంగా నారా లోకేష్ ఉన్న సంగతి తెలిసిందే. ఆయన తండ్రి చాటు బిడ్డగా రాజకీయాల్లోకి ప్రవేశించి ఈ రోజున ఇంతింతై వటుడింతై అన్నట్లుగా టీడీపీలో సర్వం తానై అన్నట్లుగా ఎదిగారు. ఆయన గడచిన దశాబ్ద కాలంలో రాష్ట్రం మీద తనదైన ముద్రను బలంగా వేశారు. నారా లోకేష్ ని పప్పు అన్న వారే నిప్పు అనుకునేలా ఆయన తనను తాను సాన పట్టుకున్నారు. అందుకే నారా లోకేష్ కి టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ పదవిని ఇచ్చినా ఏ ఒక్కరి నుంచి వ్యతిరేక స్వరం కానీ అసంతృప్తి గళం కానీ వినిపించలేదు. పైగా ఎక్కడా ఎలాంటి రిమార్క్స్ కూడా సోషల్ మీడియాలో కానీ మెయిన్ స్ట్రీమ్ మీడియాలో కానీ రాకపోవడం చూస్తూంటే ఒక విధంగా లోకేష్ సాధించిన విజయం ఏమిటో అర్థం అవుతుంది.టీడీపీలో మూడవ తరం నాయకత్వం బాధ్యతలు స్వీకరించేందుకు లోకేష్ సిద్ధంగా ఉన్నారు. ఇక ఆ బాధ్యతల స్వీకరణ అన్నది కూడా చాలా సాఫీగా సాగిపోవడం విశేషం. ఒక్కసారి మూడు దశాబ్దాల వెనక్కి వెళ్తే ఎన్టీఆర్ నుంచి చంద్రబాబుకు పగ్గాలు దక్కడం వెనక ఒక పెద్ద రాజకీయ సమరమే సాగింది. కానీ ఇపుడు అలా కాదు చాలా స్మూత్ గా ఇదంతా సాగింది అంటే నారా లోకేష్ కి దక్కిన అదృష్టంగానే అంతా భావిస్తున్నారు. మరో వైపు చూస్తే లోకేష్ కూడా ఎప్పటికపుడు తనను తాను సమర్ధుడిగా నిరూపించుకునే ప్రయత్నం చేస్తూ అందులో సక్సెస్ కావడం కూడా ఆయనకు ఆ పదవి వరించేందుకు ఆస్కారం ఇచ్చింది అని చెప్పాలి. టీడీపీ అధినాయకత్వం తాజాగా ప్రకటించిన జాతీయ రాష్ట్ర కార్యవర్గం ప్రమాణ స్వీకరణ ఘట్టం ఈ నెల 29న అట్టహాసంగా సాగుతుంది అని అంటున్నారు. మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అది జరుగుతుందా లేదా వేరే వేదికను చూస్తారా అన్నది పక్కన పెడితే ఆ రోజున మంచి ముహూర్తంగా భావించి పార్టీ పగ్గాలను లోకేష్ స్వీకరించనున్నారు అని అంటున్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ అంటే అన్ని విషయాలు లోకేష్ చూస్తారు, అత్యంత ముఖ్యమైనవి తప్పితే చంద్రబాబు దాదాపుగా పార్టీ విషయాలు అన్నీ లోకేష్ కి అప్పగించినట్లే అని అంటున్నారు.ఈసారి మహానాడు రూపకల్పన బాధ్యత అంతా వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేష్ ఆధ్వర్యంలో జరుగుతుంది అని అంటున్నారు.

లోకేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక చేసే అతి పెద్ద పార్టీ కార్యక్రమంగా ఇది ఉండబోతోంది. ఉత్తరాంధ్రాలోని నెల్లిమర్లలో ఈసారి మహానాడుని నిర్వహిస్తున్నారు. దాంతో నెల రోజులు మాత్రమే సమయం ఉన్నందున లోకేష్ పార్టీ మొత్తాన్ని సమాయత్తం చేస్తారు అని అంటున్నారు. అదే విధంగా ఈసారి మహానాడు లో ఏ తీర్మానాలు చేయాలి, ఏ అంశాలను ఫోకస్ చేయాలి అన్న విషయాలు కూడా చంద్రబాబుతో చర్చించి మరీ లోకేష్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తారు అని అంటున్నారు. ఇక రానున్న రోజులలో పార్టీ పరంగా ఏమి చేయాలన్నా కూడా నారా లోకేష్ దే అతి ముఖ్య పాత్ర అని చెబుతున్నారు. మొత్తం మీద టీడీపీలో మూడు దశాబ్దాల తరువాత నాయకత్వం విషయంలో అతి పెద్ద మార్పు రాబోతోంది. ఈసారి దానిని భారీ ఎత్తున వేడుకగా జరుపుకోవడానికి పార్టీ మొత్తం సిద్ధంగా ఉండడమే అసలైన విశేషంగా చూడాల్సి ఉంది.

# దుమ్మురేపిన బంగారు నాణేలు

# 02 కోటిన్నర విలువైన డాలర్ల అమ్మకం

తిరుమల, ఏప్రిల్ 21, అక్షయ తృతీయ పర్వదినాన్ని పురస్కరించుకుని తిరుమల శ్రీవారి సన్నిధిలో బంగారు నాణేల విక్రయాలు రికార్డు స్థాయికి చేరాయి. ఆదివారం ఒక్కరోజే రూ. 70 లక్షలు, సోమవారం మరో రూ. 40 లక్షల మేర వ్యాపారం జరిగింది. తిరుమలలో మాత్రమే కాదు తెలుగు రాష్ట్రాల్లోని జ్యువెలరీ షాపులు, డిజిటల్ గోల్డ్ ప్లాట్‌ఫామ్స్ కూడా కొనుగోలుదారులతో కిక్కిరిసిపోయాయి.అక్షయ తృతీయ పర్వదినం సందర్భంగా తిరుమలలో రికార్డు స్థాయిలో బంగారు నాణేలు విక్రయాలు జరిగాయి. తిరుమలలో శ్రీవారి ఆలయం ఎదురుగా ఉన్న టీటీడీ బంగారు, వెండి, రాగి డాలర్ల విక్రయ కౌంటర్‌లో భక్తులు భారీగా కొనుగోళ్లు జరిపారు. ఆదివారం రోజు ఏకంగా రూ.70 లక్షలు, సోమవారం రూ.40 లక్షల విలువైన డాలర్లను భక్తులు కొనుగోలు చేశారు. గతేడాది అక్షయ తృతీయ సందర్భంగా దాదాపు రూ.90 లక్షల విలువైన డాలర్లను కొనుగోలు చేయగా.. ఈ ఏడాది అంతకుమించి కొనుగోళ్లు జరిగాయి. అది కూడా బంగారం ధరలు భారీగా పెరిగినా సరే భక్తులు బంగారు నాణేలను కొనుగోలు చేశారు. అక్షయ తృతీయ గడియలు ఆదివారం మధ్యాహ్నం నుంచి మధ్యాహ్నం వరకు ఉండటంతో భక్తులు నాణేలను కొనుగోలు చేశారు. శ్రీవారి ముద్ర ఉన్న నాణేలను కొనుగోలు చేయడం శుభప్రదమని భావించిన భక్తులు టీటీడీ విక్రయశాలలకు క్యూ కట్టారు.టీటీడీ తిరుమలలో శ్రీవారి చిత్రంతో బంగారు డాలర్లను విక్రయిస్తోంది. అలాగే వెండి, రాగి డాలర్లు కూడా అందుబాటులో ఉన్నాయి. అయితే ఇటీవల బంగారం ధరల్లో మార్పులు చేయడంతో టీటీడీ కూడా నిబంధనల్ని మార్చాల్సి వచ్చింది. తిరుమలలో విక్రయించే బంగారు డాలర్ల ధరలు వారానికి ఒకసారి మార్చేవారు. ప్రస్తుతం బంగారం ధరలు రోజూవారీ మారుతున్నాయి. ఈ క్రమంలో టీటీడీకి నష్టం వస్తోంది.. అందుకే టీటీడీ అందుకు తగిన విధంగా మార్పులు చేశారు.మరోవైప తిరుమల శ్రీవారికి మరో భారీ విరాళం అందింది. హైదరాబాద్‌కు చెందిన వైకెడి మల్లికార్జునరావు అనే భక్తుడు తన కుటుంబ సభ్యుల పేరుతో రూ.కోటి విరాళం అందజేశారు. అందులో టీటీడీ శ్రీ వేంకటేశ్వర అన్న ప్రసాదం ట్రస్టుకు రూ.25 లక్షలు, శ్రీ వేంకటేశ్వర గో సంరక్షణ ట్రస్టుకు రూ.20 లక్షలు, శ్రీ వేంకటేశ్వర వేద పరిరక్షణ ట్రస్టుకు రూ.10 లక్షలు, శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు రూ.25 లక్షలు, బర్డ్ ట్రస్టుకు రూ.10 లక్షలు, శ్రీ వేంకటేశ్వర విద్యాదాన ట్రస్టుకు రూ.10 లక్షలు విరాళం అందజేశారు. ఈ మేరకు దాత శ్రీవారి ఆలయంలోని రంగనాయకుల

# జాతీయ పార్టీగా జనసేన

జనసేన పార్టీ
JANASENA PARTY

అనంతపురం, ఏప్రిల్ 21,జనసేన నాయకత్వం ఒక పద్ధతి ప్రకారం ముందుకు వెళ్తోంది. ఏపీలో కూటమిపరంగా అధికారంలోకి వచ్చిన ఆ పార్టీ.. ఇప్పుడు దక్షిణాది రాష్ట్రాలపై దృష్టి పెట్టినట్లు ప్రచారం నడుస్తోంది. పార్టీ విస్తరణ పై సరవేగంగా అడుగులు వేస్తోంది. ఈ క్రమంలో కేరళలో ఆ పార్టీ విస్తరణ జరిగింది. ఆ రాష్ట్రంలో వివిధ పార్టీల్లోని 200 మంది నేతలు జనసేనలో చేరడం విశేషం. జనసేన అగ్ర నేతలు నాగబాబు, రామ్ తాళ్లూరిల సమక్షంలో కేరళలో జనసేనలో చేరికలు పెరిగాయి. కేరళ నుంచి వచ్చిన వినతులు మేరకు పవన్ కళ్యాణ్ స్పందించారు. నాగబాబు తో పాటు రామ్ తాల్లూరిలను అక్కడకు పంపించారు. అయితే కేరళలో పెద్ద ఎత్తున నేతలు జనసేనలో చేరడం ఇప్పుడు కొత్త ప్రచారానికి తెరతీసింది. మున్ముందు జనసేన రాజకీయ ప్రయాణం దక్షిణాది రాష్ట్రాల్లో విస్తరించనుందని అర్థమవుతోంది.పవన్ కళ్యాణ్ఎప్పుడు దూకుడు రాజకీయాలు చేయలేదు. జనసేన పరంగా దూకుడుగా అడుగులు వేయలేదు. ముందుగా ఏపీలో సిద్ధాంత పరంగా ముందుకు వెళ్లారు. సంప్రదాయ రాజకీయ పార్టీ మాదిరిగా అస్సలు వ్యవహరించలేదు. తమ పార్టీ సిద్ధాంతాలు నచ్చితేనే కొనసాగాలని కుండబద్దలు కొట్టారు నాయకులకు. భారతీయ జనతా పార్టీ మాదిరిగా సిద్ధాంత పరంగా జనసేనను నిలబెట్టాలని చూశారు. ఈ క్రమంలో హిందుత్వ వాదాన్ని, సనాతన ధర్మ పరిరక్షణ నినాదాన్ని అందుకున్నారు. దీని వెనుక లోతైన వ్యూహం ఉంది. ఇప్పటికే దక్షిణాది రాష్ట్రాల్లో ప్రాంతీయ పార్టీలు బలంగా ఉన్నాయి. కానీ బలమైన సిద్ధాంతాల నడుమ అవి కొనసాగుతున్నాయి. తమిళనాడులో ద్రవిడ సిద్ధాంతం పూర్తిగా రాజకీయ పార్టీలను కబలించింది. అటువంటి చోట సనాతన ధర్మం అంటూ పెద్ద ఎత్తున ప్రచారం చేసి.. ఒక వర్గం ప్రజలను ఆకర్షించగలిగారు పవన్ కళ్యాణ్. ఇప్పుడు అదే వ్యూహంతో దక్షిణాది రాష్ట్రాలపై ఫుల్ ఫోకస్ పెట్టారు. ఇప్పుడు కేరళలో అది వర్క్ అవుట్ అయ్యేలా కనిపిస్తోంది.పెద్ద ఎత్తున నేతల చేరిక.. తిరువనంతపురంలోజరిగిన జనసేన సమావేశంలో చాలామంది నేతలు ఆ పార్టీలో చేరారు. ప్రధానంగా నేషనల్ లేబర్ పార్టీ, హిందుస్థాన్ అవామీ మోర్చా, ఆల్ ఇండియా ముస్లిం లీగ్ పార్టీ, లోక్ జనశక్తి పార్టీ, రాష్ట్రీయ లోక్ దళ్, కాంగ్రెస్ పార్టీల నుంచి 200 మందికి పైగా నాయకులు, కార్యకర్తలు జనసేన పార్టీలో చేరారు. అయితే ఈ ఉత్సాహం చూస్తుంటే మాత్రం తదుపరి లక్ష్యంగా కర్ణాటక పై దృష్టి పెట్టే ఛాన్స్ కనిపిస్తోంది. క్రమేపి తమిళనాడుతో పాటు తెలంగాణలో కూడా పార్టీ విస్తరించి.. జాతీయ పార్టీగా అవతరించే దిశగా అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా పవన్ కళ్యాణ్ భావజాలం భాషలతో పాటు ప్రాంతాలకు అతీతంగా దేశస్థాయిలో ప్రజలను ఆకట్టుకుంటుందని జనసేన నాయకత్వం భావిస్తోంది. చూడాలి మరి ఆ పార్టీ ప్రయత్నాలు ఎంతవరకు సక్సెస్ అవుతాయో..

# 46 మండలాల్లో తీవ్ర ఎండలు

విజయవాడ, ఏప్రిల్ 21, ఆంధ్రప్రదేశ్‌లో ఓవైపు ఎండలు, మరోవైపు వేడిగాలులు, ఉక్కపోత వాతావరణం కనిపిస్తోంది. దీనికి తోడు కొన్ని జిల్లాల్లో పిడుగులతో కూడిన వర్షాలు కురుస్తున్నాయి. ఈ విభిన్నమైన వాతావరణ పరిస్థితుల్ని గమనించి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ సూచించారు. ఇవాళ రాష్ట్రవ్యాప్తంగా 46 మండలాల్లో తీవ్ర వడగాల్పులు, 29 మండలాల్లో సాధారణ వేడగాలులు వీచే అవకాశం ఉందని.. పలు జిల్లాల్లో వర్షాలు పడే ఛాన్స్ ఉందంటున్నారు.ఆంధ్రప్రదేశ్ నిప్పులకొలిమిలా మారింది.. ఓ ఎండ, వేడిగాలులు, ఉక్కపోతతో జనాలు అల్లాడిపోతున్నారు. కోస్తాతో పాటుగా రాయలసీమల్లోని పలు ప్రాంతాల్లో వేడి గాలులు వీస్తున్నాయి. రాష్ట్రంలో ఎండ, వేడిగాలులు, ఉక్కపోత తీవ్ర ప్రభావం చూపుతున్నాయని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. ఇవాళ 46 మండలాల్లో వేడిగాలులు తీవ్రంగా వీస్తాయని.. 29 మండలాల్లో వేడిగాలులు వీస్తాయని అంచనా వేశారు. గురువారం 54 మండలాల్లో తీవ్రమైన వేడిగాలులు, 15 మండలాల్లో వేడిగాలులు వీచే అవకాశం ఉంది అన్నారు. రాష్ట్రంలో గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని.. ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.ఇదిలా ఉంటే తెలంగాణ నుంచి రాయలసీమ, తమిళనాడు మీదుగా కొరిమన్ ప్రాంతం వరకు ద్రోణి విస్తరించి కొనసాగుతుంది. ద్రోణి ప్రభావంతో ఇవాళ అల్లూరి సీతారామరాజు, పోలవరం జిల్లాల్లో అక్కడక్కడ పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాపడతాయని అంచనా వేస్తున్నారు. అలాగే శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, కర్నూలు, నంద్యాల, అనంతపురం జిల్లాల్లో అక్కడక్కడా పిడుగులతో కూడిన తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందన్నారు. సోమవారం రోజు పార్వతీపురం మన్యం జిల్లా మక్కువలో 44.2 డిగ్రీలు, కర్నూలు జిల్లా చిప్పగిరిలో 43.9 డిగ్రీల చొప్పున గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. సోమవారం రోజు ఏకంగా 289 మండలాల్లో 40 డిగ్రీలకు పైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయిఏపీలోని పలు జిల్లాల్లో వర్షంతో పాటు పిడుగులు పడే అవకాశం ఉంది కాబట్టి.. రైతులు, పశుకాపరులు చెట్ల కింద ఉండకూడదు. అలాగే ఎండ తీవ్రతను గమనించి ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. వృద్ధులు, చిన్న పిల్లలు, గర్భిణిలు జాగ్రత్తగా ఉండాలని.. గుండె సంబంధిత వ్యాధులు, షుగర్, బీపీ ఉన్నవారు ఎండలో ప్రయాణాలు చేయకపోవడమే మంచిది అంటున్నారు. బయటకు వెళ్లేటప్పుడు చెవుల్లోకి వేడిగాలి వెళ్లకుండా టోపీ, రుమాలు ధరించాలని తెలిపారు. ప్రజలు తాగునీరు, మజ్జిగ, నిమ్మరసం, కొబ్బరి నీళ్లు ఎక్కువగా తీసుకోవాలన్నారు. ముఖ్యంగా పొలాలు, ఆరు బయట పనిచేసే వారు వాతావరణ మార్పులను గమనిస్తూ అప్రమత్తంగా ఉండాలని సూచనలు చేశారు.

# షర్మిల సైతం పాదయాత్ర.. పునరాలోచనలో జగన్



కడప, ఏప్రిల్ 21, రాజకీయాల్లో పాదయాత్రలు కొత్త కాదు. కానీ పాదయాత్ర మొదలు పెట్టింది వైయస్ రాజశేఖర్ రెడ్డి. వరుసగా రెండుసార్లు ఓటమితో ఏపీలో పూర్తి నిర్వేదంతో ఉండేది కాంగ్రెస్ పార్టీ. దేశంలో అయితే దాదాపు పది సంవత్సరాలకు పైగా అధికారానికి దూరంగా ఉండేది. అటువంటి సమయంలో పాదయాత్ర చేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకు రాగలిగారు మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి. అయితే ఆయన తరువాత ఎంతోమంది పాదయాత్రలు చేసి అధికారంలోకి వచ్చారు. చంద్రబాబుతో పాటు జగన్ మోహన్ రెడ్డి ఈకోవలోకి చేరుతారు. తెలంగాణలో రేవంత్ రెడ్డి సైతం పాదయాత్ర చేసి అక్కడ కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తెచ్చారు. అయితే ప్రతిపక్షంలో ఉన్న పార్టీలకు పాదయాత్ర అనేది అధికారం తెచ్చిపెట్టి ఒక జడ పదార్థంగా మారింది. అందుకే ఇప్పుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసి మరోసారి వైసీపీని అధికారంలోకి తెచ్చేందుకు వ్యూహరచన చేస్తున్నారు. సరిగ్గా ఇటువంటి సమయంలోనే ఆయనకు తన సోదరి షర్మిల నుంచి పిడుగు లాంటి వార్త వచ్చింది.గతంలో షర్మిల పాదయాత్ర చేశారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జగన్మోహన్ రెడ్డి ఏర్పాటు చేసిన తర్వాత ఆయన అక్రమాస్తుల కేసుల్లో జైలుకు వెళ్లిపోయారు. అయితే కొంతవరకు పాదయాత్ర చేసిన తర్వాత జగన్మోహన్ రెడ్డి అరెస్ట్ జరిగింది. అటు తరువాత షర్మిల ఆ పాదయాత్ర బాధ్యతలు తీసుకున్నారు. ఉమ్మడి రాష్ట్రంలో సుదీర్ఘకాలం పాదయాత్ర చేశారు. జగన్మోహన్ రెడ్డి లేని లోటును తీర్చారు. ఒక విధంగా 2014లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ 67 సీట్లు తెచ్చుకోవడానికి షర్మిల పాదయాత్ర కూడా ఒక కారణం. అయితే షర్మిల పాదయాత్రను స్ఫూర్తిగా తీసుకొని 2017లో జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేశారు. 2019 ఎన్నికల్లో అధికారంలోకి వచ్చారు. అలా వచ్చిన తర్వాత షర్మిలను పట్టించుకోవడం మానేశారు. దీంతో షర్మిల జగన్మోహన్ రెడ్డిని కేవలం కుటుంబ పరంగా కాదు రాజకీయంగాను విభేదిస్తూ వచ్చారు. ఇప్పటికీ విభేదిస్తూ వస్తున్నారు.

వచ్చే ఎన్నికలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి జీవన్మరణ సమస్యలాంటివి. ఎట్టి పరిస్థితుల్లో ఆ పార్టీ అధికారంలోకి రావాలి. రాకపోతే చాలా ఇబ్బంది కరం కూడా. అందుకే జగన్మోహన్ రెడ్డి సుదీర్ఘకాలం పాదయాత్రకు ప్లాన్ చేశారు. వచ్చే ఏడాది వైయస్సార్ జయంతి రోజున పాదయాత్రను ప్రారంభించి 2029 ఎన్నికల ముంగిట ముగించాలని ప్రణాళిక వేశారు. కానీ ఇప్పుడు షర్మిల సైతం పాదయాత్ర చేసేందుకు సిద్ధపడుతున్నట్లు తెలుస్తోంది. సరిగ్గా జగన్మోహన్ రెడ్డి పాదయాత్ర చేసే సమయానికి తాను మొదలు పెట్టాలని షర్మిల భావిస్తున్నట్లు సమాచారం. ఇప్పటికే షర్మిల ద్వారా జగన్మోహన్ రెడ్డికి ఎంతలా పొలిటికల్ డ్యామేజ్ జరిగిందో తెలియంది కాదు. అందుకే షర్మిల పాదయాత్ర అంటేనే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి బెంబేలెత్తిపోతున్నారు. అయితే త్వరలో షర్మిల తన పాదయాత్ర షెడ్యూల్ ప్రకటించే అవకాశం ఉంది. ఒకవేళ షర్మిల పాదయాత్ర ప్రారంభిస్తే మాత్రం జగన్మోహన్ రెడ్డికి కష్టమని వైసిపి శ్రేణులే వ్యాఖ్యానిస్తున్నాయి.

# లోకేష్ టీం రెడీ...



విజయవాడ, ఏప్రిల్ 21, ఏ రాజకీయ పార్టీ అయినా రాణించాలి అంటే కచ్చితంగా టీం వర్క్ ఉండాలి. అధినేత ఆదేశాలను పాటించే వారు కచ్చితంగా ఉండాలి. అప్పుడే ఆ అధినేత పార్టీపై పట్టు సాధించగలరు. అయితే నందమూరి తారక రామారావు టిడిపి ఏర్పాటు చేసిన సమయంలో నమ్మకస్తులు దొరికారు. తరువాత చంద్రబాబు టీం లో కూడా కొంతమంది సీనియర్లు చేరారు. అయితే ఎన్టీఆర్ కు ఒక ప్రత్యేకత ఉంది. చంద్రబాబుకు ప్రత్యేకత మరోలా ఉంది. ఎన్టీఆర్ పార్టీ నేతలను గౌరవించేవారు. ఒక నిర్ణయం తీసుకుని పార్టీ నేతల అభిప్రాయం అడిగేవారు. చంద్రబాబు ఒక నిర్ణయం తీసుకునే ముందు పార్టీ నేతలతో చర్చించి వారి అభిప్రాయాన్ని తీసుకునేవారు. అంతిమంగా ఒక నిర్ణయానికి వచ్చేవారు. అయితే లోకేష్ మాత్రం ఇప్పుడు టీం వర్క్ ను నమ్ముకున్నారు. తనకంటూ రాష్ట్ర వ్యాప్తంగా ఒక బృందాన్ని ఏర్పాటు చేసుకొని.. వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకొని ఒక నిర్ణయానికి వస్తున్నారు.నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీ విషయంలో ఆయన అంచనాలు తప్పాయి. దాని పర్యవసానాలే 1995లో టిడిపి సంక్షోభం. తెలుగుదేశం పార్టీని వదులుకోవాల్సి వచ్చింది. ప్రభుత్వాన్ని వదులుకోవాల్సి వచ్చింది. ఎన్టీఆర్ ఒక పట్టుదల మనిషి. ఏదైనా ఆలోచించి నిర్ణయం తీసుకుంటారు. నిర్ణయం తీసుకున్నాక ఆలోచించరు. ఈ క్రమంలోనే చాలామంది సీనియర్లు ఆయనకు దూరం అయ్యారు. చంద్రబాబుపై వెన్నుపోటు అపవాదు వచ్చింది నిజమే. కానీ టిడిపిలో చాలామంది సీనియర్లు ఎన్టీఆర్ తో విభేదించి చంద్రబాబు వద్దకు చేరారు తప్పించి.. చంద్రబాబు వారిని ఆకర్షించారు అనలేం. అయితే ఆ ఎపిసోడ్ నుంచి గుణపాఠాలు నేర్చుకున్నారు చంద్రబాబు. అందుకే పార్టీలో సీనియర్లను గౌరవిస్తూ వచ్చారు. ముఖ్యంగా విధేయుల బృందాన్ని తన చుట్టూ ఉంచుకున్నారు. అప్పట్లో నందమూరి తారక రామారావు లో ఈ ఆలోచన లేదు. ఆయన ఎంతవరకు కాంగ్రెస్ లాంటి పార్టీ నే ఓడించాను.. తన మాట, తన గీత పార్టీ నేతలు దాటరు అని భావించారు. ఈ క్రమంలో జరిగిన తప్పిదాలతో చాలామంది నేతలు మనస్థాపానికి గురయ్యారు. ఎన్టీఆర్ కు దూరమయ్యారు.అయితే చంద్రబాబు అపర చాణుక్యుడు. రాజకీయ ప్రత్యర్థులు సైతం ఇదే మాట చెబుతారు. ఎన్టీఆర్ ఎపిసోడ్లో చాలా రకాల గుణపాఠాలు నేర్చుకున్నారు. పార్టీలో పరిస్థితిని ఆకలింపు చేసుకున్నారు. అందుకే పార్టీలో సీనియర్లను తన చెప్పు చేతల్లో ఉంచుకున్నారు. వారిని గౌరవించి ఒక రక్షణ కవచంలా మార్చుకున్నారు. అందుకే మధ్యలో వైయస్ రాజశేఖర్ రెడ్డి రూపంలో ప్రలోభాలు ఎదురయ్యాయి. ప్రజారాజ్యం పార్టీ రూపంలో ప్రత్యామ్నాయం వచ్చింది. తర్వాత వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రూపంలో ఒక ఆకర్షణ శక్తి ఉద్భవించింది. కానీ వాటన్నింటినీ పట్టుకొని నిలబడింది అంటే చంద్రబాబు చాణుక్యం. అదే టిడిపిని నిలబెట్టింది. అయితే ఇప్పుడు టిడిపిలో మూడో తరం వచ్చింది. లోకేష్ టీం రెడీ అయింది. కిలారు రాజేష్ లాంటి నేతలను ఏకంగా జాతీయ ప్రధాన కార్యదర్శి పోస్టులో పెట్టారు అంటే.. లోకేష్ ఆలోచన ఏ స్థాయికి వెళ్ళిందో అర్థం చేసుకోవచ్చు. అయితే లోకేష్ టీం కూర్పు ఇప్పటిది కాదు. గత రెండు సంవత్సరాలుగా ఇది కొనసాగుతూ వస్తోంది. చంద్రబాబు టీంకు మించి.. భవిష్యత్తు ఆలోచించి దీనిని రూపొందించినట్లు అర్థమవుతోంది.

# 26 జిల్లాల ప్రాతిపదికన కొత్త జోనల్ వ్యవస్థ

విజయవాడ, ఏప్రిల్ 21, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, బదిలీలకు సంబంధించి జోన్ల వ్యవస్థలో కీలక మార్పులు చోటుచేసుకున్నాయి. కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన 'ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ఎంప్లాయిమెంట్ ఆర్డర్-2005'ను రాష్ట్ర ప్రభుత్వం గెజిట్‌లో నోటిఫై చేసింది. దీంతో 1975 నాటి పాత రూల్స్ రద్దయి, కొత్త జోనల్ విధానం అమల్లోకి వచ్చింది. ప్రస్తుతం ఉన్న 26 జిల్లాల ప్రాతిపదికన ఈ కొత్త జోనల్ వ్యవస్థను రూపొందించారు. ఇటీవల మరో రెండు కొత్త జిల్లాలు ఏర్పడటంతో, మొత్తం 28 జిల్లాలకు అనుగుణంగా గెజిట్ సవరణ కోసం కేంద్రానికిప్రభుత్వంతిరిగిప్రతిపాదనలు పంపనుంది.

జిల్లా పరిధి, జోన్, మల్టీ జోన్ పరిధిలో ఏ పోస్టులు..

కొత్త నిబంధనల ప్రకారం రాష్ట్రంలో 26 జిల్లాలు, 6 జోన్లు, 2 మల్టీజోన్ల స్థాయిలో లోకల్ కేడర్ వ్యవస్థ పనిచేస్తుంది. రాబోయే 27 నెలల్లోగా అన్ని పోస్టులను ఈ కొత్త కేడర్లలోకి సర్దుబాటు చేయాలని కేంద్రం నిర్దేశించింది. విద్యా అర్హతలు, హోదాను బట్టి యూనిట్లను విభజించారు. జూనియర్ అసిస్టెంట్, అంతకంటే తక్కువ స్థాయి నాన్-గెజిటెడ్ పోస్టులు, టీచర్ పోస్టులకు జిల్లా యూనిట్‌గా ఉంటుంది. సూపర్ వైజర్ నుంచి మొదటి స్థాయి గెజిటెడ్ పోస్టుల వరకు జోన్ యూనిట్‌గా, డిప్యూటీ కలెక్టర్ స్థాయి పోస్టులకు మల్టీ జోన్ యూనిట్‌గా పరిగణిస్తారు. గతంలో రాష్ట్రస్థాయి పోస్టులుగా ఉన్నవి ఇకపై మల్టీజోన్ పోస్టులుగా మారతాయి. అయితే సెక్రటేరియట్, హెచ్ఓడి కార్యాలయాలు, రాజధాని ప్రాంత పోలీసు ఉద్యోగాలకు ఈ లోకల్ నిబంధనలు వర్తించవు.

ఉద్యోగ నియామకాల్లో స్థానిక రిజర్వేషన్ల విషయంలో ఏపీ ప్రభుత్వం విప్లవాత్మక మార్పులు చేపట్టింది. గతంలో జిల్లా స్థాయిలో 80 శాతం, జోనల్ స్థాయిలో 70 శాతం ఉన్న స్థానిక కోటాను ఇప్పుడు అన్ని స్థాయిల నేరుగా చేసే నియామకాల్లో 95 శాతానికి పెంచారు. మిగిలిన 5 శాతం మాత్రమే స్థానికేతరులకు అవకాశం ఇచ్చారు. ఒకవేళ అర్హులైన స్థానిక అభ్యర్థులు లభించకపోతే, ఆ పోస్టులను 3 సంవత్సరాల వరకు 'క్యారీ ఫార్వర్డ్' చేస్తారు. కనీసం ఒక పోస్టునైనా ఓపెన్ కేటగిరీ కింద ఉంచాలనే నిబంధనను ఇందులో చేర్చారు.

జిల్లాలవారీగా కొత్త జోనల్ వ్యవస్థ ఇలా..

మల్టీ జోన్-1.. ఇందులో జోన్ 1, 2, 3 ఉంటాయి

జోన్ 1: శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, పార్వతీపురం మన్యం, అనకాపల్లి జిల్లాలు

జోన్ 2: అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పు గోదావరి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలు

జోన్ 3: ఏలూరు, పశ్చిమ గోదావరి, ఎన్టీఆర్, కృష్ణా జిల్లాలు

మల్టీ జోన్-2.. ఇందులో జోన్ 4, 5, 6 ఉంటాయి

జోన్ 4: గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, శ్రీపొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాలు

జోన్ 5: చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య, వైఎస్సార్ కడప జిల్లాలు

జోన్ 6: కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలు

# వేటగాళ్ల కరెంటు ఉచ్చుకు వణ్యప్రాణి బలి..



తిరుపతి జిల్లా, పీలేరు నియోజకవర్గంలోని యర్రావారిపాలెం మండలం, కోటకాడపల్లి కి సమీపంలోని వ్యవసాయ పొలాల్లో రైతులు, వేటగాళు కలసి కరెంటు తీసి వణ్య ప్రాణులను చంపేస్తున్నారు. నెల రోజుల క్రితం రెండు మదపుటేనుగులను కరెంటు తీసి చంపేసిన ఘటన మండలంలో మరువకనే.. మంగళవారం మరో ఘటన వెలుగులోకి రావడం తీవ్ర కలకలం రేపుతోంది. కరెంటుతో వణ్య ప్రాణులను చంపేస్తున్నా అటవీ, విద్యుత్ శాఖ, ఇతర శాఖల అధికారుల్లో ఏ మాత్రం చలనం లేక పోవడం విశేషం. ఉన్నతాధికారుల పట్టింపులేనితనంతోనే వణ్య ప్రాణులు బలైపోతున్నాయని పలువురు అభిప్రాయపడుతున్నారు. మదనపల్లిలో చిరుత పులి, అడవి పందులు, తంబళ్లపల్లి నియోజకవర్గం లో జింకలు, శేషచల అడవుల్లో దుప్పులు, వాల్మీకి పురంలో అడవి పందులను వేటాడి చంపేసిన ఘటనలు ఉన్నాయి. అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలలో వణ్య ప్రాణాలను కరెంటు తీసి యదేచ్చగా చంపి మాంసం విక్రయాలు చేస్తున్న అధికారులు పట్టించుకోకపోవడంతో పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు...

## జైలు సూపరింటెండెంట్ పై వేటు

బాపట్ల రేపల్లె జైలు సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు సస్పెన్షన్ వేటు పడింది. రిమాండ్ ఖైదీ అజిత్ కుమార్ పరారీ ఘటనలో ఉన్నతాధికారులు శాఖాపరమైన చర్యలు చేపట్టారు..రిమాండ్ ఖైదీ పై గుంటూరు జిల్లా తెనాలి వన్టౌన్ పీఎస్లో కేసు నమోదు అయింది. దాంతో నిందితుడు రేపల్లె సబ్జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. × నిందితుడిని అనారోగ్యం పేరుతో జీజీహెచ్కు తరలించేందుకు జైలు సూపరింటెండెంట్ సహకారం అందించినట్లు విచారణలో వెల్లడి అయినట్లు సమాచారం.

## కేసీఆర్ పై ప్రేమను చాటుకున్న చిన్నారి

జగిత్యాల మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై ఓ చిన్నారి తన ప్రేమను చాటుకుంది. సోమవారం నాడు జరిగిన జగిత్యాల ప్రజా ఆశీర్వాద సభ అనంతరం బస్సులో వెళ్తుండగా కేసీఆర్ చిత్రపటాన్ని పట్టుకొని చిన్నారి తండ్రి భూజాలపై కూర్చుని కనిపించింది. చిన్నారిని చూసిప కేసీఆర్ బస్సు ఆపి చిత్రపటాన్ని స్వీకరించి, చిన్నారిని చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరించారు.

# ఆర్థిక ఆయుధంగా ఇరాన్

న్యూఢిల్లీ, ఏప్రిల్ 21, (న్యూస్ పల్స్) ఇరాన్?అమెరికా మధ్య ఉద్రిక్తతలు హోర్ముజ్ జలసంధిని కేంద్రంగా మరింత తీవ్రస్థితి చేరాయి. చర్చలు విఫలమై, ఇరాన్ జలసంధిపై కఠిన నియంత్రణలు ప్రకటించింది. ప్రపంచ చమురు సరఫరా దీనిపై ఆధారపడుతున్న నేపథ్యంలో ఆర్థిక ఆందోళనలు పెరుగుతున్నాయి. ఇస్లామాబాద్‌లో 21 గంటల సుదీర్ఘ చర్చలు ఫలితం లేకుండా ముగిశాయి. అమెరికా అణు కార్యక్రమంపై 20 సంవత్సరాల ఫ్రీజ్, జలసంధి దిగ్బంధనాలు డిమాండ్ చేసింది. ఇరాన్ ఇజ్రాయెల్, అమెరికా 'అర్థరహిత' షరతులను తిరస్కరించి, యుద్ధానికి సిద్ధంగా ఉన్నామని సవాల్ చేసింది. ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ 'ఇరాన్‌కు బ్యాడ్ న్యూస్' అని హెచ్చరించారు. ఈ క్రమంలో ఇరాన్ శత్రుదేశాలకు షాక్ ఇచ్చేలా కొత్త చట్టం రూపొందిస్తోంది. ఇరాన్ సంయుక్త సైనిక ఆదేశాలు జలసంధిని తమ పూర్తి నియంత్రణలో ఉంచుతూ, అమెరికా దిగ్బంధనాలు ఉన్నంతకాలం రవాణాను అడ్డుకుంటామని ప్రకటించాయి. గత 50 రోజుల్లో ఆంక్షలు విధించి, ఇటీవల తెరిచినా మళ్లీ మూసివేశారు. ప్రపంచ చమురు, గ్యాస్ రవాణాకు ఇది కీలయం. తాజా నిర్ణయంతో చమురు రవాణాకు బ్రేక్ పడింది. పార్లమెంటరీ సివిల్ ఇంజనీరింగ్ కమిటీ చైర్మన్ మహమ్మద్ రెజాయ్ కూచీ ప్రకటించిన ముసాయిదా తుది దశలో ఉంది. ఇజ్రాయెల్ సంబంధ నౌకలపై పూర్తి నిషేధం ఉంటుంది. హర్మూజ్ దాటాలంటే జాతీయ భద్రతా మండలి అనుమతి తీసుకోవాలి. యుద్ధం కారణంగా జరిగిన నష్టానికి పరిహారం చెల్లించకపోతే ప్రయాణానికి అనుమతి ఇవ్వరు. రవాణా రుసుము ఇరాన్ కరెన్సీలో మాత్రమే చెల్లించాలి. భద్రత 'ఉచితం కాదు' అని ఉపాధ్యక్షుడు మహ్మద్ రెజా ఆరిఫ్ హెచ్చరించారు. ఇరాన్ నిర్ణయంతో చమురు ధరలు 100?120 డాలర్ల వరకు రికార్డు స్థాయిలు చేరాయి. హర్మూజ్ మూసివేతతో 20 శాతానికిపైగా పెరిగే అవకాశం ఉంది. గల్ఫ్ దేశాల నుంచి 40 శాతంపైగా చమురు దిగుమతి చేసుకునే భారత్ ఇప్పుడు ఆఫ్రికా, రష్యా నుంచి ఎక్కువగా దిగుమతి చేసుకుటటోంది. మరోవైపు పెట్రోల్?డీజిల్ ధరలు 15?90 శాతం పెరిగాయి. చైనా, యూరప్‌లో కూడా ఇంధన కొరత పెరుగుతోంది. మధ్యప్రాచ్య చమురుపై ఆధారపడి ఉన్న భారత్‌లో పెట్రో ఉత్పత్తుల ధరలు ఆకాశతాకుతాయి. ఇరాన్ ప్రతీకార వ్యూహం ఆర్థిక ఆయుధంగా మారింది. చర్చలు ఆలస్యమైతే ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ముప్పు. భారత్ వంటి దేశాలు వైవిధ్యమైన మూలాలపై దృష్టి పెట్టాలి.

# బీజేపీ గూటికి మల్లారెడ్డి

హైదరాబాద్, ఏప్రిల్ 21, తెలంగాణ రాజకీయాలు ఎప్పుడూ అనూహ్య మలుపులకు వేదికవుతూనే ఉంటాయి. తాజాగా మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి భారత ప్రధాని నరేంద్ర మోదీతో భేటీ కావడం అటు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లోనూ.. ఇటు దేశ రాజధాని ఢిల్లీలోనూ పెను చర్చకు దారితీసింది. మల్లారెడ్డి వంటి సీనియర్ నేత.. అదీ రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న పార్టీకి చెందిన ఎమ్మెల్యే, నేరుగా ప్రధానిని కలవడం వెనుక ఉన్న రాజకీయ గూఢార్థాలు ఇప్పుడు విశ్లేషణలకు పని పెడుతున్నాయి వారసత్వ రాజకీయాల కొత్త అడుగు ఈ భేటీలో అందరినీ ఆకర్షించిన ప్రధానాంశం మల్లారెడ్డి తన కోడలు ప్రీతిరెడ్డిని వెంట తీసుకెళ్లడం.. సాధారణంగా రాజకీయ నాయకులు తమ వారసులను జాతీయ స్థాయి నేతలకు పరిచయం చేస్తున్నారంటే.. అది భవిష్యత్తు ప్రాతినిధ్యానికి పునాది అని అర్థం. గత కొంతకాలంగా ప్రీతిరెడ్డి ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని ఆకాంక్షిస్తున్నారు. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేయాలనే తన కోరికను ఆమె గతంలోనే బహిరంగ పరిచారు. ఇప్పుడు ప్రధాని మోదీతో భేటీ ద్వారా.. ఆమెను బీజేపీ తరపున ఎంపీ అభ్యర్థిగా బరిలోకి దింపే దిశగా మల్లారెడ్డి పావులు కదుపుతున్నట్లు స్పష్టమవుతోంది. తెలంగాణలో అధికార మార్పిడి జరిగిన తర్వాత బీఆర్ఎస్ లో ఒక విధమైన సందిగ్ధత నెలకొంది. పార్టీలోని కీలక నేతలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం ప్రత్యామ్నాయాలను వెతుక్కుంటున్నారు. మల్లారెడ్డికి మేడ్చల్, మల్కాజిగిరి పరిసర ప్రాంతాల్లో బలమైన ఆర్థిక, సామాజిక పట్టు ఉంది. ఆయన వంటి నేత పార్టీని వీడితే అది గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో బీఆర్ఎస్‌కు కోలుకోలేని దెబ్బ అవుతుంది. అయితే బీఆర్ఎస్ శ్రేణులు దీనిని "మర్యాదపూర్వక భేటీ"గా అభివర్ణిస్తున్నప్పటికీ రాజకీయాల్లో 'అకస్మాత్తు మర్యాదలు' ఉండవనేది జగమెరిగిన సత్యం. మరోవైపు తెలంగాణలో పాగా వేయాలని చూస్తున్న భారతీయ జనతా పార్టీకి మల్లారెడ్డి వంటి 'మాస్' ఇమేజ్ ఉన్న నేతలు అవసరం. ఆర్థిక వనరులు, విద్యాసంస్థల నెట్‌వర్క్ ఉన్న మల్లారెడ్డి కుటుంబం బీజేపీలోకి వస్తే, అది పార్టీకి అదనపు బలాన్ని ఇస్తుంది.

# 100 కోట్ల తేడా.. ఎన్నికల వేళ టీవీకే విజయ్ కి షాక్



చెన్నై, ఏప్రిల్ 21, (న్యూస్ పల్స్) క్షేత్రస్థాయిలో పార్టీ నిర్మాణం లేదు. బలమైన సోషల్ మీడియా విభాగం లేదు. మీడియా మేనేజ్మెంట్ తెలియడం లేదు. ఏం మాట్లాడుతున్నారో అర్థం కావడం లేదు. చివరికి పార్టీలోని నాయకులే అధినాయకుడి మీద విమర్శలు చేస్తున్నారు. ఫలితంగా ప్రజల్లో నమ్మకం పోతోంది. అధికారం కాదు కదా.. కనీసం గౌరవప్రదమైన సీట్లు గెలుచుకుంటే చాలు అనే స్థాయికి పార్టీ పరిస్థితి జరిగింది. తమిళనాడులో త్వరలో ఎన్నికలు జరగబోతున్నాయి. ఈ నేపథ్యంలో అక్కడ అధికారం కోసం డీఎంకే, అన్నా డీఎంకే తీవ్రంగా పోటీ పడుతున్నాయి. మధ్యలో టీవీకే పార్టీ కూడా వచ్చి చేరింది. దీనివల్ల తమిళనాడు రాజకీయాల్లో ఏం జరుగుతుందనేది అర్థం కాని పరిస్థితి ఏర్పడింది. విజయ్ పార్టీ పెట్టిన తొలి రోజుల్లో పరిస్థితి బాగానే ఉండేది. కానీ ఎప్పుడైతే ఆయన భార్య, విజయ్ మీద విమర్శ చేయడం మొదలుపెట్టిందో అప్పుడే వ్యవహారం తేడాగా మారింది. అంతకుముందు ఓ సభలో కార్యకర్తలు చనిపోయారు. ఆ తర్వాత ఆయన నటించిన జన నాయకుడు అనే సినిమా విడుదలకు నోచుకోవడం లేదు. ఏకంగా సుప్రీంకోర్టు దాకా వెళ్ళినప్పటికీ అనుకూలంగా తీర్పు రావడం లేదు. ఇన్ని అవరోధాల మధ్య విజయ్ వ్యవహరిస్తున్న తీరు విచిత్రంగా ఉంది. ఎన్నికలు జరగబోతున్న నేపథ్యంలో టీవీ కే విజయ్ కి మద్రాస్ హైకోర్టు నోటీసులు ఇచ్చింది. ఆయన ప్రకటించిన అఫిడవిట్ లో అవకతవకలు ఉన్నాయని ఆయనకు వ్యతిరేకంగా పిటిషన్ దాకలైంది. దీనిపై వివరణ ఇవ్వాలని హైకోర్టు నోటులు జారీ చేసింది. ఇదే క్రమంలో ఎలక్షన్ కమిషన్, ఆదాయపు పన్ను శాఖలకు కూడా నోటీసులు జారీ చేసింది. విజయ్ ఎన్నికల వివరాలు పరస్పరమైన విరుద్ధ విషయాలు ఉన్నాయి. తిరుచి తూర్పు నియోజకవర్గం లో పోటీ చేస్తున్న క్రమంలో విజయ్ తన చరాస్తులను 224 కోట్లుగా చూపించాడు. పెరంబుర్ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న విజయ్ తన చరాస్తులను 105 కోట్లుగా చూపించాడు. ఆస్తుల వెల్లాడిలో 100 కోట్లు తేడా ఉండడాన్ని విగ్నేష్ అనే వ్యక్తి ప్రధానంగా ప్రస్తావించాడు. అతడు ఏకంగా హైకోర్టు దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లాడు. ఎన్నికల అఫిడవిట్ లను మొత్తం కోర్టు దృష్టికి విగ్నేష్ తీసుకెళ్లాడు. దీంతో అతడు సమర్పించిన వివరాలను మద్రాస్ హైకోర్టు క్షుణ్ణంగా పరిశీలించింది. అఫిడవిట్ లో ఇన్ని విరుద్ధ అంశాలు ఎలా ఉంటాయని విజయ్ ని ప్రశ్నించింది. మరి దీనిపై విజయ్ ఎలాంటి సమాధానం చెప్తారో చూడాల్సి ఉంది.

# కాంగ్రెస్ కంచుకోటలకు బీటలు

చెన్నై, ఏప్రిల్ 21, (న్యూస్ పల్స్) దాదాపు 50 ఏళ్ల తర్వాత లోక్‌సభ సీట్లు పెంచేందుకు కేంద్రంలోని ఎన్డీఏ ప్రభుత్వం ఓ ప్రయత్నం చేసింది. ప్రస్తుతం ఉన్న 543 సీట్లు 1977లో కాంగ్రెస్ ప్రభుత్వం చేసినవే. తాజాగా 130వ రాజ్యాంగ సవరణ ద్వారా లోక్‌సభ స్థానాలు 816కు పెంచడంతోపాటు మహిళలకు 33 శాతం రిజర్వేషన్ ఇవ్వాలని కేబినెట్ నిర్ణయించింది. ఈమేరకు పార్లమెంటు ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి రాజ్యాంగ సవరణ బిల్లు పెట్టింది. అయితే ఈ బిల్లే కాంగ్రెస్‌ను భయపెట్టింది. ఈ బిల్లు ఆమోదం పొందితే కాంగ్రెస్ భవిష్యత్ ప్రశ్నార్థకమవుతుంది. ఉనికే లేకుండా పోతుంది. అందుకే కాంగ్రెస్ విపక్షాలను ఏకం చేసి బిల్లును వ్యతిరేకించడంలో విజయవంతమైంది. కాంగ్రెస్ 50 ఏళ్ల పాలనలో తమ అనుకూలంగా సీట్లను ఒకటిగా, వ్యతిరేక సీట్లలో ఓటర్లను విభజించి అనుకూల నియోజకవర్గాల్లో కలపడం వంటివి చేసింది. తెలంగాణలో 2008?09 పునర్విభజనలో హైదరాబాద్ హిందూ ఓటర్లను ముస్లిం బలమైన పాత్‌బస్తీ ప్రాంతాలతో కలిపి బీఆర్ఎస్, బీజేపీ ఓట్లు చీలేలా చేశారు. 90 కి.మీ. దూరంలోని తాండూర్‌ను హైదరాబాద్ లోక్‌సభ సీటుకు చేర్చి ముస్లిం ఓట్లు బలోపేతం చేశారు. పశ్చిమ బెంగాల్, కేరళలో ముస్లిం, క్రిస్టియన్ ప్రాంతాల సీట్లు పెంచి, హిందూ బలమైన దక్షిణ కేరళలో సీట్లు తగ్గించారు. శ్రీరంగంలో బ్రాహ్మణులు గెలవకుండా విభజనలు చేశారని విమర్శలు వచ్చాయి. కేంద్రం మూడు బిల్లులు ప్రవేశపెట్టింది. డీలిమిటేషన్ బిల్లు?2026, మహిళా రిజర్వేషన్, కేంద్రపాలిత ప్రాంతాల సీట్ల పెంపు. లోక్‌సభ సీట్లు 50 శాతం పెంచి 816?850కి, రాష్ట్రాలకు 815, యూటీలకు 35 సీట్లు కేటాయించాలని ప్రతిపాదన. జూన్‌లో డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటు, 84వ సవరణను సవరించి 2011 డేటాతో ముందుకు సాగాలని భావించింది. ఉత్తరప్రదేశ్‌కు 120 సీట్లు, తెలంగాణకు 25, ఏపీకు 38 సీట్లు పెరిగే అవకాశం. షెడ్యూల్డ్ కులాలు, తెగలకు సీట్లు పెరుగుతాయని కేంద్రం చెబుతోంది. తెలంగాణ, తమిళనాడు సీఎంలు దక్షిణ రాష్ట్రాల సమతౌల్యం దెబ్బతింటుందని వ్యతిరేకత వ్యక్తం చేశారు. ఎంపీ సీట్ల మార్పు ఎమ్మెల్యే సీట్లను కూడా ప్రభావితం చేస్తుంది. ఉత్తర రాష్ట్రాల జనాభా ఆధారంగా సీట్లు పెరిగి దక్షిణానికి నష్టం అవుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.

ఇండియా కూటమి, మల్లికార్జున్ ఖర్గే దీన్ని రాజ్యాంగ విరుద్ధ కుట్రగా, బీజేపీ హైజాక్ ప్రయత్నంగా విమర్శిస్తోంది. కేసీ వేణుగోపాల్ బిల్లును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ ఇది జన హితమని, కాంగ్రెస్ గతంలో జనాభా ఆధారం మర్చినట్టు ఆరోపిస్తోంది. ఈ పునర్విభజన దేశ రాజకీయ ముఖచిత్రాన్ని మార్చనుంది. కాంగ్రెస్ తన 'కంచుకోటలు' కుప్పకూలుతాయని భయపడుతోంది. బీజేపీ మతపరమైన పోలరైజేషన్‌కు అనుకూలంగా మారవచ్చని ఆరోపణలు ఉన్నాయి. భవిష్యత్ ఎన్నికల్లో పార్టీల బలాలు పూర్తిగా మారే అవకాశం ఉంది.

## వ్యక్తిగత దూషణల్లో నేతలు....

## ఇద్దరూ... ఇద్దరే

హైదరాబాద్, ఏప్రిల్ 21 దేశంలో మిగతా రాష్ట్రాలు వేరు.. తెలంగాణ వేరు. తెలంగాణ ఉత్తి పుణ్యానికి రాలేదు. బలిదానాల మీద.. ఆత్మ త్యాగాల మీద వచ్చింది. ఆశయాల సాధన మీద ఏర్పడింది.

అందుకే తెలంగాణ అంటే ఒక పౌరుషం.. తెలంగాణ అంటే బలమైన ఆశయం. తెలంగాణ అంటే పిడికిలి బిగించిన నినాదం. సబ్బండవర్ణాలు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు, నిరసనలు, మిలియన్ మార్చ్ లు, వంటా వార్పులు చేస్తేనే తెలంగాణ ఏర్పడింది. అతడు తెలంగాణలో నాయకులు మాట్లాడుతున్న మాటలు చూస్తే జాలి కలుగుతుంది. తెలంగాణలో మర్యాదలు ఎక్కువ గా ఉంటాయి. వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగితే తిట్టే తిట్లు కూడా అదే స్థాయిలో ఉంటాయి. ఉద్యమాన్ని శంకించిన వారికి.. తెలంగాణ ప్రజల నుంచి ఎటువంటి తిట్లు ఎదురయ్యాయో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అటువంటి సామాజిక ఐక్యత తెలంగాణ ప్రజల్లో నిండి ఉంది కాబట్టి స్వరాష్ట్ర సాధన సాధ్యమైంది. అంతటి గొప్ప విద్వత్తు ఉన్న తెలంగాణ రాష్ట్రంలో రాజకీయ నాయకులు మాట్లాడుతున్న మాటలు బాధ కలిగిస్తున్నాయి. ఇందుకేనా తెలంగాణ తెచ్చుకున్నది అనే ఆవేదనను వ్యక్తం చేస్తున్నాయిరాజకీయ నాయకులు అధికారం కోసం మాత్రమే పాకులాడుతారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి అనేది వట్టి మాటలు మాత్రమే. ఏదో రాజకీయ ప్రాపకం కోసం అభివృద్ధి చేసినట్టు.. సంక్షేమానికి పాటుపడినట్టు కలరింగ్ ఇస్తుంటారు. లేకపోతే 2014లో మిగులు బడ్జెట్ తో తెలంగాణ ఏర్పడింది. కెసిఆర్ దిగిపోయే నాటికి రెవెన్యూ లోటుకు దిగజారింది. రేవంత్ పరిపాలనలో కూడా అదే సన్నివేశం కొనసాగుతోంది.. పదవి విరమణ చేసిన ఉద్యోగులకు కనీసం రిటైర్మెంట్ బెనిఫిషరీస్ చెల్లించడంలో ప్రభుత్వం విఫలమవుతోంది. దీనిని బట్టి తెలంగాణ ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.. త్యాగాల మీద ఏర్పడిన తెలంగాణ ఇలా కావడానికి ముమ్మాటికి రాజకీయ నాయకులు కారణం. అధికారకాంక్ష.. స్వార్థం.. భారీగా వెనకేసుకోవడం వంటి వాటి వల్ల తెలంగాణ సంపద మొత్తం రాజకీయ నాయకుల జేబుల్లోకి చేరిపోయింది. మద్యం అమ్మకాలు గనుక లేకుంటే తెలంగాణలో ఉద్యోగులకు వేతనాలు ఇచ్చే పరిస్థితి కూడా లేదు. నిష్టూరంగా ఉన్నప్పటికీ ఇదే కఠిన నిజం. రాజకీయ నాయకుల వ్యవహార శైలి వల్ల తెలంగాణ పరువు పోతోంది అని చెప్పుకున్నాం కదా.. అది మరోసారి నిరూపితమైంది.. జగిత్యాల సభలో కేసీఆర్ కాంగ్రెస్ నాయకులను ఉద్దేశించి ఏం బీమారి వచ్చింది? ఏ మాయ రోగం? లాగులు ఇడ్చి కొట్టాలే.. నన్ను ఏం చేస్తావ్ నా కొడకా.. ఇటువంటి మాటలు మాట్లాడారు. వాస్తవానికి కెసిఆర్ నుంచి ఇంతకంటే గొప్పగా తెలంగాణ సమాజం ఆశించదు. కఠినంగా ఉన్నప్పటికీ ఇదే నిజం. కాకపోతే కెసిఆర్ గత సంభాషణలు ఉంటే ఆయన నోటి నుంచి వచ్చిన ఆణిముత్యాలు ఎంత గొప్పగా ఉన్నాయో అర్థం అవుతుంది. రేవంత్ రెడ్డి కూడా ఇందులో తక్కువ తినలేదు. భూపాలపల్లి జిల్లాలో జరిగిన బహిరంగ సభలో జీవన్ రెడ్డిని గట్టిగానే తిట్టారు. కాంగ్రెస్ పార్టీ ఏం చేసింది.. జీవన్ రెడ్డి ఎందుకు మోసం చేశాడు.. అనే అంశాలపై రేవంత్ లోతుగానే మాట్లాడారు. కొన్ని సందర్భాలలో రేవంత్ రెడ్డి అదుపుతప్పారు. ఇక కెసిఆర్ ను కూడా అదే స్థాయిలో విమర్శించారు. కర్కోటకుడు అని సంబోధించారు. పాపాత్ముడు అంటూ మండిపడ్డారు.. కెసిఆర్ లాంటి ద్రోహిని వదిలిపెట్టే సవాల్ లేదని శపథం చేశారు. అటు రేవంత్ రెడ్డి, ఇటు కెసిఆర్ సీనియర్ నాయకులు. తిట్టుకుంటూనే రాజకీయమంటే అంతకు మించిన మూర్ఖత్వం ఉండదు. వ్యక్తిగత కోపాలు ఉంటే నేరుగా తేల్చుకోవాలి. అలాకాకుండా జనాన్ని ప్రభావితం చేసే విధంగా మాట్లాడటం ఎందుకు. రాజకీయాలు అంటే వ్యక్తిగత కక్షలకు వేదికలు కావు కదా.. విధానాలపరంగా నేతలను విమర్శించాలి.

ఏవైనా తప్పులు చేస్తే ఎండగట్టాలి. అక్రమాలకు పాల్పడితే న్యాయస్థానాలకు ఈడ్చాలి. అలా కాకుండా ఇలా తిట్టుకోవడం.. వ్యక్తిగత దూషణలకు పాల్పడటం ఎటువంటి రాజకీయాలకు నిదర్శనమో కెసిఆర్, రేవంత్ రెడ్డి చెప్పాలి. ఇటువంటి రాజకీయాల కోసం కాదు తెలంగాణ తెచ్చుకుంది.

### జాతీయ సివిల్ సర్వీసుల దినోత్సవం

### సివిల్ సర్వేంట్లకు సీఎం రేవంత్ శుభాకాంక్షలు

హైదరాబాద్ జాతీయ సివిల్ సర్వీసుల దినోత్సవం సందర్భంగా ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి దేశానికి అంకితభావంతో, చిత్తశుద్ధితో సేవలందిస్తున్న సివిల్ సర్వెంట్లందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. నిజాయితీ, క్రమశిక్షణ, ప్రజాసేవ పట్ల అచంచల నిబద్ధతతో వారు నిర్వర్తిస్తున్న బాధ్యతలు దేశ అభివృద్ధి, పురోగతికి దృఢమైన పునాదిగా నిలుస్తాయని పేర్కొన్నారు. ప్రజల సంక్షేమం కోసం విధానాల రూపకల్పన, అమలులో సివిల్ సర్వెంట్లు పోషిస్తున్న కీలక పాత్రను కొనియాడుతూ, వారి నిరంతర సేవ సమాజానికి స్ఫూర్తిదాయకమని ముఖ్యమంత్రి అభినందించారు.

# రేవంత్‌రెడ్డికి గవర్నర్ మద్దతు ఎంత

హైదరాబాద్, ఏప్రిల్ 21, తెలంగాణ మంత్రి అజరుద్దీన్ కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగంలోకి దిగారు. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన అజారుద్దీన్ ఈ నెల 30 లోగా ఏదైనా చట్టసభలో సభ్యుడిగా ఎన్నిక కావాల్సివుంది. అలాకాని పక్షంలో ఆయన మంత్రి పదవి నుంచి తప్పుకోవాల్సివుంటుంది. దీంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదివారం ఆకస్మికంగా గవర్నర్ శివప్రతాప్ శుక్లాను కలిశారు. మంత్రి అజారుద్దీన్ తోపాటు ప్రొఫెసర్ కోదండరామ్ ను ఎమ్మెల్సీగా నామినేట్ చేసిన ఫైల్ ను ఆమోదించాలని కోరారు. ప్రధానంగా మంత్రి అజారుద్దీన్ ను నామినేట్ చేసే అంశంపైనే సీఎం దృష్టిపెట్టారని చెబుతున్నారు.సాధారణంగా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీల నియామకంపై రాష్ట్ర ప్రభుత్వ సిఫార్సులను గవర్నర్ లు యథాతథంగా ఆమోదిస్తారు. కానీ, తెలంగాణలో రాజకీయ పరిస్థితుల కారణంగా ఇద్దరు ఎమ్మెల్సీల నియామకం పెండింగ్ లో పడిపోయినట్లు చెబుతున్నారు. మంత్రి అజారుద్దీన్ ను ఎమ్మెల్సీగా నామినేట్ చేస్తూ గత ఏడాది అక్టోబరు 28న తెలంగాణ మంత్రి మండలి తీర్మానం చేసింది. ఈ తీర్మానం ఆమోదించాల్సిందిగా గవర్నర్ కు సిఫార్సు చేసింది. ఇక ఆ నెల 31న అజారుద్దీన్ మంత్రిగా ప్రమాణం చేశారు. ప్రభుత్వం సిఫార్సు చేయడంతో అజారుద్దీన్ మంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అయితే ప్రభుత్వ సిఫార్సులను గవర్నర్ ఇంతవరకు ఆమోదించలేదు. అజారుద్దీన్ మంత్రిగా ఉన్న సమయంలో గవర్నర్ జిష్ణుదేవ్ ఉండగా, తర్వాత ఆయన బదిలీ అయ్యారు. కొత్త గవర్నర్ గా శివప్రతాప్ శుక్లా వచ్చారు. ఈ కారణంగా ఎమ్మెల్సీలుగా అజారుద్దీన్, కోదండరాం నియామకం పెండింగులో ఉండిపోయినట్లు చెబుతున్నారు. అయితే ప్రొఫెసర్ కోదండరాంకు సంబంధించి న్యాయవివాదం ఉండటంతోనే గవర్నర్ ఏ నిర్ణయం తీసుకోలేక పోతున్నారని ప్రచారం జరుగుతోంది. దీంతో అజారుద్దీన్ పేరును సైతం ఆమోదిస్తారా? లేదా? అనే ఉత్కంఠ నెలకొంది. మరో పది రోజుల్లో గవర్నర్ ఆమోదం లభించకపోతే అజారుద్దీన్ మంత్రి పదవి నుంచి తప్పుకోవాల్సివుంటుందని నిపుణులు చెబుతున్నారు. అదే జరిగితే ఈ పరిణామం రాజకీయంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి గట్టి దెబ్బగా వ్యాఖ్యానిస్తున్నారు. దీంతో ముందుజాగ్రత్త చర్యగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గవర్నర్ శివప్రతాప్ శుక్లాతో ప్రత్యేకంగా భేటీ అయ్యారు. అయితే గవర్నర్ నిర్ణయమేంటో మాత్రం తెలియలేదు. దీంతో అజ్జూభాయ్ మంత్రి పదవిపై తీవ్ర ఉత్కంఠ కొనసాగుతోంది.
గవర్నర్ కోటాలో శాసన మండలికి పంపించాలని సీఎం రేవంత్ రెడ్డి పట్టుబడుతున్న వారిలో ప్రొఫెసర్ కోదండరాం.. సహా.. ప్రస్తుతం మంత్రిగా ఉన్న అజారుద్దీన్ ఉన్నారు. వీరిలో అజారుద్దీన్ పరిస్థితి అత్యంత ముఖ్యంగా మారింది. ఆయన ఇప్పటికే ఆరు మాసాలుగా మంత్రిగా ఉన్నారు. కానీ, ఏ సభలోనూ ఆయన ప్రాతినిధ్యం లేదు. ఈ నెల 30 లోటా అంటే.. కేవలం 11 రోజుల్లోనే ఆయనను మండలికి సిఫార్సు చేయాల్సి ఉంది. అలా చేయకపోతే.. మంత్రిపదవిని సైతం ఆయన కోల్పోవడం ఖాయం. ఇక, కోదండరాంను ఇప్పటికే గతంలో గవర్నర్ కోటా కింద సిఫార్సు చేసినా.. అది ఫలించలేదు. ఉద్యమ నాయకుడిగా పేరుతెచ్చుకున్న కోదండరాంను సభకు పంపించడం ద్వారా.. రాజకీయ మైలేజీ ఉంటుందని రేవంత్ ఆశలు పెట్టుకున్నారు. ఈ ఇద్దరిని గవర్నర్ కోటాలోనే మండలికి పంపించాలని భావిస్తున్నారు. ప్రస్తుతం కేంద్రం ఆగ్రహంతో ఉన్న నేపథ్యంలో.. కేంద్రం చెప్పుచేతల్లోనే గవర్నర్‌లు పనిచేస్తున్న కారణంగా.. రేవంత్ ఆశలు ఫలిస్తాయా? అనేది ప్రశ్న. మరి ఏం జరుగుతుందో చూడాలి.

# 3 బీహెచ్‌కే కంప్లల్సరీ అంటున్న హైదరాబాదీలు..

హైదరాబాద్, ఏప్రిల్ 21,హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇప్పుడు మునుపెన్నడూ లేని విధంగా కొత్త పుంతలు తొక్కుతోంది. ఒకప్పుడు 'సొంత ఇల్లు' అంటే 2 బీహెచ్‌కే అనేది మధ్య తరగతి కలగా ఉండేది, కానీ ఇప్పుడు ఆ ఆలోచనా ధోరణిలో స్పష్టమైన మార్పు వచ్చింది. కేవలం తల దాచుకోవడానికే కాకుండా, ఇంటిని ఒక ఆఫీసుగా, వినోద కేంద్రంగా మార్చుకోవాలనే తపన హైదరాబాద్ వాసుల్లో స్పష్టంగా కనిపిస్తోంది. 4బీహెచ్‌కే లే హాట్ కేకులు! హైదరాబాద్ మహానగరం ఇప్పుడు కేవలం ఐటీ హబ్‌గానే కాదు.., లగ్జరీ రియల్ ఎస్టేట్ రాజధానిగా కూడా అవతరిస్తోంది. గతంలో ఇల్లు అంటే కేవలం బెడ్రూంలు, హాల్ మాత్రమే అనుకునే వారు, కానీ కొవిడ్ తర్వాత మారిన జీవనశైలి ప్రజల ప్రాధాన్యతలను పూర్తిగా మార్చేసింది. నేడు కొనుగోలుదారులు చిన్న ఇళ్ల కంటే విశాలమైన 3బీహెచ్‌కే లేదంటే 4బీహెచ్‌కే ఫ్లాట్ల వైపునకే మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా కోకాపేట నుంచి తెల్లాపూర్ వరకు ఆకాశహర్మ్యాలు వెలుస్తూ, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ముఖచిత్రాన్ని మార్చేస్తున్నాయి. హైదరాబాద్‌లో ఈ మార్పు రావడానికి ప్రధాన కారణం 'వర్క్ ఫ్రమ్ హోమ్' లేదా 'హైబ్రిడ్ వర్కింగ్' మోడల్. సాఫ్ట్‌వేర్ ఇంజినీర్లు, కార్పొరేట్ ఉద్యోగులు రోజుకు కనీసం 8 నుంచి10 గంటలు ఇంటి నుంచే పని చేయాల్సి వస్తోంది. దీంతో బెడ్రూమ్‌లో కూర్చొని పని చేయడం కంటే, ఏకాంతంగా ఉండే ఒక ప్రత్యేకమైన ఆఫీస్ గది అవసరమని భావిస్తున్నారు. అందుకే 2బీహెచ్‌కే లో సరిపెట్టుకోకుండా, అదనంగా ఒక గది ఉండేలా 3బీహెచ్‌కే లేదా 4బీహెచ్‌కే కావాలని కోరుకుంటున్నారు. ఆ నాలుగో గదిని ఆఫీసుగానో, లైబ్రరీగానో లేదా కిడ్స్ ప్లే ఏరియాగానో వాడుకుంటున్నారు. హైదరాబాద్ నగరంలోని పడమర (భాగం ఇప్పుడు లగ్జరీ నిర్మాణాలకు చిరునామాగా మారింది. కోకాపేట, నార్సింగి, తెల్లాపూర్, గండిపేట వంటి ప్రాంతాల్లో చదరపు అడుగు ధర ?9,000 నుంచి ?15,000 వరకు ఉన్నప్పటికీ, డిమాండ్ ఏమాత్రం తగ్గడం లేదు. కోకాపేటలో వెలుస్తున్న నియోపోలిస్ వంటి అత్యాధునిక లేఅవుట్లు అంతర్జాతీయ స్థాయి మౌలిక వసతులను కల్పిస్తున్నాయి. గేటెడ్ కమ్యూనిటీల్లో క్లబ్ హౌస్‌లు, ఒలింపిక్ సైజ్ స్విమ్మింగ్ పూల్స్, విశాలమైన బాల్కనీలు, గ్రీన్ జోన్స్ ఉండడం సంపన్న వర్గాలను, సీనియర్ ఐటీ ప్రొఫెషనల్స్‌ను విపరీతంగా ఆకర్షిస్తోంది. ప్రజలు ఇల్లు కొనేటప్పుడు కేవలం ప్రస్తుత అవసరాలనే కాకుండా, రాబోయే 10-15 ఏళ్ల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుంటున్నారు. ఉమ్మడి కుటుంబాల సంస్కృతి మళ్లీ కొంత మేర పెరుగుతుండడం లేదా తల్లిదండ్రులు, అతిథులు వచ్చినప్పుడు ఇబ్బంది లేకుండా ఉండాలని పెద్ద ఇళ్లకే ప్రాధాన్యత ఇస్తున్నారు. చిన్న ఇళ్ల కంటే పెద్ద లగ్జరీ ఇళ్లకు భవిష్యత్తులో రీసేల్ వాల్యూ ఎక్కువగా ఉంటుందని పెట్టుబడిదారులు నము ్మతున్నారు. రియల్ ఎస్టేట్ నిపుణుల అంచనా ప్రకారం, 2026 చివరి నాటికి హైదరాబాద్‌లో అమ్ముడయ్యే మొత్తం ఫ్లాట్లలో 60 శాతానికి పైగా 3బీహెచ్‌కే , అంతకంటే పెద్దవే ఉండే అవకాశం ఉంది. ఇది హైదరాబాద్‌ను ముంబై, బెంగళూరు వంటి నగరాల కంటే ఖరీదైన మార్కెట్‌గా మారుస్తోంది. కేవలం మధ్యతరగతి మార్కెట్ నుండి 'ప్రీమియం మార్కెట్' వైపు హైదరాబాద్ అడుగులు వేస్తోంది. ఈ లగ్జరీ ట్రెండ్ నగర ప్రతిష్టను పెంచుతున్నప్పటికీ, సామాన్యుడికి మాత్రం గగణం అవుతోంది. భూముల ధరలు పెరగడంతో బిల్డర్లు కూడా చిన్న ఇళ్ల కంటే లాభాలు ఎక్కువగా వచ్చే పెద్ద ప్రాజెక్టులకే మొగ్గు చూపుతున్నారు. ఫలితంగా ?50-60 లక్షల బడ్జెట్‌లో ఇల్లు దొరకడం అనేది ఇప్పుడు హైదరాబాద్‌లో అసాధ్యంగా మారిపోయింది. ఏదేమైనా, హైదరాబాద్ రియల్ ఎస్టేట్ ఇప్పుడు తనకంటూ ఒక ప్రత్యేకమైన బ్రాండ్ ఇమేజ్‌ను సంపాదించుకుంది.

# తెలంగాణలో పెరగనున్న భూముల ధరలు

హైదరాబాద్, ఏప్రిల్ 21, తెలంగాణలో భూముల మార్కెట్ విలువలను సవరించేందుకు రేవంత్ సర్కార్ రెడీ అయింది. వ్యవసాయ భూముల విలువ గరిష్ఠంగా 300 శాతం పెరగనుండగా.. ఓఆర్ఆర్ పరిసరాల్లోని ప్లాట్ల రేట్లు మూడింతలు కానున్నట్లు తెలిసింది. అపార్ట్‌మెంట్ ఫ్లాట్ల ధరలను స్వల్పంగా పెంచి.. కమర్షియల్ స్పేస్ రేట్లను మాత్రం తగ్గించాలని ప్రతిపాదించారు. రిసోర్స్ మొబిలైజేషన్ కేబినెట్ సబ్ కమిటీ ఆమోదం అనంతరం ఈ కొత్త ధరలు అమల్లోకి రానున్నాయి. దీనివల్ల ప్రభుత్వానికి ఆదాయం పెరగడమే కాకుండా రియల్ రంగంలో పారదర్శకత రానుంది.తెలంగాణలో రియల్ ఎస్టేట్ రంగానికి ఊపునిచ్చేలా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకునేందుకు రెడీ అయింది. రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ భూములు, నివాస స్థలాల మార్కెట్ విలువను భారీగా పెంచేందుకు రేవంత్ సర్కార్ కసరత్తు చేస్తోంది. వచ్చే నెలలో లేదా జూన్ నుంచి ఈ పెరిగిన ధరలు అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత భూముల విలువను సవరించడం ఇదే తొలిసారి కావడంతో రియల్ ఎస్టేట్ రంగంలో ఈ అంశం హాట్ టాపిక్‌గా మారింది.ప్రభుత్వ ప్రతిపాదనల ప్రకారం.. వ్యవసాయ భూముల మార్కెట్ విలువ గరిష్ఠంగా రెండు నుంచి మూడు రెట్లు పెరగనుంది. ప్రస్తుతం ఎకరాకు రూ. 6 లక్షలుగా ఉన్న విలువ రూ. 12 లక్షల నుంచి రూ. 18 లక్షల వరకు పెరిగే అవకాశం ఉంది. ముఖ్యంగా నగర శివార్లలోని కోర్ అర్బన్ ప్రాంతాల్లో మార్కెట్ విలువ బహిరంగ మార్కెట్ రేట్ల కంటే చాలా తక్కువగా ఉంది. కొన్ని ప్రాంతాల్లో ఎకరా విలువ ప్రభుత్వ లెక్కల్లో రూ. 20 లక్షలు ఉంటే.. బయట రూ. 10 కోట్ల నుంచి రూ. 20 కోట్లు పలుకుతోంది. ఇలాంటి చోట్ల మార్కెట్ విలువను ఏకంగా 300 శాతానికి పైగా పెంచి అసమానతలను తగ్గించాలని సర్కార్ భావిస్తోంది.ఔటర్ రింగ్ రోడ్ పరిసర ప్రాంతాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రీజినల్ రింగ్ రోడ్, ఫ్యూచర్ సిటీ వంటి ప్రాజెక్టుల వల్ల ఈ ప్రాంతాల్లో భూములకు డిమాండ్ విపరీతంగా పెరిగింది. దీనికి అనుగుణంగానే ఇక్కడి ఓపెన్ ప్లాట్లు, నివాస స్థలాల ధరలను 2 నుంచి 3 రెట్లు పెంచనున్నారు.

అలాగే అపార్ట్‌మెంట్లలోని ఫ్లాట్ల విలువను కూడా స్వల్పంగా పెంచనున్నారు. ప్రస్తుతం ఎస్ఎఫ్‌టీకి రూ. 2,200 ఉన్న ధరను రూ. 2,800 కు పెంచే అవకాశం ఉంది. ఈ నిర్ణయంతో రిజిస్ట్రేషన్ ఖర్చులు పెరిగినప్పటికీ.. బ్లాక్ మనీ లావాదేవీలు తగ్గి పారదర్శకత పెరుగుతుందని అధికారులు భావిస్తున్నారు.నివాస స్థలాల రేట్లు పెరుగుతున్నా, వాణిజ్య స్థలాల విషయంలో ప్రభుత్వం ఊరటనిచ్చే నిర్ణయం తీసుకుంది. ప్రస్తుతం మార్కెట్ రేట్ల కంటే ఎక్కువగా ఉన్న కొన్ని ప్రాంతాల్లో కమర్షియల్ స్పేస్ విలువను తగ్గించాలని ప్రతిపాదించారు. ఎస్ఎఫ్‌టీకి రూ. 7 వేలు ఉన్న విలువను రూ. 6,500 కి తగ్గించే అవకాశం ఉంది. దీనివల్ల కొత్త కంపెనీలు, పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చేందుకు ఆసక్తి చూపుతాయని తద్వారా ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని ప్రభుత్వం అంచనా వేస్తోంది. కేబినెట్ సబ్ కమిటీ అధ్యయనం తర్వాత దీనిపై అధికారిక ప్రకటన వెలువడనుంది.

# కాంగ్రెస్ సీఎం.. ఎన్డీఏ నేతలతో స్నేహం

హైదరాబాద్, ఏప్రిల్ 21,జాతీయ రాజకీయాల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెంటర్ ఆఫ్ ద అట్రాక్షన్ గా నిలుస్తున్నారు. ఎన్డీఏ నేతలతో ఆయన నెరుపుతున్న స్నేహం జాతీయ మీడియాను విశేషంగా ఆకర్షిస్తోంది. ప్రధానంగా కేంద్రం తీసుకువచ్చిన డీలిమిటేషన్ బిల్లుపై తొలి నుంచి తీవ్ర వ్యతిరేక స్వరం వినిపించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇతర దక్షిణాది సీఎంలను కార్యోన్ముఖులు చేశారని అంటున్నారు. దీంతో అటు కాంగ్రెస్ పార్టీలో ఒక్కసారిగా రేవంత్ రెడ్డికి ప్రాధాన్యం పెరిగింది. ఇలాంటి మయంలో ఆయన ఎన్డీఏ నేతల విందు భేటీకి హాజరై తనదైన రాజకీయాన్ని ఆవిష్కరించారనే చర్చకు కేంద్ర బిందువుగా నిలుస్తున్నారు. ప్రస్తుతం జాతీయ రాజకీయ పరిణామాలు గమనిస్తే అధికార ఎన్డీఏ కూటమి, విపక్ష ఇండియా కూటమికి మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనే పరిస్థితులు ఉన్నాయి. కానీ, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి ఢిల్లీలో ఎన్డీఏ కూటమి నేతలు నిర్వహించిన బ్రేక్ ఫాస్ట్ భేటీకి హాజరుకావడం తీవ్ర చర్చనీయాంశంగా మారిందని అంటున్నారు. మహిళా బిల్లు ఓడిపోయిన కారణంగా అటు బీజేపీ పెద్దలు, ఇటు కాంగ్రెస్ నేతలు తదుపరి వ్యూహంపై సమాలోచనలు చేస్తున్న సమయంలో కాంగ్రెస్ ముఖ్యమంత్రి ఎన్డీఏ ఎంపీలు, ఇతర నేతలతో సరదాగా గడపడమే హాట్ టాపిక్ అవుతోంది. పార్లమెంటు ప్రత్యేక సమావేశాల కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండు రోజులుగా ఢిల్లీలోనే ఉన్నారు. శుక్రవారం మహిళా బిల్లుపై ఓటింగ్ నిర్వహించిన కారణంగా ఆయన దేశ రాజధానిలో ఉండి విపక్షాన్ని సంఘటితం చేయడంపైనే దృష్టి పెట్టారు. ఇక కేంద్ర ప్రభుత్వాన్ని ఓడించి తమ మాట నెగ్గించుకున్నామని సంబరాలు చేసుకున్నారు. ఈ పరిస్థితుల్లో ఆయన శనివారం ఉదయం ఏపీకి చెందిన కేంద్ర మంత్రి భూపతిరాజు శ్రీనివాసవర్మ ఇంటికి వెళ్లడం ప్రాధాన్యం సంతరించుకుంది ఎంపీలకు కేంద్ర మంత్రి విందు ఏర్పాటు చేయగా, ఈ కార్యక్రమానికి మంత్రులు రామ్మోహననాయుడు, కుమారస్వామి హాజరయ్యారు. అదేవిధంగా ఏపీకి చెందిన పలువురు టీడీపీ సీనియర్లు వెళ్లారు. దీంతో సీఎం రేవంత్ రెడ్డి కూడా వారిని కలిసేందుకు మంత్రి శ్రీనివాసవర్మ నివాసానికి వెళ్లారని అంటున్నారు. ఈ కార్యక్రమానికి తెలంగాణకు చెందిన బీజేపీ నేత లక్ష్మణ్ కూడా హాజరయ్యారు. అంతా కలిసి సరదాగా మాట్లాడుకున్నారు. రాజకీయానికి అతీతంగా జరిగిన ఈ కార్యక్రమానికి చెందిన ఫొటోలు వైరల్ అవుతున్నాయి. విభిన్న రాజకీయ వేదికల్లో ఉన్న ముఖ్య నేతలు ఒక చోట కలుసుకోవడం, సరదాగా నవ్వుతో మాట్లాడుకోవడం అరుదైన సంఘటనగా వ్యాఖ్యానిస్తున్నారు. సీఎం రేవంత్ ప్రత్యేక ఆకర్షణగా నిలవడమే కాకుండా జాతీయ స్థాయిలో ఆయన ప్రాధాన్యత పెరగడంతో ఈ కార్యక్రమం కూడా అందరి దృష్టిని ఆకర్షించిందని చెబుతున్నారు.

# ధనిక రాష్ట్రం.. పేద ప్రజలు

హైదరాబాద్, ఏప్రిల్ 21, తెలంగాణ రాష్ట్రం దేశంలో తలసరి ఆదాయం, జీడీపీ పెరుగుదల పరంగా అగ్రస్థానంలో నిలుస్తోంది. హైదరాబాద్ ప్రపంచ స్థాయి టెక్ హబ్‌గా, పరిశ్రమల నగరంగా పేరు తెచ్చుకుంటే రాష్ట్రం మొత్తంగా "ధనిక రాష్ట్రం"గా ప్రచారం కూడా బలమైంది. కానీ ఇటీవల వచ్చిన సమగ్ర సామాజిక?ఆర్థిక కుల సర్వే సమాచారం ఒక వేర్వేరు రాష్ట్రంలోని సంపద కొంత మంది కులాల, కుటుంబాల చేతుల్లోనే కేంద్రీకృతమై ఉందని తెలుస్తోంది. జనాభాలో 67% మంది పేదరికంలోనే మగ్గుతున్నారు. అంటే ధనిక రాష్ట్రం అంటే సంపద కొందరి చేతుల్లో మాత్రమే ఉండి, అధికారం?భూమి?అవకాశాలు కూడా వారి చేతిలోకి వెళ్లిన స్థితి.తలసరి ఆదాయం పరంగా తెలంగాణ దేశంలో మొదటి?రెండో స్థానంలో ఉండటం వాస్తవం. 2023?24 అంచనాల ప్రకారం రాష్ట్ర తలసరి ఆదాయం సుమారు రూ.3.5?3.8 లక్షల మధ్య ఉంది. కానీ ఈ సగటు పైన ఉండిపోతూ, ఉపాధి, ఆస్తులు, అప్పులు, విద్య, ఆరోగ్యం వంటి 42 సూచీల ఆధారంగా తయారు చేసిన సోషియో?ఎకనామిక్, ఎడ్యుకేషన్, ఎంప్లాయ్‌మెంట్, పొలిటికల్ అండ్ క్యాస్ట్ సర్వే?2024 ( ఉఉఉ?కఇ?2024) ప్రకారం రాష్ట్ర జనాభాలో 67 శాతం మంది ప్రజలు కనీస జీవన ప్రమాణం కూడా అందుకోలేని స్థితిలో ఉన్నారు. అంటే మొత్తం ధనం కొందరి కుటుంబాల కుటుంబాల్లో మాత్రమే ఒక చక్రంలా తిరుగుతూ, మిగతా భాగానికి హక్కు బాధ్యత స్టేటస్ లేకుండా పోయింది.ప్రభుత్వం 42 సూచీల ఆధారంగా కాంపోజిట్ బ్యాక్‌వర్డ్‌నెస్ ఇండెక్స్ (సీబీఐ) తయారు చేసింది. చదువు, ఉద్యోగం, ఆదాయం, ఆస్తులు, అప్పులు, రాజకీయ ప్రాతినిధ్యం, నివాస సౌకర్యాలు, విద్యుద్యుత్, తాగునీరు, ఆరోగ్య సేవలు వంటివాటిని స్కోర్‌లుగా మార్చారు. ఈ స్కోర్ 0?126 మధ్య ఉంటుంది. 0 నుంచి 81 లోప తీవ్ర పేదరికం, సామాజిక?ఆర్థికంగా బాహ్యంగా వెనుకబడిన స్థితి. 81 కంటే ఎక్కువ ఉంటే సాపేక్షంగా మెరుగైన, స్థిరపడిన స్థితి. సర్వేలో 242 కులాల్లో 135 కులాలు 0?81 శ్రేణిలో ఉన్నాయి. అంటే రాష్ట్రంలోని సగానికన్నా ఎక్కువ కులాలు దీర్ఘకాలిక పేదరిక చక్రంలో ఉన్నాయి. ఈ సీబీఐ స్కోర్‌లను కులం?ప్రాంతం?జెండర్ వారీగా విశ్లేషిస్తే, ఎవరికి ఎలా అవకాశాలు అందడం లేదో స్పష్టం అవుతుంది.షెడ్యూల్డ్ కాస్ట్(ఎస్సీ)లో 97 శాతం మంది రాష్ట్ర సగటు కన్నా తక్కువ స్థాయిలో ఉన్నారని సీబీఐ సూచిస్తోంది. వ్యవసాయ కూలీలు, దస్తూరీ పనులు, అస్థిర ఉద్యోగాలు, అప్పుల బరువు, విద్యలో ప్రవేశాల పరిమితి, గుడిసెల ప్రజానీకంగా ఉండడం వారిని పేదరిక చక్రంలో పట్టుకుని పెట్టాయి. ఈ కులాలకు చెందిన భూములు, ఆస్తులు చాలా తక్కువగా ఉండడం వారి స్థితిని మరింత గంభీరంగా మార్చింది. షెడ్యూల్డ్ ట్రైబ్స్(ఎస్టీ) 99 శాతం మంది రాష్ట్ర సగటు కంటే తక్కువ స్థాయిలో ఉన్నారు. అటవీ?పర్వత ప్రాంతాల్లో నివాసం, ప్రపంచానికి దూరం, ఆధునిక వనరులు?ఉద్యోగాలు అందకపోవడం వారి స్థితిని మరింత గంభీరంగా చేస్తున్నది. వారికి దగ్గరలో ఉన్న వనరులు కూడా సరైన విధంగా ప్రయోజనం చేకూరడం లేదు. ఇక బ్యాక్‌వర్డ్ క్లాసెస్(బీసీలు) 71 శాతం రాష్ట్ర సగటు కంటే తక్కువ స్థాయిలో ఉన్నారు. రాష్ట్ర జనాభాలో బీసీలు 56% మందిగా ఉండడం వల్ల వీరు కూడా "సింహభాగం" కన్నా ఎక్కువ వెనుకబడి ఉన్నారు.హైదరాబాద్ చూస్తే ఎత్తయిన భవనాలు కనిపిస్తాయి. అంటే సంపద కొందరి చేతుల్లోనే ఉంది. తెలంగాణలో ఆర్థికంగా బాగున్న కులాలు రెడ్డి, కరణం, బ్రాహ్మణులు, కోమటి, పట్నాయక్‌లు, వర్మ, ఓసీ క్రిస్టియన్లు, అయ్యంగార్లు, కమ్మ, అయ్యంగులు, వెలమ, రాజు, కాపులు తదతరులు ఉన్నారు. బీసీలలో తెలంగాణలో 56 శాతం ఉన్నారు. ఎస్సీలు 15 శాతం, ఎస్టీలు 10 శాతం, ఓసీలు 15 శాతం ఉన్నారు. కానీ 67 శాతం ప్రజలు సగటు జీవన ప్రమాణం కన్నా తక్కువ స్థాయిలో బతుకుతున్నారు.

# ప్రైవేట్ వీడియోలతో బాలికలు, యువతుల్ని బ్లాక్ మెయిల్

హైదరాబాద్, ఏప్రిల్ 21, సోషల్ మీడియా వేదికగా చేసుకుని బాలికలు, యువతులను మోసం చేస్తున్న కోడూరి చంద్రశేఖర్ ఆజాద్ అలియాస్ అర్జున్ ను జూబ్లీహిల్స్ పోలీసులు అరెస్టు చేశారు. ఖరీదైన కార్లు, పబ్‌లలో దిగిన ఫొటోలను చూపిస్తూ తాను రిచ్ ఫ్యామిలీకి చెందినవాడినని నమ్మించి చాటింగ్ ద్వారా అమ్మాయిలకు దగ్గరయ్యేవాడు. తరువాత ప్రేమ పేరుతో లోబరుచుకుని వారితో ఏకాంతంగా గడిపిన వీడియోలు, ఫొటోలతో బ్లాక్ మెయిల్ చేసి డబ్బు గుంజుతున్నట్లు గుర్తించారు. గడిచిన రెండేళ్లలో తెలుగు రాష్ట్రాల్లో దాదాపు 20 మందికి పైగా యువతులను అర్జున్ మోసం చేసినట్లు తెలుస్తోంది. బాధిత యువతుల ఫిర్యాదుతో నిందితుడిపై మరో 3 కేసులు నమోదు చేశారు. మరో కేసును నార్సింగి పీఎస్‌కు ట్రాన్స్‌ఫర్ చేశారు. జూబ్లీహిల్స్ సీఐ శ్రీనివాసులురెడ్డి, ఎస్సై వినోద్‌కుమార్ దర్యాప్తు చేపట్టారు.

ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా వట్టిచెరుకూరు మండలం చామళ్లమూడికి చెందిన ఆజాద్ అలియాస్ అర్జున్ ప్రస్తుతం మియాపూర్‌లో ఉంటున్నాడు. ధనవంతుల ఇళ్లల్లో పనిచేసే డ్రైవర్స్, వాచ్‌మెన్, ఇతర సిబ్బందితో పరిచయం పెంచుకుని వారికి కొంత నగదు ఇస్తూ ఆ ఇంట్లోని బాలికలు, యువతుల్ని ట్రాప్ చేసేవాడు. నిందితుడు అర్జున్ కేవలం సోషల్ మీడియా చాటింగ్‌కే పరిమితం కాలేదు. బాలికలు, యువతులతో ఏకాంతంగా ఉన్న గడిపిన సమయంలో రహస్యంగా ఫొటోలు, వీడియోలు తీసేవాడు. తనతో శారీరక సంబంధం పెట్టుకున్న వారికి ఆ ప్రైవేట్ వీడియోలు చూపించి బాధితులను బ్లాక్ మెయిల్ చేసేవాడు. వారి వద్ద నుంచి వేల నుంచి లక్షల రూపాయలు వసూలు చేసేవాడు. జూబ్లీహిల్స్‌కు చెందిన ఒక 15 ఏళ్ల బాలికకు ఇన్‌స్టాగ్రామ్ ద్వారా పరిచయమయ్యాడు. తరువాత మాయమాటలతో బాలికను లోబరుచుకున్నాడు. రాత్రివేళ ఎవరూ లేని సమయంలో ఇంటికెళ్లి బాలికను కలిసేవాడు. ఇది గమనించిన బాలిక తల్లి ఫిర్యాదుతో పోలీసులు పోక్సో కేసు నమోదు చేశారు. పోక్సో కేసులో జైలుకు వెళ్లినా, బయటకు వచ్చాక మళ్లీ ఆ బాలికను వేధించాడు. వారి డ్రైవర్ కృష్ణ, అతడి భార్య సరస్వతి సెల్‌ఫోన్లలో ఆ బాలిక నిందితుడు అర్జున్‌తో తరచుగా మాట్లాడేది. ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమెతో నిందితుడు ఏకాంతంగా గడిపేవాడు. ఈ విషయం ఇంట్లోవాళ్లకు చెబుతానంటూ డ్రైవర్ భార్య బాలికను బెదిరించింది. మరోవైపు అర్జున్ కూడా బెదిరించడంతో ఇంట్లో దాచిపెట్టిన రూ.29 లక్షల నగదును చోరీ చేసిన బాలిక తనను బ్లాక్ మెయిల్ చేస్తున్న అర్జున్‌కు రూ.13 లక్షలు ఇవ్వగా, డ్రైవర్ భార్య సరస్వతికి 10 లక్షలు ఇచ్చినట్టు ఫిర్యాదు చేశారు.

నార్సింగికి చెందిన మరో యువతిని కూడా నిందితుడు మోసం చేశాడు. గుంటూరులో కాలేజీలో చేరేందుకు వెళ్లిన ఆమెను హోటల్‌కు తీసుకెళ్లి శారీరకంగా కలిశాడు. తరువాత పలుమార్లు ఇద్దరూ పబ్‌లు, హోటళ్లకు వెళ్లారు. ఆ తరువాత ప్రైవేట్ వీడియోలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తానని బెదిరించి ఆమె నుంచి గోల్డ్ చైన్ కాజేశాడు. తల్లిదండ్రులు తమ పిల్లలు ఏం చేస్తున్నారో ఓ కంట కనిపెట్టాలని, వారి చర్యలు కొంచెం భిన్నంగా, అనుమానంగా కనిపిస్తే విషయాలు ఆరాతీయాలని లేకపోతే దారుణాలు జరిగే అవకాశం ఉందని పోలీసులు హెచ్చరించారు.

# కూటమి నేతల కుమ్ములాటలు

కోనసీమ జిల్లాలో టీడీపీ-జనసేన మధ్య విభేదాలు భగ్గుమన్నాయి. పి.గన్నవరం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం వద్ద జనసేన, టీడీపీ వాగ్వాదం చోటు చేసుకుంది. ఫ్లెక్సీలో పవన్ కళ్యాణ్ ఫొటో లేదని జనసేన నేతలు ఆగ్రహం వ్యక్తం చేసారు. ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ సమక్షంలోనే టీడీపీ- జనసేన నేతల బాహాబాహీ నడిచింది. డ్వాక్రా యానిమేటర్స్ కు సెల్ ఫోన్ల పంపిణీ కార్యక్రమంలో వివాదం జరిగింది. పవన్ కళ్యాణ్ లేని ఫ్లెక్సీ తీసేయాలంటూ జనసేన నేతలు డిమాండ్ చేసారు.

# సమ్మెకు సద్ధమయిన ఆర్టీసీ కార్మికులు
# మరో సకల జనుల సమ్మెలాగా చేస్తాం

## తెలంగాణ ప్రభుత్వానికి ఆర్టీసీ కార్మిక సంఘాలు హెచ్చరిక

హైదరాబాద్ తమ సమస్యలను పరిష్కరించేందుకు అంగీకరించకపోతే బుధవారం ఉదయం నుంచి సమ్మె చేయడానికి ఆర్టీసీ కార్మిక సంఘాలు సిద్ధమయ్యాయి. ప్రభుత్వం దిగిరాకపోతే, సమ్మె విషయంలో వెనకడుగు వేసేది లేదని తేల్చి చెప్పాయి. గతంలో జరిగిన సకల జనుల సమ్మెలాగా చేస్తామని హెచ్చరించాయి. ప్రైవేట్ సిబ్బందితో తమ సమ్మె నిర్వీర్యం చేయాలని చూస్తే ఎలా అడ్డుకుంటామని ఆర్టీసీ జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న హెచ్చరించారు. సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు మద్దతు ఇస్తున్నాయి. ప్రభుత్వం నుండి సానుకూల స్పందన రాకపోతే 22వ తేదీ మొదటి షిఫ్ట్ నుండి సమ్మె మొదలవుతుందని కార్మిక సంఘాలు వెల్లడించాయి.

## మంచిర్యాల రైల్వే స్టేషన్ ను పరిశీలించిన ఎంపి వంశీ కృష్ణ



మంచిర్యాల పెద్దపల్లి పార్లమెంట్ సభ్యుడు గడ్డం వంశీకృష్ణ మంగళవారం మంచిర్యాల రైల్వే స్టేషన్ను సందర్శించి, అమృత్ భారత్ స్టేషన్ పథకం కింద జరుగుతున్న అభివృద్ధి పనులను సవివరంగా పరిశీలించారు. పనుల నాణ్యతపై ఎలాంటి రాజీ ఉండకూడదని స్పష్టం చేస్తూ, ప్రతి పని సమయానికి పూర్తి కావాలని అధికారులను ఆదేశించారు. ప్రయాణికులకు సురక్షితమైన, ఆధునిక సౌకర్యాలు అందించడమే ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. స్టేషన్ పరిసరాల పరిశుభ్రత, తాగునీరు, కూర్చునే సదుపాయాలు, లైటింగ్, పార్కింగ్ వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అదనంగా, వృద్ధులు, మహిళలు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలన్నారు. ప్రయాణికుల సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు స్పందించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, డీసీపీ, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అర్టీసీ కార్మికుల డిమాండ్స్ పై ప్రభుత్వం సానుకూలంగా వుంది మంత్రి పొన్నం

హైదరాబాద్ ఆర్టీసీ కార్మికులకు సంబంధించిన సమ్మె పరిష్కారం, ప్రయాణికులకు ఇబ్బందులు కలగవద్దనే ఆలోచనతో ఆర్టీసీ కార్మికుల డిమాండ్స్ పై ప్రభుత్వం సానుకూలంగా ఉంది. నిర్ణయాలు తీసుకునే అంశంలో కొంత జాప్యం జరగవచ్చని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆర్టీసీ కార్మికులు లేవనెత్తిన అన్ని అంశాలు పరిశీలించడానికి నలుగురు అధికారులతో ఒక కమిటీ ఏర్పాటు చేసింది.. ఆర్టీసీ ప్రతినిధులంతా కమిటీకి మీ అంశాలు విన్నవిస్తే ఉప ముఖ్యమంత్రి గారు ,నేను ప్రభుత్వం దగ్గర కూర్చొని అధికారుల దగ్గర నివేదిక తీసుకొని సమస్యలు పరిష్కారం చేస్తాం.. 65 లక్షల మంది ప్రయాణికులు ప్రతి రోజు అందులో గ్రామీణ ప్రాంత పేద ప్రజలు ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు బస్సుల్లో ప్రయాణం చేస్తుంటారు.. ఈ బస్సు ప్రయాణం పేదవాళ్ళకి లైఫ్ లైన్ అని అయన అన్నారు.ఉద్యోగులుగా మీరు ప్రభుత్వం గా మేము కలిసి ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూసే బాధ్యత ఉంది. ఆర్టీసీ సంస్థ పరిరక్షణ,ఉద్యోగుల సంక్షేమం ప్రయాణికుల సౌలభ్యం చూస్తాం. ఎలాంటి బెషజాలలకు పోకుండా అధికారుల కమిటీ కి మీ సమస్యలు విన్నవించండి.. ఆ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు.

## జగిత్యాలకు యూఐడిఎఫ్ నిదులు కేటాయించండి



హైదరాబాద్ జగిత్యాల శాసనసభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ మున్సిపల్ అభివృధి విషయంలో ప్రిన్సిపాల్ సెక్రెటరీ (అఆఓ) శ్రీదేవి ని కలిసి యూఐడిఎఫ్ ఫండ్స్ లో విదివిదానాలగురించి మరియు అందులో ఉన్న జాప్యలగురించి, యు జగిత్యాల మున్సిపల్ లో సిబ్బంది కోరత ఉందని కోరారు. అందుకు సానుకూలంగా స్పందించిన శ్రీదేవి తొందర్లోనే వీటన్నిటికి పరిష్కారం చూపిస్తామని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి జగిత్యాల లో జరుగుతున్న వివిధ రాజకీయ పరిణామాల గురించి కూడా చర్చించారు. జగిత్యాల లో వివిధ అభివృద్ధి పనులను కూడా త్వరగా పూర్తి చేయాలని కోరగా వెంటనే స్పందించిన ముఖ్యమంత్రి అధికారులకు ఆదేశాలు జారీ చేయడం జరిగింది. తొందర్లోనే జగిత్యాల నియోజకవర్గానికి వస్తానని చెప్పడం జరిగింది..

## ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తి చేయాలి,




సిద్దిపేట జిల్లాలో ఎలెక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ 100 శాతం పూర్తి చెయ్యాలని జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ కె. హైమావతి ఈఆర్ఓ లను ఆదేశించారుమంగళవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని కాన్ఫరెన్స్ హల్ లో ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ గూర్చి ఈఆర్ఓ లతో జిల్లా అదనపు కలెక్టర్ లక్ష్మీ కిరణ్ తో కలిసి జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.జిల్లాలో నియోజకవర్గాల వారీగా దాదాపు సిద్దిపేట 53 వేలు, గజ్వేల్ 33 వేలు, దుబ్బాక 21 వేలు, హుస్నాబాద్ 18 వేలు ఎలక్టోరల్ మ్యాపింగ్ ప్రక్రియ పెండింగ్ ఉన్నందున వాటిని పూర్తి పారదర్శకంగా మ్యాపింగ్ చెయ్యాలని ఆదేశించారు. మ్యాపింగ్ కానీ ఓటరు వద్దకు వెళ్ళి ఆయా మండలం వారిగా ఏఈఆర్ఓ వెరిఫై చేసేలా చర్యలు తీసుకోవాలి. బిఎల్ఓ, సూపర్ వైజర్, జీపిఓ, ఏఈఆర్ఓ లచే అందరితో ఆయా నియోజకవర్గాల ఈఆర్ఓ డోర్ టు డోర్ వెరిఫై మ్యాపింగ్ జరిగేలా గతంలో వారి నివాసం ప్రస్తుతం ఎక్కడున్నారో వెరిఫై వెరిఫై చేసేలా సమావేశాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో ఎస్ ఎచ్ జీ మహిళలను సైతం ఓటరు వెరిఫై చెయ్యడం లో భాగస్వామ్యం చెయ్యాలి.అర్బన్ ప్రాంతాల్లో మ్యాపింగ్ ప్రక్రియ కోసం ఒక టీం ను వేసి ఒక ప్రణాళిక ప్రకారం యాక్షన్ ప్లాన్ తయారు చేసి మ్యాపింగ్ చెయ్యాలని ఆదేశించారు.గుర్తింపు పొందిన రాజకీయ పార్టీ వారు బిఎల్ఓ ల వారిగా పార్టీ ఏజెంట్లను నియమించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.భూ భారతి పెండింగ్ అప్లికేషన్స్ డిస్పోజల్ ప్రక్రియ వేగవంతం చెయ్యాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో డిఆర్ఓ నాగరాజమ్మ, ఆర్డీవోలు సదానందం, రామ్మూర్తి, తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

## మలేరియా అంతం మన పంతం... జిల్లా మలేరియా అధికారి నూకరాజు

మద్దికేర: మలేరియా అంతం చేయడమే మన పంతమని జిల్లా మలేరియా అధికారి నూకరాజు పేర్కొన్నారు.మలేరియా నివారణ కార్యక్రమంలో భాగంగా మంగళవారం జిల్లా మలేరియా అధికారి నూకరాజు మద్దికేర ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా సందర్శించారు.అనంతరం మాట్లాడుతూ సమాజ భాగ్యాస్వామ్యం తోనే మలేరియా నివారించవచ్చని, ప్రజలు ప్రతి శుక్రవారం ఫ్రైడేను డ్రైడే గా నిర్వహించాలని,పరిసరాల పరిశుభ్రత పాటించడం,నీటి నిల్వలు లేకుండా చూసుకోవడం,దోమలు పుట్టకుండా కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవడం ద్వారా మలేరియా నిర్మూలించవచ్చని,దీనికై ప్రజలు అవగాహన పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డాక్టర్ శ్రీ లక్ష్మి, డాక్టర్ రాగిణి,సబ్ యూనిట్ అధికారి వెంకటేశ్వర్లు,డిప్యూటీ హెల్త్ ఎద్యుకేషన్ ఆఫీసర్ అక్బర్ బాషా, ల్యాబ్ టెక్నీషియన్ విజయకుమార్, ఆరోగ్య పర్యవేక్షకులు కృష్ణమ్మ, సూర్యనారాయణ హెల్త్ అసిస్టెంట్ విజయకుమార్,ఆరోగ్య సిబ్బంది,ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి



బద్వేల్ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని ఉమ్మడి కడప జిల్లా డీసీసీ బ్యాంక్ చైర్మన్ మంచూరు సూర్యనారాయణ రెడ్డి తెలిపారు. మొత్తం రూ.1 కోటి 40 లక్షల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణాన్ని చేపడుతున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ క్రమంలో బద్వేల్ మున్సిపాలిటీలోని విద్యానగర్ కాలనీలో మంగళవారం రూ.20 లక్షల వ్యయంతో 210 మీటర్ల సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పనులు నాణ్యతతో పూర్తవ్వాలని కాంట్రాక్టర్లకు సూచించారు. గత ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించడంతో ప్రజలకు ఆశించిన ఫలితాలు రాలేదని విమర్శించారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వందల కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ పనులన్నీ త్వరలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడానికి చర్యలు తీసుకుంటున్నామని సూర్యనారాయణ రెడ్డి గారు అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు , కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రూ.4.61 కోట్ల కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ

### డంపింగ్ యార్డ్ రద్దు వరకు పోరాటం కొనసాగుతుంది
### పథకాల పేర్లు మార్చినా పర్లేదు పేదల పథకాలు నిలిపివేయొద్దు
### - ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

హుజురాబాద్ పట్టణంలోని సిటీ సెంటర్లో నిర్వహించిన కార్యక్రమంలో 461 మంది లబ్ధిదారులకు రూ.4,61,53,473 విలువైన కళ్యాణ లక్ష్మి ? షాదీ ముబారక్ చెక్కులను ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పంపిణీ చేశారు.




ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు పేదల జీవితాల్లో గణనీయమైన మార్పులు తీసుకువచ్చాయని అన్నారు. పథకాల పేర్లు మార్చినా పర్లేదు కానీ పేదలకు మేలు చేసే పథకాలను నిలిపివేయడం సరికాదని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. ఆడబిడ్డల భవిష్యత్తు కోసం కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్తో పాటు తులం బంగారం ఇవ్వాలి అని ప్రభుత్వం కోరారు.
గతంలో కేసీఆర్ ప్రభుత్వ హయాంలో గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్లు, ప్రసవం అనంతరం కేసీఆర్ కిట్లు అందించి పేద కుటుంబాలకు పెద్ద ఎత్తున సహాయం చేసినట్లు గుర్తు చేశారు. అలాంటి సంక్షేమ కార్యక్రమాలను కొనసాగించాలని కోరారు.
అదే విధంగా హుజురాబాద్లో ప్రతిపాదించిన డంపింగ్ యార్డ్ ఏర్పాటుపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే, ఈ ప్రాంతంలో డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేస్తే ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, జీవన విధానం తీవ్రంగా దెబ్బతింటుందని అన్నారు. డంపింగ్ యార్డ్ రద్దు అయ్యే వరకు ప్రజలతో కలిసి ఐక్యంగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, అధికారులు, లబ్ధిదారులు మరియు ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు ముఖ హాజరు రద్దు చేయాలి,



అరకులోయ కేంద్రంలో బిజెపి రాష్ట్రంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఇటీవల కాలంలో ఉపాధి హామీ చట్టాన్ని సవరణచేసి ఆదివాసీల,ఇతరపేద కూలీల పొట్టలు కొట్టే విధంగా మార్పులు చేసిందని ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో అరకలోయ సరభగుడ ఉపాధి కూలీలతో కలిసి పని ప్రదేశంలో నిరసన తెలిపారు.ఆదివాసీ గిరిజన సంఘం మండల ఉపాధ్యక్షులు కె జగనాథం ఆధ్వర్యంలో జరిగిన నిరసన కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ చట్టం సవరణతో ఆదివాసీ ప్రాంతాల్లో కూలీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నరని ముఖహాజరు సక్రమంగా నమోదు కావడంలేదని ఆదివాసీ అన్ని ప్రాంతంల్లో సిగ్నల్ సక్రమంగా లేకపోవడంతో కూలీలు చేసిన పనులకు కూలీ డబ్బులు సక్రమంగా అందదని తక్షణమే ముఖ హాజరు రద్దు చేయాలని వీబీజీ రామ్ జి పథకం పేరు మారుమార్పుతో గతంలో కేంద్రం ఇచ్చే వాటా 90 శాతం నుండి 60 శాతానికి తగ్గించడం వలన రాష్ట్రాలపై భారం పడుతుందని దీంతో రాష్ట్రాలు ఉపాధి కూలీలు పనులు కల్పించడంలో బకాయి కూలీలు చెల్లించడంలో తీవ్ర జాప్యం జరగనుందని దీంతో ఉపాధి కూలీలు పనికి దూరమయ్యే అవకాశం ఉందని తెలిపారు ఉపాధి చట్టాన్ని ఎత్తివేసేందుకే కేంద్రంలో ఉన్న బిజెపి ఈ కుట్ర చేసిందని తెలిపారు మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పాత పద్ధతిలో కొనసాగించాలని ఉపాధి కూలీలకు రోజుకూలీ 600 పెంచాలని పని ప్రదేశాల్లో సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు లేకుంటే ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసనలు కార్యక్రమాలు చేపడతామని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు హెచ్చరిక చేశారు.ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు ఉపాధి కూలీలు ప్రసాద్, ఆనంద్, దొర, రామన్న, కమల, చంప, అప్పలమ్మ, సహదేవ్, కార్తీక్, పరశురాం, శివశంకర్, ప్రమీల, దానిమ్మ, కాంతమ్మ, సుభద్ర, తదితరులు పాల్గొన్నారు.

## విదేశీ పర్యటనకు జగన్



వైసీపీ అధినేత జగన్ మరోసారి విదేశీ పర్యటనకు సిద్ధమయ్యారు. తన కుటుంబ సభ్యులతో కలిసి యూకేతో పాటు యూరప్లోని పలు దేశాలను సందర్శించేందుకు అనుమతి కోరుతూ ఆయన దాఖలు చేసిన పిటిషన్పై సీబీఐ ప్రత్యేక న్యాయస్థానం సానుకూలంగా స్పందించింది. ఈ నెల 20వ తేదీ నుంచి మే 15వ తేదీ వరకు, అంటే మొత్తం 25 రోజుల పాటు విదేశాల్లో గడిపేందుకు కోర్టు ఆయనకు అనుమతి మంజూరు చేసింది. అక్రమాస్తుల కేసు విచారణలో ఉన్న నేపథ్యంలో, విదేశీ ప్రయాణాలకు కోర్టు అనుమతి తప్పనిసరి కావడంతో జగన్ ఈ పిటిషన్ దాఖలు చేశారు.అయితే, ఈ విదేశీ పర్యటనకు సంబంధించి న్యాయస్థానం కొన్ని కఠినమైన షరతులను విధించింది. ప్రయాణానికి ముందే తన పూర్తి పర్యటన వివరాలు, కాంటాక్ట్ నెంబర్లు, ఈ-మెయిల్ ఐడీ, అవసరమైన ష్యూరిటీ వివరాలను సీబీఐ అధికారులకు సమర్పించాలని ఆదేశించింది. ప్రస్తుతం ఏపీలో రాజకీయ సమీకరణాలు మారుతున్న తరుణంలో, జగన్ సుమారు మూడు వారాల పాటు విదేశీ పర్యటనకు వెళుతుండటం రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చకు దారితీసింది. కుటుంబ సభ్యులతో కలిసి వ్యక్తిగత పర్యటన ముగించుకున్నాక, మే మధ్యలో ఆయన తిరిగి రాష్ట్రానికి చేరుకోనున్నారు.

# ఆసియా అత్యంత సంపన్నుడుగా గౌతం ఆదానీ



ప్రముఖ పారిశ్రామికవేత్త, అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ మరోసారి ఆసియాలోనే అత్యంత సంపన్న వ్యక్తిగా అవతరించారు. ఈ క్రమంలో ఆయన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఛైర్మన్ ముఖేశ్ అంబానీని అధిగమించారు. బ్లూమ్బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ విడుదల చేసిన తాజా జాబితాలో ఈ మార్పు చోటుచేసుకుంది. తాజా గణాంకాల ప్రకారం గౌతమ్ అదానీ నికర సంపద 92.6 బిలియన్ డాలర్లకు చేరగా, ఆయన ప్రపంచ కుబేరుల జాబితాలో 19వ స్థానంలో నిలిచారు. మరోవైపు 90.8 బిలియన్ డాలర్ల సంపదతో ముఖేశ్ అంబానీ 20వ స్థానానికి పరిమితమయ్యారు. స్టాక్ మార్కెట్లలో అదానీ గ్రూప్ కంపెనీల షేర్లు భారీగా లాభపడటంతో అదానీ సంపద ఒక్కరోజే సుమారు 3.56 బిలియన్ డాలర్లు పెరిగింది. శుక్రవారం కూడా అదానీ టోటల్ గ్యాస్, అదానీ పోర్ట్స్, అదానీ పవర్ వంటి షేర్లు 3 శాతం వరకు లాభాలతో ట్రేడ్ అయ్యాయి. 2026లో ప్రపంచ మార్కెట్లలో నెలకొన్న అస్థిరతల నేపథ్యంలో సంపన్నుల ర్యాంకింగ్లు వేగంగా మారుతున్నాయి

# బల పడిన రూపాయి

అంతర్జాతీయ మార్కెట్లలో డాలర్తో పోలిస్తే భారత రూపాయి మారకం విలువ ట్రేడింగ్లో బలపడింది. ప్రభుత్వ రంగ చమురు శుద్ధి సంస్థలకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన ఓ కీలక ఆదేశం ఇందుకు ప్రధాన కారణంగా నిలిచింది. డాలర్లను నేరుగా కొనుగోలు చేయడానికి బదులుగా ప్రత్యేక క్రెడిట్ లైన్లు ఉపయోగించుకోవాలని ఆర్బీఐ సూచించడంతో డాలర్లకు డిమాండ్ తగ్గి రూపాయిపై ఒత్తిడి తగ్గింది.గత సెషన్లో 93.20 వద్ద ముగిసిన రూపాయి..ట్రేడింగ్లో 25 పైసలు లాభపడి 92.95 వద్ద కొనసాగుతోంది. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో సానుకూల సెంటిమెంట్, ఇజ్రాయెల్-లెబనాన్ మధ్య కాల్పుల విరమణ వార్తలు, అమెరికా-ఇరాన్ చర్చలలో పురోగతి అంచనాలు కూడా రూపాయికి మద్దతునిచ్చాయి. అయితే, ప్రపంచ మార్కెట్లలో డాలర్ బలంగా ఉండటం రూపాయి లాభాలను కొంతమేర పరిమితం చేస్తోంది.

# భాషలపై వ్యతిరేకత, ప్రాంతాలపై వ్యతిరేకత మంచిది కాదు

చెన్నై, ఏప్రిల్ 21 భారత ప్రధాని నరేంద్ర మోదీ హిందీ స్పీచ్లను తమిళనాడు ప్రజలు ఎంతో ఆసక్తిగా చూస్తున్నారని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. త్రిభాషా సూత్రానికి ఆంధ్రప్రదేశ్ మద్దతు తెలుపుతోందని, ప్రపంచ స్థాయిలో విజయం సాధించానికి అధిక భాషలు రావాలని అభిప్రాయపడ్డారు. తమిళనాడు ప్రజలపై హిందీని ఎవరూ రుద్దడం లేదన్నారు. మీకు నచ్చినా, నచ్చకపోయినా వచ్చే ఎన్నికల్లో, ఆ తరువాత ఎన్నికల్లోనూ మోదీనే భారత ప్రధాని అని కితాబిచ్చారు.తమిళనాడు ఎన్నికల ప్రచారంలో భాగంగా చెన్నైలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఏపీ సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. త్రిభాషా సూత్రానికి తన మద్దతు ప్రకటించారు. పలు భాషలు నేర్చుకోవడంతో అంతర్జాతీయంగా అవకాశాలు ఉంటాయన్నారు. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో ఫుడ్, సాంస్కృతిక వైవిధ్యం, జీవన విధానం ఉంటాయని వాటిని గౌరవించాలని సూచించారు. గతంలో తమిళనాడు ఎన్నికల్లో డీఎంకే, ఏఐడీఎంకే పార్టీల మధ్య పోటీ ఉండేదని.. ఈసారి హిందీ భాష పై రాద్ధాంతం జరుగుతుందన్న విషయంపై చంద్రబాబు స్పందించారు. కేంద్ర ప్రభుత్వం ఎన్నడూ హిందీని తప్పనిసరి చేయాలని లేదా జాతీయ భాషగా రుద్దలేదని, ప్రజలు స్వచ్ఛందంగానే నేర్చుకుంటున్నారని స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం త్రిభాషా సూత్రానికి సంపూర్ణ మద్దతు తెలుపుతోంది. మాతృభాష తెలుగుతో పాటు ఇతర భాషలకు ప్రాధాన్యం కల్పిస్తున్నాం.

ఇంకా చెప్పాలంటే ప్రధాని నరేంద్ర మోదీ హిందీలో చేసే ప్రసంగాలను ఇప్పుడు తమిళనాడులో ఎక్కువగా చూస్తున్నారు. ఇంగ్లీష్ ముఖ్యమే అయినప్పటికీ, తెలుగు వంటి మాతృ, ప్రాంతీయ భాషలను రక్షించుకోవాలి. తమిళులతో సహా ప్రజలు వివిధ ప్రాంతాలకు, దేశాలకు వెళు న్నప్పుడు క్రమంగా ఒకటి కంటే ఎక్కువ భాషలను నేర్చుకుంటున్నారు.

అధిక భాషలు నేర్చుకుంటే మనకు ఉపాధి అవకాశాలు సైతం పెరుగుతాయి. అవకాశాలను మెరుగుపరచడానికి ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయాలలో జర్మన్, జపనీస్, ఫ్రెంచ్ వంటి అంతర్జాతీయ భాషలను ప్రోత్సహిస్తున్నాం. ప్రపంచీకరణ చెందుతున్న నేటి ప్రపంచంలో ఎక్కువ భాషలు తెలిసి ఉండటం వల్ల పోటీతత్వంలో మీకు ప్రయోజనం కలుగుతుంది. ప్రపంచం ఒక గ్లోబల్ మార్కెట్గా మారింది. పాత ఆలోచనలు, సంకుచిత మనస్తత్వం నుంచి బయటకు రావాలి. ప్రధాని మోదీ నాయకత్వంపై ప్రజల్లో నమ్మకం బలంగా ఉందని, భవిష్యత్ ఎన్నికలలో కూడా ఆయన అధికారంలోకి వస్తారు. మీకు ఇష్టం ఉన్నా, లేకున్నా ఆయనే విజయాలు సాధించి ప్రధానిగా కొనసాగుతారు. అభివృద్ధికి మార్పులకు అనుగుణంగా మారాలి. విశాల దృక్పథంతో ఆలోచించాలి.

పెట్టుబడిదారీ విధానం, సోషలిజం, కమ్యూనిజం వంటి సాంప్రదాయ భావజాల విభజనలు క్రమంగా ప్రాముఖ్యతను కోల్పోయాయి. ప్రస్తుతం కేవలం టూరిజం మాత్రమే ప్రాధాన్యత కలిగిన రంగమని' చంద్రబాబు వ్యాఖ్యానించారు.భారత్లో వైవిధ్యాన్ని, భిన్నత్వంలో ఏకత్వాన్ని కొనియాడుతూ.. ఒక్కో రాష్ట్రంలో ఒక్కో సంప్రదాయం ఉంటుందన్నారు. ఆంధ్రప్రదేశ్లో పెసరట్టు, పొంగల్, హైదరాబాద్ బిర్యానీ ఫేమస్. చెన్నైకి వచ్చినప్పుడు నేను ఇడ్లీ సాంబార్ ఇష్టంగా తింటానని తెలిపారు. విభిన్న సంస్కృతులు, భాషలు, సంప్రదాయాలే దేశానికి బలమని పేర్కొన్నారు. ఈ వైవిధ్యమే ప్రపంచ పర్యాటకానికి ప్రధాన ఆకర్షణగా నిలిచిందని... అభివృద్ధి వైపు అడుగులు వేయాలి. కానీ భాషలపై వ్యతిరేకత, ప్రాంతాలపై వ్యతిరేకత లాంటివి మానుకోవాలని చంద్రబాబు సూచించారు.

# రాష్ట్రాల మధ్య చిచ్చు లేకుండా చూడండి

హైదరాబాద్, ఏప్రిల్ 21 ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు 75వ పుట్టినరోజు సందర్భంగా తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ శుభాకాంక్షలు తెలుపుతూనే, రాష్ట్ర విభజనపై జరుగుతున్న వివాదాస్పద వ్యాఖ్యల పట్ల అభ్యంతరం వ్యక్తం చేస్తూ ఒక బహిరంగ లేఖ రాశారు. ఈ లేఖలో హైదరాబాద్ రాష్ట్రం నుంచి నేటి తెలంగాణ ఏర్పాటు వరకు జరిగిన అన్యాయాలు, ఉద్యమ రోజులను గుర్తుచేశారు. తెలుగు రాష్ట్రాల మధ్య చిచ్చుపెట్టేలా, విద్వేషాలు రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేస్తున్న ఎన్డీయే నేతలను చంద్రబాబు కట్టడి చేయాలని తన లేఖలో పొన్నం ప్రభాకర్ కోరారు.తెలంగాణ ప్రాంతం 1948లో నిజాం పాలన నుండి విముక్తి పొంది హైదరాబాద్ రాష్ట్రంగా ఏర్పడింది. అయితే, 1956లో ఈ ప్రాంతాన్ని బలవంతంగా విశాలాంధ్రలో విలీనం చేసినప్పటి నుండి తెలంగాణ ప్రజలు అభివృద్ధిలో వివక్షను, అన్యాయాలను ఎదుర్కొన్నారని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ గుర్తు చేశారు. నీళ్లు, నిధులు, నియామకాల్లో జరుగుతున్న ఈ అన్యాయాలపై ముల్కీ-నాన్ ముల్కీ ఆందోళనలు, 1969 నాటి తొలిదశ ఉద్యమం మొదలుకుని 2000 దశకమంతా జరిగిన మలిదశ ఉద్యమాలకు చంద్రబాబు ప్రత్యక్ష సాక్షి అని ఆయన పేర్కొన్నారు.దశాబ్దాల తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్షల మేరకు, సోనియా గాంధీ సారథ్యంలో, నాటి ప్రధాని మన్మోహన్ సింగ్ నాయకత్వంలో 2014లో పార్లమెంట్ వేదికగా రాజ్యాంగబద్ధంగా రాష్ట్రం విడిపోయిందని మంత్రి వివరించారు. 2009 తర్వాత తాను ఎంపీల కన్వీనర్గా ఈ అంశాన్ని జాతీయ స్థాయిలో ప్రస్తావించానని, విభజన ప్రక్రియ మొత్తం లోకసభ, రాజ్యసభ, రాష్ట్రపతి ఆమోదంతో చట్టబద్ధంగా జరిగిందన్నారు. 1997లోనే 'ఒక ఓటు - రెండు రాష్ట్రాలు' అని తీర్మానం చేసిన బీజేపీకి విభజనను విమర్శించే హక్కు లేదని పొన్నం ప్రభాకర్ హితవు పలికారు.రాష్ట్రాలు విడిపోయి పుష్కర కాలం గడిచినా, ఎన్డీయే కూటమిలోని కొందరు నేతలు చేస్తున్న వ్యాఖ్యలు తెలుగువారి మధ్య విద్వేషాలు రగిలిస్తున్నాయని పొన్నం ప్రభాకర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రధాని మోదీ గతంలో చేసిన 'తల్లిని చంపి బిడ్డను వేరుచేశారు' అన్న వ్యాఖ్యలు వీటన్నింటికి కారణం అయ్యాయి. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ 'తెలంగాణ దిష్టి తగిలింది' అనడం, ఇటీవల పార్లమెంట్ ప్రత్యేక సమావేశంలో బీజేపీ ఎంపీ తేజస్వి సూర్య తెలంగాణ విభజనను భారత్- పాకిస్తాన్ విభజనతో పోల్చడం వంటివి తెలంగాణ మనోభావాలను దెబ్బతీశాయని పేర్కొన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు తెలుగు వారి మధ్య వైషమ్యాలు పుట్టించేవే.. కనుక అలా మాట్లాడటం తప్పని పెద్ద నేతగా బీజేపీ, జనసేన సహచరులకు చెప్పాలని సూచించారు. గత పదేళ్లుగా (2014-2024) రెండు రాష్ట్రాల ప్రజలు అన్నదమ్ముల్లా కలిసి మెలిసి ఉంటున్నారని, ఇరు రాష్ట్రాల మధ్య పెళ్లి సంబంధాలు, వ్యాపారాలు సజావుగా సాగుతున్నాయని పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. కానీ రాజకీయ లబ్ధి కోసం ద్వేషాన్ని రగల్చడం ఎవరికీ మంచిది కాదని హితవు పలికారు.రాజకీయాల్లో అత్యంత సీనియర్ అయిన చంద్రబాబు చొరవ తీసుకొని కూటమి భాగస్వాములను కట్టడి చేయాలని, అలాగే తేజస్వి సూర్య వ్యాఖ్యలను లోక్సభ రికార్డుల నుండి తొలగించేలా స్పీకర్కు లేఖ రాయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలుగు ప్రజలు ఐక్యంగా, సామరస్యంతో అభివృద్ధి పథంలో సాగడానికి సహకరించాలని ఆయన తన లేఖను ముగించారు.

# ఏపీ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాయడం మాయ మాటే..

## బొలిశెట్టి సత్యనారాయణ

హైదరాబాద్, ఏప్రిల్ 21 కొల్లేరు సరిహద్దుల అంశంపై కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. అభయారణ్యం పరిధి నుంచి ఆ 20వేల ఎకరాలను మినహాయించాలని కోరింది. అయితే ఈ లేఖపై జనసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ స్పందించారు. కేంద్రానికి ఏపీ ప్రభుత్వం లేఖ రాయడం మాయ మాటే అంటూ బాంబ్ పేల్చారు. ఏపీ ప్రభుత్వం మళ్లీ పాత పాటే పాడిందంటూ బొలిశెట్టి ఘాటుగా స్పందించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొల్లేరుకు సంబంధించిన అంశాలపై కేంద్రానికి లేఖ రాసింది. కొల్లేరు వన్యప్రాణి అభయారణ్యం సరిహద్దుల మార్చేందుకు అనుమతించాలని కోరింది. అభయారణ్యం పరిధి నుంచి 20 వేల ఎకరాల జిరాయితీ, డీ-పట్టా భూముల్ని మినహాయించాలని కోరింది. ఏపీ కేబినెట్లో ఫిబ్రవరి 24న చేసిన తీర్మానాన్ని లేఖలో ప్రస్తావించారు. ఈ మేరకు కేంద్ర సాధికార కమిటీ సభ్య కార్యదర్శికి రాష్ట్ర అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి కాంతిలాల్ దండే లేఖ రాశారు. అయితే ఏపీ ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖపై జనసేన పార్టీ నేత బొలిశెట్టి సత్యనారాయణ స్పందించారు.కొల్లేరు సరిహద్దులపై కేంద్రానికి రాష్ట్ర ప్రభుత్వం లేఖ రాసిందని చెప్పడం పూర్తిగా మాయ మాటగా అభిప్రాయపడ్డారు బొలిశెట్టి సత్యనారాయణ. ఏపీ ప్రభుత్వం కేంద్ర సాధికార కమిటీకి (సెంట్రల్ ఎంపవర్మెంట్ కమిటీ) పంపిన లేఖను ప్రస్తావిస్తూ ట్వీట్ చేశారు. తాజాగా ఏపీ ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖలో కొత్తగా ఏమీ లేదని.. 2018 నుంచి పాడుకుంటూ వస్తున్న గత ప్రభుత్వాల పాత పాటే అంటూ విమర్శించారు. గతంలో పంపిన అసెంబ్లీ తీర్మానం మరోసారి సెంట్రల్ ఎంపవర్డ్ కమిటీ కి పంపారని.. పాత పాటే మళ్లీ పాడారని ధ్వజమెత్తారు.'2018 మార్చి 27న జరిగిన ఔఃచిఒ 48వ స్టాండింగ్ కమిటీ మీటింగ్ మినిట్స్ చూస్తే.. జాతీయ వన్యప్రాణి బోర్డు వన్యప్రాణులను కాపాడేందుకా? లేక చేపల చెరువుల వ్యాపారవేత్తల వ్యాపార ప్రయోజనాలను కాపాడేందుకా?' అనే అనుమానం తప్పక వస్తుందన్నారు. రాష్ట్రంలో విశాఖపట్నం నుంచి నెల్లూరు వరకు అనేక తీర ప్రాంతాల్లో సముద్రపు నీరు భూములోకి దాదాపు 40 నుంచి 60 కిలోమీటర్ల వరకు చొచ్చుకొని రావడానికి గల కారణాల గురించి చెబుతానన్నారు. రాష్ట్రంలోని తీర ప్రాంత భూముల సంరక్షణ కోసం తీసుకోవాల్సిన కఠిన నిర్ణయాలతో, మరికొన్ని ఆశ్చర్యపరిచే వాస్తవాలతో మీడియా ముందుకు త్వరలో వస్తానని చెప్పుకొచ్చారు బొలిశెట్టి సత్యనారాయణ.ఏపీ ప్రభుత్వం కేంద్రానికి రాసిన లేఖలో కీలక అంశాలను ప్రస్తావించించింది. కొల్లేరు అభయారణ్యంలో దాదాపు 20వేల ఎకరాల జిరాయితీ, డీ పట్టా భూములు ప్రైవేట్ వ్యక్తులకు సంబంధించినవని లేఖలో తెలిపారు. ఆ భూముల్ని కొనసాగిస్తూ సరిహద్దులు నిర్ణయించడాన్ని స్థానికులు వ్యతిరేకిస్తున్నారని ఏపీ ప్రభుత్వం గుర్తు చేసింది. గతంలో జరిగిన అంశాలను ప్రస్తావించి.. ఎంతో కాలంగా పెండింగ్లో ఉన్న ఈ సమస్య పరిష్కరించేందుకు సహకరించాలని కోరారు. కొల్లేరు అభయారణ్యం సరిహద్దుల మార్పునకు ఏపీ కేబినెట్ తీర్మానం చేసిందని.. అందుకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కేంద్ర సాధికార కమిటీకి ఏపీ ప్రభుత్వం లేఖ రాసింది. ఈ లేఖను ప్రస్తావిస్తూ బొలిశెట్టి సత్యనారాయణ ప్రభుత్వ తీరుపై విమర్శలు చేశారు.జనసేన పార్టీలో ఉన్న బొలిశెట్టి సత్యనారాయణ కొంతకాలంగా కొల్లేరు సమస్య, తీర ప్రాంత భూములు, పర్యావరణ సమస్యలపై పోరాటం చేస్తున్నారు. ఈ క్రమంలో పర్యావరణానికి సంబంధించి ఏపీ హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వంపై దాఖలు చేసిన పిటిషన్పై విచారణ జరుగుతోంది. అయితే పర్యావరణశాఖ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిధిలోకి వస్తుంది కాబట్టి ఆయన జనసేన పార్టీ పదవులకు రాజీనామా చేశారు.. తాను కేవలం పార్టీ కార్యకర్తగా మాత్రమే ఉంటానన్నారు. అయితే తాజాగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పరిధిలోని అటవీశాఖ నుంచి కేంద్రానికి రాసిన లేఖపై విమర్శలు చేయడం చర్చనీయాంశమైంది.

# అంబటిపై మరో కేసు

గుంటూరు, ఏప్రిల్ 21 గుంటూరు జిల్లా వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, ఏపీ మాజీ మంత్రి అంబటి రాంబాబుపై మరో కేసు నమోదైంది. ట్రాఫిక్కు అంతరాయం కలిగించారని గుంటూరు నగరంపాలెం పోలీసులు అంబటి రాంబాబుపై కేసు నమోదు చేశారు. కొన్ని రోజుల కిందట తన ఇంటిపై దాడి చేసిన వారిని అరెస్టు చేసి చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని కోరుతూ గుంటూరు కలెక్టరేట్ ఎదురుగా అంబటి రాంబాబు శనివారం (ఏప్రిల్ 18న) దీక్ష చేపట్టారు. అయితే ఎలాంటి అనుమతి లేకుండా నిరసన దీక్ష చేపట్టి, ట్రాఫిక్కు అంతరాయం వల్ల ప్రజలకు ఇబ్బందులు కలిగించారని గుంటూరు పోలీసులు చర్యలు చేపట్టారు.తన నివాసంపై జరిగిన దాడికి నిరసనగా మాజీ మంత్రి అంబటి రాంబాబు శనివారం గుంటూరు కలెక్టరేట్ వద్ద దీక్ష చేపట్టారు. ఇటీవల తన ఇంటిపై దాడి చేసిన టీడీపీ కార్యకర్తలను వెంటనే అరెస్ట్ చేయాలని, కస్టడీలో తనను హింసించిన పోలీసులపై సైతం చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. అయితే, ఈ దీక్షకు ముందస్తు అనుమతి లేదని, దీనివల్ల ట్రాఫిక్కు అంతరాయం కలిగిందన్న కారణంతో గుంటూరు నగరంపాలెం పోలీసులు అంబటి రాంబాబుపై కేసు నమోదు చేశారు. ఈ కేసుపై వైఎస్సార్సీపీ శ్రేణులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఉద్దేశపూర్వకంగా వైసీపీ నేతల్ని ఇబ్బంది పెడుతున్నారని ఆరోపించారు.దీక్షలో భాగంగా అంబటి రాంబాబు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. 'తన ఇంటిపై దాడి జరిగినప్పుడు పోలీసులు అక్కడే ఉన్నా పట్టించుకోలేదు. పైగా నన్ను 18 రోజుల పాటు రాజమండ్రి జైల్లో పెట్టి ఇబ్బందులకు గురిచేశారు. కానీ నా ఇంటి మీద దాడి చేసిన వారిని కనీసం 18 నిమిషాలు కూడా జైల్లో పెట్టలేదు. గుంటూరులో ఇళ్లపై దాడులు చేసే కొత్త సంస్కృతిని కేంద్ర మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ తీసుకువచ్చారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ ఆదేశాలతోనే ఈ దాడులు జరుగుతున్నాయని' ఆరోపించారు.టీడీపీ నేతల బెదిరింపులకు తాను భయపడే ప్రసక్తే లేదని, ప్రాణాలకు తెగించైనా చట్టపరంగా పోరాటం చేస్తానని అంబటి రాంబాబు స్పష్టం చేశారు. పోలీసు స్టేషన్లో తనను హింసించే ప్రయత్నం చేశారన్న ఆయన, ఈ అన్యాయాలపై న్యాయపోరాటంతో పాటు ప్రజాపోరాటానికి సైతం సిద్ధమని హెచ్చరించారు. తనది ధర్మపోరాటమని, తనపై, ఇంటిపై దాడికి బాధ్యులైన ఎవరినీ వదిలిపెట్టేది లేదని ఆయన స్పష్టం చేశారు.

# జీవన్ రెడ్డి. యువకుడైతేనిరుద్యోగ యువత గతేంటి?

## కేసీఆర్పై కవిత సెటైర్లు



హైదరాబాద్, ఏప్రిల్ 21 రాష్ట్రంలో ఎండల తీవ్రతతో పాటు రాజకీయ సెగలు కూడా తీవ్ర స్థాయికి చేరుకున్నాయి. సోమవారం జగిత్యాల వేదికగా బీఆర్ఎస్ నిర్వహించిన భారీ బహిరంగ సభపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సెటైర్లు వేశారు. జీవన్ రెడ్డిని ఉద్దేశించి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై ఆమె ఘాటుగా స్పందించారు. జీవన్ రెడ్డిని 75 ఏళ్ల నవ యువకుడిగా అభివర్ణించడాన్ని ఆమె ఎద్దేవా చేశారు. జీవన్ రెడ్డి తెలంగాణ వ్యతిరేకి అని అలాంటి వ్యక్తిని పార్టీలో చేర్చుకొని ఏం సందేశం ఇచ్చారని ప్రశ్నించారు.హీట్ సమ్మర్లో తెలంగాణ రాజకీయాలు హాట్ హాట్గా మారాయి. సోమవారం జగిత్యాలలో బీఆర్ఎస్ భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయగా.. భూపాలపల్లి జిల్లాలో అధికార కాంగ్రెస్ సభను నిర్వహించింది. జగిత్యాలలో సీనియర్ నేత జీవన్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా నిర్వహించిన సభపై జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఘాటుగా స్పందించారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జీవన్ రెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యాఖ్యలను తప్పుబడుతూ ఆమె సెటైర్లు వేశారు. 75 ఏళ్లు వచ్చిన వ్యక్తిని నవ యువకుడిగా అభివర్ణిస్తే.. రాష్ట్రంలోని లక్షలాది మంది నిరుద్యోగ యువకులు ఏమవ్వాలి? అని కవిత ప్రశ్నించారు. యువత ఆకాంక్షలను గుర్తించడంలో బీఆర్ఎస్ పూర్తిగా విఫలమైందని ఆమె ఆరోపించారు. కేసీఆర్ తన సభలో ప్రజలకు 'ఉట్టి కథలు' చెప్పారని అన్నారు. ఎన్నికల్లో బీఆర్ఎస్ను ఓడించి ప్రజలు తప్పు చేశారని అనడం కేసీఆర్ అహంకారానికి నిదర్శనమని ప్రజల తీర్పును గౌరవించాల్సింది పోయి వారిని తప్పుబట్టడం సరికాదని ఆమె మండిపడ్డారు.'బీఆర్ఎస్ పార్టీ ఉట్టి కథలు చెప్పింది. కాంగ్రెస్ పార్టీనేమో పిట్ట కథలు చెప్పింది. ప్రజల కష్టాలను మాత్రం ఎవరూ చెప్పలేదు. జగిత్యాలలో 75 ఏళ్ల కురువృద్ధుడిని పార్టీలో చేర్చుకున్నారు. మరి ఈ సభతోని.. మీకే 25 ఏళ్లు తగ్గిపోయినయ్.. మీరే నవ యువకుడు.. మీరే అద్భుతంగా రాజకీయం చేయాలని చెప్పిన్రు. మరి తెలంగాణలో ఉన్న యూత్ అంతా సచ్చిపోయిన్రా.. బతికున్నరా..? వాళ్ల ఫ్యూచర్ ఏంది..? వాళ్ల కథేంది అనేది నాకైతే అర్థం కాలేదు. అందుకే నేను అందర్ని ఆహ్వానిస్తున్నా.. కొత్తగా మేం పెట్టబోయే పార్టీలో యూత్కు అవకాశాలు ఉంటయ్. యూత్ పార్టీగా మేం ఉంటాం. బీఆర్ఎస్ పార్టీ నిర్వహించిన సభలో బీజేపీని పల్లెత్తు మాట అనలేదు. మహిళా రిజర్వేషన్లపై మాట్లాడలేదు. ఆడ బిడ్డలకు భరోసా ఇవ్వలేదు. ఆ పార్టీలో మహిళలకు ఎలాగూ గౌరవం ఉండదు. కనీసం మహిళా రిజర్వేషన్లపైనా మాట్లాడాల్సి ఉంది. మా ఓటమి మీరే కారణమన్నట్లు ప్రజల్ని తప్పుబడుతున్నారు. రాజకీయ పునరేకీకరణ పేరుతో ప్రజల్ని తప్పుదోవపట్టిస్తున్నారు. జీవన్ రెడ్డి పచ్చి తెలంగాణ వ్యతిరేకి. అలాంటి వ్యక్తిని పార్టీలో చేర్చుకొని తెలంగాణ పునర్నిర్మాణం అని మాట్లాడుతున్నారు. ఇది దారుణం.' అని కవిత కీలక కామెంట్స్ చేశారు.ఇక కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా ప్రజల గొంతుకను వినిపించేందుకు సిద్ధమవుతున్నట్లు ఆమె ప్రకటించారు. ముఖ్యంగా ఉద్యమకారులకు, యువతకు తన కొత్త రాజకీయ ప్రయాణంలో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. ఏప్రిల్ 25న మేడ్చల్ జిల్లా మునీరాబాద్ వేదికగా తాను కొత్త రాజకీయ పార్టీని ప్రారంభించబోతున్నట్లు కవిత స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో నగరవ్యాప్తంగా పబ్లిసిటీ మెటీరియల్, ఫ్లెక్సీలు, బ్యానర్ల ఏర్పాటు విషయంలో జీహెచ్ఎంసీ అధికారులు ఎటువంటి అడ్డంకులు సృష్టించకుండా సహకరించాలని ఆమె కోరారు. ప్రజాస్వామ్యంలో కొత్త శక్తులు ఎదిగేందుకు అవకాశం ఇవ్వాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికులు తలపెట్టిన సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు కవిత ప్రకటించారు.

## ఓల్డ్ సిటీలో జంట హత్యలు

హైదరాబాద్, ఏప్రిల్ 21 హైదరాబాద్ శివార్లలోని సుల్తాన్పూర్ ప్రాంతంలో జరిగిన జంట హత్యలు స్థానికంగా కలకలం రేపాయి. శంషాబాద్ జోన్ డిసిపి బి. రాజేష్ తెలిపిన వివరాల ప్రకారం.. ఏప్రిల్ 20వ తేదీ సాయంత్రం సుమారు 6 గంటల ప్రాంతంలో నగరంలోని పాతబస్తీ మీర్ చౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ ఇంట్లో హత్య జరిగిందని సమాచారం పోలీసులకు అందింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని దర్యాప్తు ప్రారంభించారు.అజ్మీరా, అకీల్ అనే వ్యక్తులు తమ నివాసంలోనే మృతదేహాలుగా కనిపించారు. స్థానికుల సమాచారం ప్రకారం మృతుల సొంత సోదరుడే ఈ దారుణానికి పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమిక విచారణలో అనుమానిస్తున్నారు. కుటుంబ కలహాలు లేదా మరేదైనా కారణంతో ఈ హత్యలు జరిగాయా అనే కోణంలో పోలీసులు విచారణను వేగవంతం చేశారు. కేసు నమోదు చేసిన పోలీసులు నిందితుడి కోసం గాలిస్తున్నారు.

## పట్లూర్ వసతి గృహంలో వ్యాసరచన కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ మానస, వార్డెన్ తుల్జారాం గౌడ్,





**వికారాబాద్ ప్రతినిధి ఏప్రిల్ 21(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**మర్పల్లి మండలంలోని పట్లూర్ ఎస్సీ బాలుర వసంతి గృహం పట్లూరులో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక లో భాగంగా విద్యార్థులకు వ్యా సరచన పోటీలు పాటల పోటీ నిర్వహించడం జరిగిందని వసతిగృహ సంక్షేమ అధికారి జి తుల్జారామ్ గౌడ్ స్పెషల్ ఆఫీసర్ పట్లూర్ పదమిక ఆరోగ్య కేంద్రం అధికారి డాక్టర్ మానస మిశ్రా పాల్గొన్నారు వసతి గృహంలో పారిశుద్ధ్య నిర్వహణ విద్యార్థుల పరిశుభ్రత ను చూసుకోవాలని సి హెచ్ ఓ సల్మాన్ తెలిపారు తెలంగాణ ప్రభుత్వం ప్రజా పాలన ప్రణాళిక ద్వారాబడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని ఆయన అన్నారు కార్యక్రమంలో సి హెచ్ ఎన్ ఓ నాగమణి మరియు హాస్టల్ సిబ్బంది పాల్గొన్నారు

## పలు వార్డుల్లో డ్రైనేజీ పనులను పరిశీలించిన బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు



**ములుగు జిల్లా ప్రజా బలం ప్రతినిధి ఏప్రిల్ 21 ఏటూరు నాగారం** ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు ఏటూరునాగారం మండల కేంద్రంలోని పలు వార్డుల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన వీధుల్లోని డ్రైనేజీ వ్యవస్థను మరియు ఇతర స్థానిక సమస్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. బి

ప్రజలకు ఇబ్బంది కలగకుండా డ్రైనేజీ కాలువల నిర్వహణ నిరంతరం కొనసాగాలని, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన సంబంధిత అధికారులకు మరియు నాయకులకు సూచించారు.

ఈ పర్యటనలో ఆయనతో పాటు కాకులమర్రి ప్రదీప్ రావు తుమ్మ మల్లారెడ్డి, తాదూరి రఘు, ఉప సర్పంచ్ పర్వతాల ఎల్లయ్య, బట్టు గోపి, పెద్ద బోయిన బాలకృష్ణ, ఇతర పార్టీ ముఖ్య నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మృతురాలు కుటుంబాన్ని పరామర్శించి పెద్దకర్మకు 50 కేజీలా బియ్యం ఆర్థిక సహాయం పదివేల రూపాయలు అందజేసిన కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు....



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి ఏప్రిల్ 21 కన్నాయిగూడెం**మంత్రివర్యులు సీతక్క గారి ఆదేశాల మేరకు కన్నాయిగూడెం మండలం ఏటూరు గ్రామానికి చెందిన పల్నాటి రజిత(36) ఇటీవల గత వారం రోజుల క్రితం అనారోగ్యంతో మరణించడం జరిగింది సమాచారం తెలుసుకున్న కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు ఏటూరు గ్రామ పంచాయతీ కాంగ్రేస్ నాయకులు కలిసి మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి రేపు పెద్దకర్మ ఉండగా వారికీ 50 కేజీల బియ్యం పదివేల రూపాయల ఆర్థిక సహాయం చేసి వారి కుటుంబాన్ని ఓదార్చి ఎటువంటి కష్టాలలోనైనా కాంగ్రేస్ పార్టీ అండగా ఉంటుందని అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకం అందేలా చూస్తాం అని వారి కుటుంబానికి పూర్తి భరోసా ఇచ్చిన కాంగ్రేస్ నాయకులు....

ఈ కార్యక్రమంలో కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ పార్టీ అధ్యక్షులు ఎండీ, అప్సర్ పాషా మండల ఇంచార్జి (సర్పంచ్ ) జాడి రాంబాబు, ఏటూరు గ్రామ కమిటీ అధ్యక్షులు దేగల బాణయ్య, బీసీసెల్ మండల అధ్యక్షులు గడ్డం నాగేష్,కన్నాయిగూడెం మండల కాంగ్రేస్ నాయకులు, పల్లా లచ్చబాబు, చిట్యాల అరుణ్ కుమార్, గాయం రాజబాబు, పల్లా శ్రీనివాస్,సాగర్,సుధాకర్,రాంబాబు, జగన్, ఏటూరు గ్రామ పంచాయతీ యూత్ కాంగ్రేస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# జనగణన విధుల్లో నిర్లక్ష్యం వద్దు

# డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ భారతి హోలికేరి



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 21:**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడ్చల్ మండలం పరిధిలోని ఎల్లంపేట గ్రామంలో గల భారత్ బైబిల్ కాలేజీలో నిర్వహించిన జనగణన శిక్షణ కార్యక్రమానికి డైరెక్టర్ ఆఫ్ సెన్సస్ శ్రీమతి భారతి హోలికేరి, ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె శిక్షణ పొందుతున్న సిబ్బందిని ఉద్దేశించి ప్రసంగిస్తూ, దేశాభివృద్ధిలో జనగణన కీలక పాత్ర పోషిస్తుందని వివరించారు.

ప్రభుత్వ పథకాలు, వనరుల కేటాయింపు మరియు భవిష్యత్తు ప్రణాళికలు రూపొందించడానికి ఖచ్చితమైన గణాంకాలు అవసరమని ఆమె పేర్కొన్నారు.

జనగణన సేకరణలో ఎటువంటి తప్పులు దొర్లకుండా, క్షేత్రస్థాయిలో పూర్తి పారదర్శకతతో డేటాను సేకరించాలని అధికారులకు మరియు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

సెన్సస్ తయారీకి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు మరియు అనుసరించాల్సిన విధివిధానాలపై ఆమె పలు సూచనలు ఇచ్చారు.

ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ (రెవెన్యూ) డి విజయేందర్ రెడ్డి, ఎల్లంపేట మున్సిపల్ కమిషనర్ స్వామి, ఎలక్షన్ సెక్షన్ డిప్యూటీ తహసీల్దార్ జ్యోతి, మేడ్చల్ డిప్యూటీ తహసీల్దార్ అనుష, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కుమార్ మరియు ఇతర రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలి అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్



**మేడ్చల్ -- మల్కాజ్గిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 21:**ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక వారోత్సవాల్లో భాగంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఫైజాన్ అహ్మద్, ముడుచింతలపల్లి మండలం, జగ్గంగూడ గ్రామంలోని తెలంగాణ మైనార్టీ వసతి గృహ పాఠశాలను మంగళవారం సందర్శించారు.

ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వేసవి క్రీడా శిబిరాన్ని ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ,విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని, వేసవి సెలవులను సద్వినియోగం చేసుకొని తమలోని నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలని సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన – ప్రగతి ప్రణాళిక' లక్ష్యాలను వివరిస్తూ, గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. వెల్ఫేర్ విద్యార్థుల కోసం క్విజ్, డిబెట్, చిత్రలేఖనం వంటి పోటీలతో టాలెంట్ ఫెస్ట్ నిర్వహించి సృజనాత్మకతను, మేధస్సును ప్రోత్సహించాలన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రముఖులు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి కాంతమ్మ ,ముడుచింతలపల్లి మున్సిపల్ కమిషనర్ కుమార్, అగ్రికల్చర్ మార్కెట్ కమిటీ ఛైర్మన్ నర్సింహులు యాదవ్.ఈ సందర్భనలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు, భోజన సౌకర్యాల పట్ల అదనపు కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు.

# బాలికల ఆరోగ్య రక్షణకు హెచ్‌పీవీ వ్యాక్సిన్

### అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

### గర్భాశయ క్యాన్సర్ నివారణకు హెచ్‌పీవీ టీకా

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి

**మేడ్చల్--మల్కాజిగిరి** జిల్లాలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా సమన్వయ కమిటీ సమావేశం ఈ రోజు నిర్వహించబడింది. జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారి డా. సి. ఉమా గౌరి సమావేశానికి అధ్యక్షత వహించగా, అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) ఫైజాన్ అహ్మద్, ఐఏఎస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.




ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గర్భాశయ క్యాన్సర్ నివారణ కోసం 14 నుండి 15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని మూడు నెలలపాటు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అర్హులైన ప్రతి బాలికకు వ్యాక్సిన్ అందేలా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు.

సమావేశంలో అన్ని లైన్ డిపార్ట్‌మెంట్‌లు పరస్పర సమన్వయంతో పని చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అదనపు కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా విద్యాశాఖ, మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ, రెసిడెన్షియల్ పాఠశాలల ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.

ఈ సమావేశంలో జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి డా. కౌశిక్, డిప్యూటీ జిల్లా వైద్య మరియు ఆరోగ్య అధికారులు డా. లావణ్య రెడ్డి (మల్కాజిగిరి), డా. సత్యవతి (కీసర డివిజన్), ప్రోగ్రామ్ అధికారులు డా. శ్రీదేవి, డా. చంద్రకళ, డా. గీత, అలాగే డా. నాగరాజ్ పాల్గొన్నారు.

జిల్లాలో హెచ్‌పీవీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేయబడింది.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం పాల్గొన్న మండల నాయకులు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా,**టేక్మాల్,మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్, తిమ్మిగారిసుధాకర్, టేక్మాల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నిమ్మ రమేష్, ఇందిరమ్మ ఇండ్లను ప్రారంభోత్సవం చేశారు, ఉపసర్పంచ్ మేకలకాడి శంకరయ్య,ఈకార్యక్రమంలో, పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, మెదక్ జిల్లా డీసీసీ ప్రధాన కార్యదర్శి అశీలసాగర్ టౌన్ ప్రెసిడెంట్ భక్తుల కిషోర్,మాజీ డైరెక్టర్ ఆకులపల్లి పాపయ్య, ఇందిరమ్మకమిటీమెంబర్లు, గంపలయాదయ్య, గుమ్మడి దేవేందర్, బాలమణి ధనుంజయ, కేశి రెడ్డి, సోలాపూర్ రాజు, వార్డ్ మెంబర్లు, వీరయ్య, భోగం, వెంకటేశం, యూత్ కాంగ్రెస్ కేరళ ప్రవీణ్,, (ఎన్ఎస్ యు ఐ )తలారిఅశోక్,ఆత్కూరి ధనంజయ, తదితరులు పాల్గొన్నారు.......

# విద్యార్థుల నైపుణ్యాభివృద్ధికి టాలెంట్ టెస్ట్



**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఏప్రిల్ 21:**ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక -- 99 రోజుల కార్యక్రమ ప్రణాళికలో భాగంగా, సంక్షేమ వారం సందర్భంగా, రెండవ రోజు 21.04.2026 నాడు మెడ్చల్ -- మల్కాజిగిరి జిల్లాలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ వసతి గృహాలలో నివసిస్తున్న విద్యార్థిని/విద్యార్థులకు హెల్త్, హైజీన్, వ్యసన రహిత జీవన విధానం పై ఫీల్డ్‌లో టాలెంట్ టెస్ట్ నిర్వహించి సృజనాత్మకతను, మేధస్సును పెంపొందించే కార్యక్రమం సందర్భంగా వసతి గృహ సంక్షేమ అధికారులు, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించిచారు.

## ప్రణాళిక ప్రకారం పోటీ పరీక్షలకు సిద్ధం కావాలి

## పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న వారితో అడిగి తెలుసుకున్న

## జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



**రాజన్న సిరిసిల్ల జిల్లా, ఏప్రిల్ 21( ప్రజాబలం ప్రతినిధి)**రాజన్న సిరిసిల్ల జిల్లాకేంద్రంలోని జిల్లా కేంద్ర గ్రంథాలయంలో పోటీ పరీక్షలకు యువత, అభ్యర్థులు సిద్ధమవుతుండగా, మంగళవారం జిల్లా కలెక్టర్ వారితో మాట్లాడారు. విద్యార్థతలు, ఏ ఉద్యోగానికి ప్రిపేర్ అవుతున్నారు? ఏ ఏ పుస్తకాలు చదువుతున్నారు? ఆరా తీశారు. రోజా ఎంత మంది లైబ్రరీకి వస్తారని గ్రంథాలయ అధికారిని కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. అన్ని సబ్జెక్టులు ప్రణాళిక ప్రకారం.. ప్రతి అంశం క్షుణ్ణంగా చదవాలని సూచించారు. కరెంట్ అఫైర్స్, ఇతర అన్ని అంశాలపై మంచి అవగాహనతో ముందుకు వెళ్లాలని పేర్కొన్నారు. ఎన్సీఈఆర్టీ పుస్తకాలు కూడా రిఫరెన్స్ గా తీసుకోవాలని సూచించారు.



## క్రీడలు--సృజనాత్మక పోటీలతో విద్యార్థుల ప్రతిభ వికాసం



**మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ప్రతినిధి ప్రజాబలం ఏప్రిల్ 21:**ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న సంక్షేమ వారోత్సవాల్లో రెండవ రోజు తేది 21-04-2026 న విద్యార్థుల ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో టాలెంట్ టెస్ట్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో చెస్, క్యారమ్, వ్యాసరచన, క్విజ్, క్రికెట్ పోటీలు నిర్వహించారు.

జిల్లాలోని 20 ప్రభుత్వ కళాశాలల బాలురు మరియు బాలికల వసతి గృహాలలో ఈ పరీక్షలు నిర్వహించగా, మొత్తం (1049) మంది వసతి గృహ విద్యార్థిని/విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు.

ఈ సందర్భంగా శ్రీమతి టి. ఝాన్సీ రాణి, మేడ్చల్ జిల్లా వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి మరియు సహాయ వెనుక బడిన తరగతుల అభివృద్ధి అధికారి శ్రీ పి. రాజేశ్వర్ తో కలిసి మేడ్చల్‌లోని ప్రభుత్వ వెనుకబడిన తరగతుల కళాశాల బాలురు వసతి గృహం, కీసర మండలం, ఇందిరాపురం తదితర ప్రాంతాలలో మెరుగైన వసతి సౌకర్యాలు కల్పిస్తున్నామని తెలిపారు.విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకొన్నారు.ఈ కార్యక్రమం విద్యార్థులలో సృజనాత్మకత, ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఎంతో ఉపయోగపడుతుందని చెప్పారు.

అలాగే శ్రీ ఎం. గంగాధర్ మాట్లాడుతూ, మేడ్చల్ జిల్లా వెనుకబడిన తరగతుల బాలుర వసతి గృహాలను సందర్శించి,వారికి ప్రోత్సాహం అందించారు.

## హార్టికల్చర్ బీఎస్సీ విద్యార్థికి 10 వేల రూపాయలు ఆర్థిక చేయూత.!

## - అదనపు కలెక్టర్ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహం....



కడు పేదరికంలోనూ ఉన్నత చదువులే లక్ష్యంగా ఉత్తమ ర్యాంకు సంధించి చదువుతున్న బీఎస్సీ హార్టికల్చర్ విద్యార్థిని అనూషకి దాతలు చేయూతనందించారు. మంగళవారం నేషనల్ సివిల్ సర్వీసెస్ డే సందర్భంగా క్లాస్మేట్ క్లబ్, టియుడబ్ల్యూజే ఐజేయు జర్నలిస్టు సంఘం సంయుక్త ఆధ్వర్యంలో విద్యార్థిని తండ్రి రామస్వామికి నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ అమరేందర్,శ్యాం ప్రసాద్ లాల్ చేతుల మీదుగా నగదు ప్రోత్సాహం 10 వేల రూపాయల బహుమతి అందజేశారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ లు మాట్లాడుతూ ఉన్నత చదువులకు పేదరికం అడ్డు కాకూడదని విద్య లక్ష సాధన అనంతరం నిరుపేదలకు సహాయ సహకారాలుగా ఉండాలని ఆకాంక్షించారు.ఇలాంటి దాతృత్వ స్వభావం ప్రతి ఒక్కరిలో అలవర్చుకోవాలని నిరుపేద విద్యార్థులకు చేయూతను అందించాలన్నారు. క్లాస్మేట్ క్లబ్ సేవలు అమోఘమైనదని క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో 365 రోజుల కార్యక్రమంలో భాగంగా 111వ రోజు వివిధ ప్రాంతాల్లో విద్యార్థులకు వ్యాసరచన పోటీలను కూడా నిర్వహించినట్లు తెలిపారు.ప్రైజులు బౌహుకరణ దాతలు డాక్టర్ ఆకారపు భాస్కర్, వాస రాఘవేందర్,జిల్లా ప్రధాన కార్యదర్శి సి.రమణ కుమార్,రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పోలా శ్రీనివాసులు,రాష్ట్ర కార్యదర్శి కె.పి ప్రసాద్, టియుడబ్ల్యూజే ఐజేయు అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు

## ఘణాపూర్ గ్రామం బడిబాటలో ఉపాధ్యాయులతో పాటు మర్పల్లి విద్యాధికారి, మరియు సర్పంచ్



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి ఏప్రిల్ 21(ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:**తేది 21-04-2026 మంగళవారం వికారాబాద్ జిల్లా మర్పల్లి మండలం ఘణాపూర్ ప్రాథమిక మరియు హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి బి అశోక్ పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ పరుశురాం , అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి పాల్గొన్నారు. కార్యక్రమంలో బాగంగా ఇంటింటికి సందర్శించి ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన, సౌకర్యాలు గురించి విద్యార్థుల తల్లితండ్రులకు వివరిస్తూ, విద్యార్థులను గ్రామ పాఠశాలలో



చేర్పించాలని అవగాహన కల్పించారు. ప్రైవేట్ పాఠశాల విద్య కన్నా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య అందుతుంది అని సర్పంచ్ అవగాహన కల్పించగా, మా పాఠశాలలో నాణ్యమైన విద్య ఉందని ఖచ్చితమైన నమ్మకాన్ని ప్రధానోపాధ్యాయులు కల్పించారు. ప్రభుత్వ పాఠశాలలో చేరడానికి ఇష్టపడ్డ వారి వివరాలను ఉపధ్యాయులు సేకరించారు ప్రభుత్వ పాఠశాలలో మంచి తర్ఫీదు పొందిన ఉపాధ్యాయులు పిల్లలకి అర్థమయ్యే విధంగా బోధించే టీచింగ్ మెటీరియల్స్ తయారుచేసి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు కృషి చేస్తున్నారు కాబట్టి ప్రైవేట్ పాఠశాలలు వద్దే వద్దు ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అనే నినాదాన్ని పాఠశాల తరఫున ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు భరోసా కల్పించడం జరిగిందని తెలిపారు

## జిల్లా కాంగ్రెస్ రాజకీయ వ్యవహారాల కమిటీ సమావేశంలోముఖ్యఅతిగా పాల్గొన్న మంత్రి

## రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ

## ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ, రాజకీయ వ్యవహారాల కమిటీ, సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న, రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, ఈ సమావేశంలో ఎంపీ సురేష్ షట్కర్, జిల్లా డిసిసి అధ్యక్షులు టీజీఐఐసీ చైర్ పర్సన్ శ్రీమతి నిర్మల జగ్గారెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు అంజయ్య, వివిధ నియోజకవర్గాల ఇన్చార్జులు, కాటా శ్రీనివాస్ గౌడ్, నీలో మధు ముదిరాజ్, ఎక్స్ జెడ్పి చైర్మన్ సునీత పాటిల్, సంగారెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ శ్రీమతి వరితా సంతోష్, శశికళ,యాదవ రెడ్డి,లు పాల్గొన్నారు..

## ఆపదలో ఉన్న వారికి చేయూత సీఎంఆర్ఎఫ్

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ

**ఖమ్మం ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజాబలం)** ఖమ్మం కార్పొరేషన్ స్థానిక 46వ డివిజన్ పరిధిలోని సారధి నగర్ కు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్ధిదారులైన జాడ మంగ లక్ష్మి కి =ం.26,500/-, మేదరమెట్ల జ్యోతి కి



=ం.20,000/-, నిమ్మల సాయిలక్ష్మి =ం. 25,500/- విలువ గల సీఎంఆర్ఎఫ్ చెక్కులను కార్పోరేటర్ కన్నం వైష్ణవి ప్రసన్న కృష్ణ లబ్ధిదారుని ఇంటికి వెళ్లి అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు సిఫారసు మేరకు అనారోగ్యంతో వైద్యం చేయించుకున్న వారికి ఆర్థిక సహాయంగా ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ॥72,000/- మంజూరు చేయించడం జరిగిందని, పేద ప్రజలకు సాయం అందించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని వారు తెలిపారు. ప్రజా సంక్షేమమే మంత్రి తుమ్మల అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. ఖమ్మం నియోజకవర్గం లో ప్రజా సంక్షేమానికి తుమ్మల నాగేశ్వర రావు అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని వారు తెలిపారు. పేద ప్రజలకు తామ ఎల్లప్పుడూ అండగా ఉంటామని తెలిపారు. ప్రజల కష్ట సుఖాల్లో పాలుపంచుకోవడం ఎంతో సంతృప్తినిస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు షేక్ రజ్జి, నగర ఓ బి సి అధ్యక్షుడు బాణాల లక్ష్మణ్,నగర కార్యదర్శి దేవర వెంకన్న, నాయకులు తొగరు భాస్కర్, దయ్యాల నాగేశ్వరరావు, కన్నం రమేష్, ఎమ్మే రామకృష్ణ, గోనెల రవిశంకర్ కాటం యాదయ్య, సెల్వం జ్ఞానేశ్వర్ సింగం అంజయ్య మన్నె హరికృష్ణ, హనుమాన్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యల పరిష్కారంపై ప్రభుత్వం దృష్టి

హైదరాబాద్, ఏప్రిల్ 21 తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీజీఆర్టీసీ) ఉద్యోగుల సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ఆర్టీసీ కార్మికుల సర్వీస్ రూల్స్, ఇతర పెండింగ్ సమస్యలపై అధ్యయనం చేసేందుకు ఉన్నత స్థాయి అధికారులతో కూడిన ఒక ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసింది. కొంతకాలంగా తమ సేవా నిబంధనలతో పాటు పలు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ టీజీఆర్టీసీ ఉద్యోగుల నుంచి ప్రభుత్వానికి భారీగా వినతులు వస్తున్నాయి. ఈ విజ్ఞప్తులను లోతుగా పరిశీలించిన ప్రభుత్వం.. ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అధ్యయనం చేసి, తగిన సిఫార్సులు చేసేందుకు ఈ కమిటీకి బాధ్యతలు అప్పగించింది.ఈ ఉన్నత స్థాయి కమిటీకి ఛైర్మన్గా రవాణా, రోడ్లు భవనాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వ్యవహరించనున్నారు. కార్మిక, ఉపాధి, శిక్షణ, కర్మాగారాల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి, అలాగే ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి ఇందులో సభ్యులుగా ఉంటారు. టీజీఆర్టీసీ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఈ కమిటీలో సభ్యుడిగా, కన్వీనర్గా బాధ్యతలు నిర్వర్తిస్తారు.ఆర్టీసీ ఉద్యోగులు లేవనెత్తిన అన్ని అంశాలను ఈ అధికారుల బృందం సమగ్రంగా పరిశీలించనుంది. ఉత్తర్వులు జారీ చేసిన తేదీ నుంచి 4 వారాల వ్యవధిలోగా అధ్యయనం పూర్తి చేసి, ప్రభుత్వానికి తుది నివేదికను సమర్పించాలని సర్కార్ స్పష్టం చేసింది.

# ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యను కలిసిన మల్లి బాబు యాదవ్, సర్పంచ్ రమాదేవి

### శ్రీకొలిక్కిరాని రుక్కితండా గ్రామపంచాయతీ భవననిర్మాణం పై వినతి పత్రం

### చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ

**ఇల్లందు ప్రతినిధి ఏప్రిల్ 21 (ప్రజాబలం)** కామేపల్లి మండలం రుక్కి తండా గ్రామపంచాయతీ భవన నిర్మాణం అధికారుల నిర్లక్ష్యం వలన నిర్మాణ దశలోనే ఆగిపోయిందని దీనిపై ఎండిఓ కార్యాలయం ఎదుటశనివారం ఆందోళన కార్యక్రమం చేపట్టినప్పటికీ అనేకసార్లు ఉన్నతాధికారులకు విన్నవించినప్పటికీ ఎలాంటి స్పందన లేదని, అధికారులు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై వ్యవహారాన్ని పక్కన పెడుతున్నారని మంగళవారం నాడు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, ఎండిఓ రవీందర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని, దీనిపై సోమవారం గ్రీవెన్స్ లోకూడా ఫిర్యాదు చేయడం జరిగిందని, సమస్య పరిష్కారం కాకున్నట్లయితే పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ ను కూడా కలిసి ఫిర్యాదు చేస్తామని, అధికారులపై చర్యలు తీసుకొని, గ్రామపంచాయతీ భవనాన్ని నిర్మించాలని, లేకున్నట్లయితే కాంట్రాక్టర్ తీసుకున్న 3 లక్షల 75000 రూపాయలను తిరిగి చెల్లించాలని రుక్కి తండా గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ రమాదేవి, కామేపల్లి మాజీ జడ్పీటీసీ మేకల మల్లిబాబు యాదవ్ డిమాండ్ చేశారు.

మంగళవారం నాడు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్యకు, ఎండిఓ రవీందర్ కు గ్రామ పంచాయతీ భవనం విషయంలో తగు చర్యలు తీసుకోవాలని వినతి పత్రం సమర్పించిన తర్వాత వారు మాట్లాడుతూ నాటి పంచాయతీ సెక్రటరీ రాజేష్, పి ఆర్ ఏ ఈ వాసు కాంట్రాక్టర్ తో కుమ్మక్కై భూదాన యజమానితో ఎలాంటి అగ్రిమెంటు గ్రామపంచాయతీ తీర్మానం లేకుండా చక చక బేస్ మెంట్ లెవెల్ కట్టించి డబ్బులు ట్రెజరీ నుండి డ్రా చేయించడం జరిగిందని, భవనం పూర్తి చేయకుండా దానిని నిర్లక్ష్యంగా వదిలేసారని, ఈ విషయమై ఉన్నతాధికారులకు విన్నవించినప్పటికీ పట్టించుకోవడంలేదని, ఈ విషయంలో ఉన్నతాధికారుల పాత్ర కూడా ఉన్నదేమోనని అనుమానంగా ఉందని ఎమ్మెల్యేకు విన్నవించగా వారు స్పందించి గ్రామపంచాయతీ భవనం నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకుంటానని, త్వరలో గ్రామపంచాయతీ భవన నిర్మాణాన్ని పూర్తి చేయిస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. . చర్యలు తీసుకోకుండా ఉన్నట్లయితే తెలంగాణ రాష్ట్ర పంచాయతీ కమిషనర్, పంచాయతీరాజ్ శాఖ మంత్రివర్యులకు ఫిర్యాదు చేయడం జరుగుతుందని, తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ పర్మిశెట్టి సాంబయ్య, పంచాయతీ పాలకవర్గ సభ్యులు గుగులోతు మంగ్య, గుగులోతు కిషన్, ఉబ్బని నాగార్జున కురుసం రామ్మూర్తి, కురసం రవి చిన్నబోయిన వీరబాబు, లాకావత్ నరేష్ మేకల మల్లికార్జునరావు ముత్తబోయిన సత్యనారాయణ కానబోయిన బిక్షం, చల్ల రవి మరియు తదితరులు పాల్గొన్నారు



# కేసీఆర్, జీవన్ రెడ్డి లపై టీపీసీసీ ప్రధాన కార్యదర్శి గజ్జెల కాంతం ఫైర్




**నాంపల్లి ప్రజాబలం ప్రతినిధి:**కేసీఆర్, జీవన్ రెడ్డి లు సీఎం రేవంత్ రెడ్డి పై కాంగ్రెస్ పై దగాకోరు మాటలు మాట్లాడుతున్నారు

జీవన్ రెడ్డి సీఎం రేవంత్ రెడ్డి కాలి గోటికి సరిపోడు

జగిత్యాల లో జీవన్ రెడ్డి స్థాయి ఏంటి?

జీవన్ రెడ్డి తిన్న ఇంటి వాసాలు లెక్కపెట్టే రకం

42 సంవత్సరాలలో కాంగ్రెస్ పార్టీని అడ్డం పెట్టుకుని అక్రమంగా సంపాదించాడు

కేసీఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని దోచుకుండు,దొంగ అని జీవన్ రెడ్డి అన్నడు

ఇప్పుడు కేసీఆర్ కాళ్ళ దగ్గర మొకరిల్లిండు

కాంగ్రెస్ లో రాజకీయ జీవితం గడిపి కాంగ్రెస్ ను విమర్శిస్తుండు సిగ్గుండాలి

జీవన్ రెడ్డి జీవిత చరిత్ర మాకు తెలుసు

తెలంగాణ ఉద్యమం గురించి జీవన్ రెడ్డి కి ఏమి తెలుసుకాంగ్రెస్ లో 14సార్లు పోటీ చేసిండు ఇంకా జీవన్ రెడ్డి కి ఏమి కావాలి?

జగిత్యాల లో రాజకీయంగా ఒక్క కార్యకర్తను ఎదగనీయలేదు

జగిత్యాల ప్రజలు జీవన్ రెడ్డిని తరిమేశారు

సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ సూచనల మేరకు రేవంత్ రెడ్డి తెలంగాణ లో కాంగ్రెస్ పార్టీ కోసం ఆస్తులు త్యాగం చేసిండు

తెలంగాణ కోసం ఉద్యమాన్ని చేసిన అని కేసీఆర్ తల్లి మీద ప్రమాణం చేసి చెప్పగలడా?

పదవి కోసం,పార్టీని బలోపేతం చేసుకునేందుకే కేసీఆర్ పార్టీ పెట్టుకుండు

ఉద్యమ కారుడివి అయితే కాంగ్రెస్ తో పొత్తు పెట్టుకుని 11సీట్లు ఎలా గెలిచావు

సెంటి మెంట్ ను అడ్డు పెట్టుకొని కేసీఆర్ కేంద్ర మంత్రి అయిండు,రాష్ట్ర మంత్రులను చేయలేదా?

తెలంగాణ కోసం ఉద్యమం ఎక్కడ చేసినవ్ కేసీఆర్?

కేసీఆర్ చేసింది దొంగ దీక్ష అని అందరికి తెలుసు

## హైదరాబాద్ సురక్షితం

హైదరాబాద్ నగరంలో మహిళల భద్రతపై ఓ యువతి పంచుకున్న అనుభవం ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్గా మారింది. లీషా అనే యువతి రాత్రిపూట నగరంలో ఒంటరిగా నడిచిన తన అనుభవాన్ని వివరిస్తూ పోస్ట్ చేసిన వీడియో నెట్టింట చక్కర్లు కొడుతోంది. భాగ్యనగరం మహిళలకు అత్యంత సురక్షితమైన నగరమని ఆమె తన వీడియోలో కొనియాడింది. ఉద్యోగ రీత్యా హైదరాబాద్ వచ్చిన లీషా, ఒకరోజు రాత్రి 11 గంటల సమయంలో తన ఇంటికి ఒంటరిగా నడుచుకుంటూ వెళ్లారు. ఆ సమయంలో తనకు ఎదురైన అనుభవాన్ని వివరిస్తూ... “రాత్రిపూట ఒంటరిగా దాదాపు నాలుగు కిలోమీటర్లు నడిచాను. ఈ సమయంలో నాకు ఎలాంటి వేధింపులు, ఈవ్ టీజింగ్ వంటి ఘటనలు ఎదురుకాలేదు. ఎంతో సురక్షితంగా అనిపించింది” అని ఆమె తెలిపారు. హైదరాబాద్ రాకముందు, ముంబైలో స్థిరపడాలని కలలు కన్నానని, హైదరాబాద్ను ఒక పాత నగరంగానే భావించానని ఆమె పేర్కొన్నారు. హైదరాబాద్ చూడటానికి చాలా అందంగా ఉంది. ఇక్కడి మౌలిక సదుపాయాలు అద్భుతంగా ఉన్నాయి. ప్రజలు ఎంతో మర్యాదగా ఉంటారు. పగలు కాస్త వేడిగా ఉన్నా, రాత్రి వాతావరణం చాలా చల్లగా, ఆహ్లాదకరంగా ఉంటుంది” అని ఆమె ప్రశంసించారు. హైదరాబాద్ను తప్పకుండా సందర్శించాలని ఆమె అందరికీ సలహా ఇచ్చారు.

# ఎంపిటీసి, జెడ్పీటీసీ ఎన్నికలకు సిద్ధం కండి

### సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం లో కార్యకర్తలకు, నాయకులకు మంత్రి దామోదర రాజనర్సింహ పిలుపు మహిళా బిల్లు విషయం లో బీజేపీ చేసిన కుట్రలను ప్రజల్లోకి తీసుకెళ్లండి - డిసిసి అధ్యక్షురాలు, టీజీఐఐసి చైర్ పర్సన్ నిర్మలా జగ్గారెడ్డి





**సంగారెడ్డి ప్రజాబలం ప్రతినిధి:** సంగారెడ్డి పట్టణం లోని ఓ ప్రైవేట్ హోటల్ లో మంగళవారం సంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ పొలిటికల్ అఫైర్స్ కమిటీ సమావేశం జరిగింది. డిసిసి అధ్యక్షురాలు నిర్మలా జగ్గారెడ్డి ఆధ్వర్యం లో జరిగిన ఈ సమావేశానికి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి తో పాటు జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ , మెదక్ పార్లమెంట్ అభ్యర్థి నీలం మధు, పఠాన్ చెరు నియోజకవర్గ ఇంచార్జి కాట శ్రీనివాస్ గౌడ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి దామోదర్ రాజనర్సింహ మాట్లాడుతూ ప్రభుత్వం , పార్టీ కలిసి సమన్వయంతో ముందుకు వెళ్తేనే విజయం సాధిస్తామని అన్నారు. సర్పంచ్ ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు గెలిచామని, మున్సిపల్ ఎన్నికల్లో సైతం అత్యధిక స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. అయినప్పటికీ జిల్లాలో ఇంకా నాయకుల మధ్య సమన్వయం రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఎన్ని సంక్షేమ పథకాల ను చేపట్టినా, ఆ సందేశాన్ని, స్ఫూర్తి ని ప్రజల్లోకి తీసుకెళ్ళా ల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తల పైనే ఉంటుందన్నారు. కార్యకర్తల కు సముచిత స్థానం ఇవ్వాలని సూచించారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల కోసం ఇప్పటినుండే సన్నద్ధం కావాలి, పార్టీ నాయకుల మధ్య వర్గ పోరు ఉండొద్ద న్నారు. నాయకుల మధ్య అభిప్రాయ బేధాలు ఉండటం సహజమే.. కానీ వర్గ పోరు వల్ల పార్టీ కి నష్టం జరుగుతుందన్నారు. డెబ్బై వేల ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ చేసిన చరిత్ర కాంగ్రెస్ పార్టీదని, ఇప్పటివరకు కేవలం ఆరోగ్య శాఖ లోనే దాదాపు ఇరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని వివరించారు. లక్ష ఇరవై వేల కోట్ల రూపాయలు ను రైతు బంధు రూపం లో రైతులకు అందించామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కార్యక్రమాన్ని గ్రామగ్రామాన విజయవంతంగా అమలవుతోందన్నారు . నలబై ఆరు లక్షల మంది మహిళలకు ఆరోగ్య పరీక్షలు చేపట్టామని, దేశం లో ఎక్కడా లేనివిధంగా డిజిటల్ హెల్త్ కార్డ్ లు అందించేందుకు కృషి చేస్తున్నా మని తెలిపారు. జహీరాబాద్, నారాయణ్ ఖేడ్ ఆసుపత్రులలో మరో 50 పడకలు అదనంగా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. సంగారెడ్డి మెడికల్ కళాశాల లో భవిషత్తు లో పీజీ సెంటర్ ఏర్పాటు చేస్తామన్నరు. సింగూరు ప్రాజెక్టు ను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం. 200 కోట్లతో సింగూరు ప్రాజెక్టు ను టూరిజం స్పాట్ గా అభివృద్ధి చేస్తామన్నారు. విద్య, వైద్యం, సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యత అని ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వం ముందుకెళ్తోంది అని అన్నారు. మహిళా బిల్లు కు కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ వ్యతిరేకం కాదని సెపరేట్ గా బిల్లు పెడితే కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతిస్తుందన్నారు. డీలిమిటేషన్ ఉన్నా లేకున్నా మరోసారి రేవంత్ రెడ్డి నాయకత్వం లో ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్ కార్యకర్తలు కృషి చేయాలని పిల్పునిచ్చారు.

నిర్మలా జగ్గారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ఎలా ప్రజల్లోకి తీసుకెళ్తున్నాం, స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలా గెలిచాం, మన బలాబలాలు , లోపాల పై చర్చించుకోవాలి అన్నారు. వచ్చే ఎంపీ టీ సి , జెడ్పీటీసీ ఎన్నికల్లో ఎలా ముందుకు వెళ్లాలి అనే విషయం లో చర్చ జరగాలన్నారు. మూడేళ్ల కు పైగా మండలస్థాయి లో పనిచేసిన వారికి, జిల్లా స్థాయి లో పదవులు ఇచ్చి, వారి స్థానం లో మండలం లో కొత్తవారిని నియమించాలని సూచించారు. ప్రభుత్వం ఉన్నది కాబట్టి అభ్యర్థుల ఎంపిక లో పోటీ ఉందని, మన మధ్యే మనకే పోటీ వల్ల పార్టీ కి నష్ట జరుగుతుందన్నారు. మొన్న పార్లమెంట్ లో జరిగిన పరిణామాల ను, ఎందుకు మహిళా బిల్లు ను కాంగ్రెస్ పార్టీ అడ్డుకుందో , మహిళా బిల్లు విషయం లో బీజేపీ కుట్ర లను సైతం పార్టీ పరంగా చర్చ జరగాలి, ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.

జహీరాబాద్ ఎంపి సురేష్ షెట్కార్ మాట్లాడుతూ మొన్న జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 70% మంది సర్పంచ్ లు గా గెలిచారన్నారు. నాయకుల మధ్య సమన్వయం ఉం డాలి, అన్ని నియోజకవర్గాల్లో సమన్వయం తో పని చేయా లని పిలుపునిచ్చారు. దేశం లో ఎక్కడా లేనివిధంగా రాష్ట్రం లో సంక్షేమ కార్యక్రమాలు జరుగుతున్నాయని, సన్న బియ్యం, ఇందిరమ్మ గృహ పథకాల పట్ల ప్రజల్లో మంచి స్పందన వస్తోందన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా ప్రభుత్వం రైతు బంధు ను కొనసాగిస్తుంది అని వివరించారు. రాష్ట్రం లో ప్రతీ ఒక్కరి డిజిటల్ హెల్త్ ప్రొఫైల్ తయారు చేసే విప్లవాత్మక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టబోతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో నూ కాంగ్రెస్ జెండా ఎగరవేయాలని తెలిపారు.

నీలం మధు మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ముందుకు తీసుకెళ్లాలని, రాష్ట్రం లో జరిగిన కుల గణన ఆధారంగా వచ్చే ఎన్నికల్లో అన్ని కులాల కు సమ ప్రాధాన్యం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్పర్సన్ సునీతా పాటిల్, పిసిసి ప్రధాన కార్యదర్శులు తోపాజి అనంత్ కిషన్, చిన్నా ముదిరాజ్, నాయకులు శశికళా యాదవ్ రెడ్డి, సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ కూన వనితా సంతోష్, సదాశివపేట మున్సిపల్ చైర్మన్ అంజమ్మ సత్యనారయణ, కొహీర్, జోగిపేట మున్సిపల్ చైర్మన్ లు, జిల్లా కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పవన్ సర్జరీ విజయవంతం

ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్కు అస్వస్థతకు గురవడంతో హైదరాబాద్, జూబ్లీహిల్స్లోని అపోలో ఆసుపత్రిలో చేరిన ఆయనకు వైద్యులు పరీక్షలు నిర్వహించారు. ముక్కుకు సంబంధించిన ‘ఫంక్షనల్ ఎండోస్కోపిక్ సైనస్ సర్జరీ’ని విజయవంతంగా పూర్తి చేశారు. ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, కోలుకుంటున్నారని వైద్య వర్గాలు తెలిపాయి. వైద్యుల సూచన మేరకు పవన్ కల్యాణ్కు కనీసం 10 రోజుల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని స్పష్టం చేశారు. పవన్ చాలా కాలంగా దీర్ఘకాలిక సైనసైటిస్ సమస్యతో బాధపడుతున్నారు. మందులతో తగ్గకపోవడంతో వైద్యులు శస్త్రచికిత్స చేయాలని నిర్ణయించారు. ఎండోస్కోప్ ద్వారా నిర్వహించే ఈ సర్జరీలో సైనస్ మార్గాల్లో అడ్డంకులుగా ఉన్న పాలిప్స్ను, వాపును తొలగిస్తారు. భవిష్యత్తులో శ్వాస సంబంధిత ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకు ఈ సర్జరీ దోహదపడుతుంది. సర్జరీ అనంతరం వారం రోజుల పాటు బరువులు ఎత్తడం, ముక్కును గట్టిగా చీదడం వంటివి చేయకూడదని వైద్యులు సూచించారు.

## అయిన సీట్ల పెంపుపై తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఆశలు

ఏపీ, తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ప్రత్యేకంగా ఈ రెండు రాష్ట్రాల్లోనే సీట్లు పెంచే విషయాన్ని కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) పరిశీలిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. దీంతో విభజన హామీ అయిన సీట్ల పెంపుపై తెలుగు రాష్ట్రాల్లో మళ్లీ ఆశలు చిగురిస్తున్నాయి. పునర్విభజన చట్టం-2014 ప్రకారం, ఏపీలో అసెంబ్లీ స్థానాలను 175 నుంచి 225కు, తెలంగాణలో 119 నుంచి 153కు పెంచాల్సి ఉంది. అయితే, 2026 తర్వాత జరిగే తొలి జనాభా గణన అనంతరమే దేశవ్యాప్తంగా నియోజకవర్గాల పునర్విభజన ఉంటుందని కేంద్ర ప్రభుత్వం గతంలోనే స్పష్టం చేసింది. దీనికితోడు, రాజ్యాంగంలోని ఆర్టికల్ 170కి అనుగుణంగా విభజన చట్టంలోని సెక్షన్ 26ను సవరించకుండా సీట్ల పెంపు సాధ్యం కాదని సుప్రీం కోర్టు కూడా గతంలో ఓ తీర్పులో పేర్కొంది. ఈ రాజ్యాంగపరమైన చిక్కుముడి వల్లే ఇన్నాళ్లు ఈ ప్రక్రియ ముందుకు సాగలేదు. దేశవ్యాప్తంగా డీలిమిటేషన్ కోసం కేంద్రం ఓ కొత్త బిల్లును తీసుకురావాలని యోచిస్తున్నట్లు తెలుస్తోంది. ఆరు నెలల్లో ఈ బిల్లును పార్లమెంటు ముందుకు తెస్తామని బీజేపీ నేతలు చెబుతున్నారు. ఒకవేళ ఆ జాతీయ బిల్లు రావడం ఆలస్యమైతే, ఏపీ పునర్విభజన చట్టం ప్రకారమే తెలుగు రాష్ట్రాల్లో సీట్లు పెంచేందుకు ఉన్న అవకాశాలను ఈసీ పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com